# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారం, మార్చి 19, 2015

**Thursday, THE 19th MARCH, 2015**

14వ శాసన సభ 4వ సమావేశం, వాల్యూం- 7 నంబరు-4

**14TH L.A. IV – SESSION, VOL-7 NO.-4**

శక సంవత్సరం-1936, ఫాల్గుణ -29

**29- Phalguna, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

– – –

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(నాల్గవ సమావేశము : తొమ్మిదవ రోజు )**

**గురువారం, మార్చి 19, 2015**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | ఆంధ్రప్రదేశ్ సివిల్ కోర్ట్సు సవరణ బిల్లు సభలో ప్రవేశం మరియు ఆమోదం | ..... | 5 |
| 3. | బడ్జెట్‌పై చర్చ మరియు సభా కార్యక్రమం | ..... | 6-29 |
| 4. | సస్పెన్షన్ నిమిత్తం మోషన్ మూవ్ | ..... | 30 |
| 5. | సభా కార్యక్రమం | ..... | 31-55 |
| 6. | బడ్జెట్‌పై చర్చ కొనసాగింపు మరియు సభా కార్యక్రమం | ..... | 55-90 |
| 7. | సభా వాయిదా | ..... | 90 |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# హైదరాబాద్

# గురువారం 19వ తేది, మార్చి 2015

* * *

**(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

మిస్టర్ స్పీకర్: నాలుగు రోజులు బడ్జెట్ డిస్కషన్ జరగాల్సి ఉండగా మూడు రోజులు వృథా అయిపోయింది. ఈరోజు క్వశ్చన్ అవర్‌ను కూడా వాయిదా వేసుకుని, బడ్జెట్‌పైన డిస్కషన్ జరుపుకుందాం. Before that Government Bill introduce, I request the Minister for Finance on behalf of the Hon'ble Chief Minister to introduce the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU, (MINISTER FOR FINANCE) ON BEHALF OF THE CHIEF MINISTER: Sir, with your Permission, I beg to move:

"That leave be granted to Introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2015."

MR. SPEAKER: Motion moved.

Now, the question is:

"That leave be granted to Introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2015."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

## బడ్జెట్ పై చర్చ

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, సంతోషం. నాలుగు రోజులుగా జరగాల్సిన బడ్జెట్ మీద చర్చ కనీసం ఒక రోజైనా జరపడానికి ఇనీషియేటివ్ తీసుకున్నందుకు సంతోషం. 12 నెలల పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టారు. రూ.1 లక్షా, 13 వేల 49 కోట్ల బడ్జెట్‌ను 2015-16వ సంవత్సరానికి సంబంధించి ప్రతిపాదించారు. సంతోషం. ఇది గతంలో 2014-15 సంవత్సరానికి సంబంధించి సవరించిన అంచనాలు రూ.1 లక్ష 12 వేల 67 కోట్లు. 2014-15 సంవత్సరానికి సంబంధించి సవరించిన బడ్జెట్ ఎస్టిమేట్స్. దానికన్నా ఇప్పుడు కేవలం రూ.1,000 కోట్లు మాత్రమే అదనంగా పెరిగినట్టు చూపించారు.

అధ్యక్షా, ఒకవైపున ఇదే ప్రభుత్వం 8.47 శాతం వృద్ధి రేటును చూపించారు. చాలా గొప్పగా కూడా చెప్పుకొంటున్నారు. 8.4 శాతం consistent terms base year 2011-12 తీసుకుంటే 8.4శాతంగా చూపిస్తున్నారు. గవర్నరుగారు ఇచ్చిన ప్రసంగంలో కూడా ఈ పాయింట్‌ను మెన్షన్ చేయడం జరిగింది. అదే బేస్ ఇయర్ 2011-12 తీసుకున్నట్లయితే 7.2 శాతం కన్నా 1.2 శాతం అదనంగా కనిపిస్తుంది. 8.4 శాతం అవుతుందని గవర్నరుగారి స్పీచ్‌లో చాలా గొప్పగా కూడా చెప్పుకున్నారు.

అధ్యక్షా, ఇంకా గొప్పగా చెప్పుకున్నారు. దేశంలో కన్నా 1శాతం వృద్ధి రేటు మన రాష్ట్రంలో ఎక్కువ మేం చూపించగలిగామని ఇంకా గొప్పగా కూడా చెప్పుకున్నారు. అంతేకాదు, current terms లోకి వచ్చేసరికి 12.03 శాతంగా వృద్ధి రేటు నమోదయ్యిందని ఇంకా ఇంకా గొప్పగా చెప్పుకున్నారు. మంచిదే. మరి ఇంత గొప్ప వృద్ధి రేటు చూపించినప్పుడు మామూలుగా ఎకనామిక్స్‌లో ఒక థియరీ ఉంది. GDP growth rate is generally a reflection of economic buoyancy. అంటే జిడిపి వృద్ధి రేటు బాగా ఎక్కువగా ఉంటే, ఎకానమీలో డబ్బులు మువ్‌మెంట్ బాగా ఉంటుంది, economic buoyancyగా ఉంటుంది, economic buoyancyగా ఉంటే, నేచురల్‌గా బడ్జెట్లు పెరుగుదల అనేది చాలా ఎక్కువగా ఉంటుందని దాని అర్థం. మరి ఇంత అద్భుతమైన వృద్ధి రేటును చూపిస్తున్నారు. అదేవిధంగా 2014-15 సంవత్సరానికి సంబంధించి గతంలో మీకు లేనివి ఈ 2015-16 సంవత్సరానికి సంబంధించి అదనంగా మీకు post devolution (Revenue Deficit Grant) గా 14th Finance Commission వాళ్లు అదనంగా రూ.6,600 కోట్లు ఇచ్చారు. 2014-15 సంవత్సరంలో లేనివి 2015-16 సంవత్సరానికి అదనంగా ఇచ్చారు. ఇంకా మంచిది. ఇది ఒక్కటే కాకుండా, ఇంకా అదనంగా మీకు పన్నుల వాటాలో గతంలో రాష్ట్రాలకు 32శాతం కేంద్రం నుంచి వస్తే, 2015-16 సంవత్సరానికి రాష్ట్రాలకు వచ్చే వాటా 42శాతానికి పెంచినందువల్ల మన రాష్ట్రానికి కూడా దానివల్ల మంచి జరిగి, అదనంగా వచ్చే పన్నుల వాటా కూడా పెరుగుతుంది.

అధ్యక్షా, ఇది అద్భుతమైన గ్రోత్ రేటు అంటున్నారు. ఇంతకుముందు సంవత్సరానికన్నా ఈ సంవత్సరం మనకు అదనంగా గ్రాంట్లు వస్తున్నాయి. ఇంతకుముందు

సంవత్సరం కన్నా అదనంగా వచ్చే పన్నుల వాటా పెరుగుతుంది. మరి ఇంత అద్భుతమైన గ్రోత్ ఉన్నప్పుడు మేమంతా అనుకున్నాం కనీసం రూ.15,000కోట్లు అయినా బడ్జెట్ పెరుగుతుంది, బ్రహ్మాండంగా మన రాష్ట్రానికి మంచి జరుగుతుందని అనుకున్నాం.

అధ్యక్షా, ఇంతకన్నా ఆశ్చర్యం కలిగించే విషయం ఇంకొకటి ఉంది. బడ్జెట్ పెరగకపోవడం ఒక ఆశ్చర్యమైతే, ఇంతకన్నా ఎక్కువ ఆశ్చర్యం కలిగించే విషయం ఏమంటే Non Plan Expenditure. బడ్జెట్‌లో ఇది అద్భుతమైన గ్రోత్ రేటు చూపిస్తున్నప్పుడు అదనపు గ్రాంట్లు వచ్చినప్పుడు, అదనపు పన్నులు వచ్చినప్పుడు కూడా పెరగలేదు. దానికన్నా కూడా ఇంకా ఆశ్చర్యమైన విషయం Non Plan Expenditure. Budget Document Page No.3. Non Plan Expenditure మీద ఎందుకు ఇంత ఆశ్చర్యకరంగా మాట్లాడవలసి వస్తుందంటే, Non Plan Expenditure అంటే జనరల్‌గా మన జీతాలు, మన ఉద్యోగస్తుల జీతాలు, మన ఉద్యోగస్తుల పెన్షన్లు, మనం కట్టవలసిన వడ్డీలు, మన రెగ్యులర్ మెయింటెనెన్స్ వంటివే. ఇటువంటి Non Plan Expenditure గతంలో 2014-15వ సంవత్సరంలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన రోజు రూ.85,151 కోట్లు కింద Non Plan Expenditure పెట్టారు. ఇదే Non Plan Expenditure 11 నెలల, 17 రోజుల పాటు మొత్తం ఎక్స్‌పెండిచర్ ఎంత అవుతుందన్న పూర్తి అవగాహన ఉన్న నేపథ్యంలో... బడ్జెట్ అంటే ఏంటి Total Expenditure is Budget. Total expenditure మీద పూర్తి అవగాహన ఉన్న నేపథ్యంలో కేవలం 15రోజులు బహుశా మార్చి నెలలో projections కి మాత్రమే ఉన్న సమయంలో సవరించిన అంచనాల కింద Non Plan Expenditure లో గతంలో మీరు రూ.85,151 కోట్లు ప్రవేశ పెడితే, సవరించిన అంచనాలను రూ.4,000 కోట్లు పెంచి, రూ.89,318 కోట్లు కింద చూపిస్తున్నారు. సవరించిన అంచనాలను Non Plan Expenditure ను మీరు బడ్జెట్‌లో 2015-16 సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన దాంట్లో Non Plan Expenditure ను రూ.89,000 నుంచి రూ.78,636 కోట్లలకు తగ్గించారు. అంటే రూ.11,000 కోట్లు నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గింది.

...

చాలా ఆశ్చర్యం, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ రూ.11,000కోట్లు తగ్గడం అనేది. ఎందుకు చెప్తున్నానంటే, జీతాలు తగ్గుతాయా, ఉద్యోగస్తుల జీతాలు తగ్గుతాయా, ఉద్యోగస్తులకు ఇచ్చే పెన్షన్‌లు తగ్గుతాయా, కట్టవలసిన వడ్డీలు తగ్గుతాయా, జనరన్ మెయింటెనెన్స్ తగ్గుతాయా లేక అత్యవసర గ్రాంట్లు ఏమైనా తగ్గుతాయా? ఏమి తగ్గుతాయో నాకు అర్థం కావడంలేదు. Because, non plan expenditure deals with these subjects.

ఇటువంటి అంశాలను డీల్ చేసేటువంటి నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను 2014-15 సంవత్సరానికి రూ.89,000కోట్లుగా చూపిస్తే, ప్రవేశపెట్టిన బడ్జెట్ 2015-16 సంవత్సరానికి రూ.11,000కోట్లు తగ్గిస్తూ రూ.78,000కోట్లుగా చూపించారు. అధ్యక్షా, ఒకసారి మనం గమనించినట్లైతే, 2014-15 సంవత్సరానికి జీతాలకు సంబంధించి రూ.29,870కోట్లుగా చూపించారు. కానీ, ఆరోజు ఐ.ఆర్. 27 శాతంగా ఉంది. దాని తరువాత, ఫిట్‌మెంట్ రూపంలో

43శాతానికి పెంచడం వలన, జీతాలు అదనంగా 16శాతం పెరిగినట్లైంది. అంతేగాక, గత సంవత్సరం జూన్ నుండి arrears కూడా ఇస్తామన్నారు. సహజంగా జీతాలు పెరుగుతాయి. పెరగడమన్నది, ఇప్పుడు డీటెయిల్డ్‌గా పోవడం కన్నా, కనీసం 16శాతం పెరుగుదలను ఒకసారి చూసినట్లైతే రూ.4779కోట్లు ఉంటుంది. (నీటిపారుదల శాఖామాత్యులు తమకు మైకు ఇవ్వవలసిందిగా కోరసాగారు) కనీసం ఈ 16శాతం పెరిగినది కూడా కన్సిడర్ చేసి చూస్తే, ఈ రూ.29,870కోట్లకు, రూ.4779కోట్లు కలిపితే, రూ.34,649కోట్లు 2015-16కు సంబంధించిన నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో కనిపించాలి. అధ్యక్షా, మరొక్కసారి గమనించినట్లైతే..

(మైకు కట్ చేయబడింది)

(నీటిపారుదల శాఖామాత్యులు తమకు మైకు ఇవ్వవలసిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః ఎస్. మినిస్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం)ః అధ్యక్షా, గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకుడు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి చాలా బాధగా ఉంది. ఉద్యోగస్తులకు ఫిట్‌మెంట్ బెనిఫట్ 43శాతం ఇస్తే, చాలా మంచిపని చేశారు. లేకపోతే ఉద్యోగస్తులకు 43శాతం బెనిఫిట్ ఇచ్చారు, అని కాకుండా,

(శ్రీ జ్యోతుల నెహ్రూ 'ఇవ్వద్దు అని చెప్పలేదు. 43 శాతం కాదు 53 శాతం ఇవ్వండి'
ఎత్తిచూపిస్తూ వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. తన స్టాండ్ కూడా చెప్పాలి)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, టాపిక్ పూర్తి కాకముందే, ఫైనాన్స్ గురించి ఏమాత్రం కూడా అవగాహన లేని మంత్రి లేచి మాట్లాడుతున్నాడంటేనే అర్థమవుతోంది...

(అధికారపక్షం నుండి 'నీకుందా' )

ఏరకంగా టాపిక్‌ను డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉన్నాడని అర్థమవుతోంది. అధ్యక్షా, ఇంతకుముందు నేను చెప్పాను. 2015-16 బడ్జెట్‌లో, ఉద్యోగస్తుల జీతాల పెరుగుదల అయిన 16శాతం కనీసం కనపడాలి. మరి ఆ రకంగా కాలిక్యులేట్ చేసినప్పుడు, గతంలో రూ.29,879 కోట్లుకు ఈ 16శాతం పెరుగుదల కలిపితే, రూ.34,650కోట్లు ఉంటే..., 2015-16 బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు మేము ఈ పెరుగుదల కనిపిస్తుందేమో అని ఆశగా చూశాం. కానీ, రూ.34,650 కోట్లకు బదులుగా రూ.30,404కోట్లు మాత్రమే ఈ జీతాలల్లో కనిపిస్తోంది. దయచేసి నోట్ చేసుకోవాలని కోరుతున్నాను.

అంటే, నాకు అర్థం కావడం లేదు అధ్యక్షా, గతంలో అయినా ఈ నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను ఎగ్జాగరేట్ చేసి అయినా చూపించి ఉండాలి లేదా ఈ సంవత్సరం మీరు ప్రవేశపెట్టిన నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌నైనా తక్కువ చేసైనా చూపించి ఉండాలి. ఏదో ఒకటి జరగకపోతే, జీతాలు రూ.34వేల కోట్లు పైచిలుకు ఉండాల్సింది, రూ.30వేల కోట్లు మాత్రమే ఉన్నట్లుగా కనిపిస్తుంటే , దానికి అర్థమేమిటి? అధ్యక్షా, నేను ఇవన్నీ ఎందుకు చెప్తున్నానంటే...

(మైకు కట్ చేయబడింది)

(ఆర్థిక శాఖామాత్యుల కోరిక మేరకు వారికి మైకు కనెక్ట్ చేయబడింది)

(ప్రతిపక్షం నుండి 'సార్, అన్యాయం సార్')

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన ప్రతీ దానికి నేను సమాధానం చెప్తాను. కానీ, పార్లమెంటరీ ప్రాక్టీసులో మెంబర్ టు మెంబర్ మాట్లాడకూడదు. మెంబర్ ఎవరైనప్పటికీ, మీకే(సభాపతి) అడ్రెస్ చేయాలి తప్ప, ఆయన నన్ను చూపి మాట్లాడుతున్నారు.

(కొందరు ప్రతిపక్ష సభ్యులు 'మిమ్మల్ని చూడడం కాదు, సభను చూసి మాట్లాడుతున్నారు, మీరు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు')

(శ్రీ జ్యోతుల నెహ్రూ 'పార్లమెంటరీ ప్రాక్టీసు గురించి మాకు మాత్రమే చెబుతారా?')

అది మంచి పద్ధతి కాదు, మిమ్మల్ని చూసి మాట్లాడమనండి.

(వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి మైకు కనెక్ట్ చేయబడింది)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఇంతకుముందు చెప్పినట్లుగా మనం కంప్యూటర్ యుగంలో ఉన్నాం. ఏ జిల్లాలో ఎక్స్‌పెండిచర్ జరిగినప్పటికీ, సాయంత్రానికంతా అప్‌డేట్ చేసుకునే స్థితిలో మనం ఈరోజున ఉన్నాం. గత సర్కార్ కాలం నుండి కూడా ఆన్‌లైన్ మెకానిజమ్స్ ఉన్నాయి. గతంలో ఉన్న సర్కార్‌లలో, ముఖ్యమంత్రులూ, ఫైనాన్స్ మంత్రులూ, మిగిలిన అధికారులు కూడా ఎంతెంత ఖర్చులయ్యాయి అని రెగ్యులర్‌గా కూడా చూసుకునేవారు. బడ్జెట్ అంటే It is nothing but total expenditure. Planned

Expenditure and Non planned Expenditure put together is nothing Budget.

అధ్యక్షా, మనం ఇటువంటి కంప్యూటర్ యుగంలో ఉన్నాం. ప్రతీరోజూ, ప్రతీ జిల్లాలో ఏమి ఖర్చవుతోందని కరెక్టుగా అప్‌డేట్ అయ్యే పరిస్థితిలో మనమున్నాం. ఇటువంటి అప్‌డేట్ చేసుకునే మెకానిజం గతం నుండి కూడా మనకు అందుబాటులో ఉంది.

(ఇంటర్నెట్ నుండి డౌన్‌లోడ్ చేసిన కలర్ ప్రింట్‌తో కూడిన వెబ్‌సైట్ ఫస్ట్ పేజీని సభకు చూపిస్తూ) ఇది, చంద్రబాబుగారు ముఖ్యమంత్రి అయ్యాక, ముఖ్యమంత్రి గారి ఫోటో పెట్టుకుని, ఇదే ఆన్‌లైన్ అప్‌డేటింగ్ మెకానిజంను తాను కొంచెం అటూ, ఇటుగా మార్పులు చేసి, చక్కగా తన ఫోటో కూడా పెట్టుకుని, ఆ ఫోటో పెట్టుకోవడమే కాకుండా, దానికి ' Core Dash Board ' అనే పేరుకూడా నామకరణం చేసి, ఆ నామకరణం చేయడమే కాకుండా, రాష్ట్రంలో జరుగుతూ ఉంది, ప్లాన్ అయితేనేమి, నాన్‌ప్లాన్ అయితేనేమి, total expenditure ఏమి జరుగుతూ ఉందని రెగ్యులర్‌గా ఆయన చూసుకోవడమే కాకుండా, ఆర్థిక మంత్రి వీళ్ళంతా చూసుకుంటారు. చూసుకోవడమే కాకుండా నెట్‌లో కూడా పెట్టారు.

అధ్యక్షా, Core Dashboard అంటే- CM Office - Real Time Executive Dash Board. బడ్జెట్‌ను మార్చి 12వ తేదీన ప్రవేశపెట్టారు. (ఇంటర్నెట్ నుండి డౌన్‌లోడ్ చేసిన కలర్ ప్రింట్‌తో కూడిన వెబ్‌సైట్ ఫస్ట్ పేజీని సభకు చూపిస్తూ) దీన్ని నేను మార్చి 16వ తేదీన డౌన్‌లోడ్ చేసినటువంటిది. అంటే, ఇందులో టోటల్ ఎక్స్‌పెండిచర్... ప్లాన్, నాన్‌ప్లాన్ అన్నీ కలిపితే రూ.57,767 కోట్లు. అంటే జూన్ 2వ తారీఖున రాష్ట్రం ఏర్పడిన తరువాత, మార్చి 16వ తారీఖు నాటికి రూ.57,767కోట్లు టోటల్ ఎక్స్‌పెండిచర్ అయ్యింది. పోనీలే, మార్చినెలలో ఇంకా 14 రోజులు ఉంది కదా, ఈ 14 రోజులకు సరిపడా ఎక్స్‌పెండిచర్‌ను మనం లెక్కలోకి తీసుకుంటే, అప్పుడు జూన్ నుండి మార్చి దాకా 10 నెలలకు సంబంధించిన పూర్తి ఖర్చుల వివరాలు మనకు తెలుస్తాయనుకుంటే...

...

ఒకసారి గమనిస్తే ఫిబ్రవరిలో నెలలో రూ.5,987కోట్లు ఖర్చు చేసినట్లు చూపించారు. మార్చి 16వ తేదీ నాటికి రూ.4,535కోట్లు ఖర్చుచేసినట్లు చూపించారు. అంటే మరో రూ.1,500కోట్లు రూ.57,767 కోట్లకు కలిపితే జూన్ 2వ తేదీ నుంచి మార్చి చివరి దాకా 10 నెలల కాలానికి సంబంధించిన మొత్తం బడ్జెట్ అవగాహన వస్తుంది. దాని ప్రకారం చూసుకుంటే సుమారు రూ.60,000కోట్లు వస్తుంది. మార్చి నెల కనుక rushes expenditure ఉంటుంది. కనుక రూ.57,767కోట్లకు అదనంగా రూ.5,000కోట్లు కలిపితే పది నెలల కాలానికి రూ.60,000 లేదా రూ.62,000కోట్లు మించి ఉండే అవకాశం లేదు. Budget expenditureకు ఏప్రిల్, మే నెల ఖర్చులు ప్రతి నెలకు రూ.6,000కోట్లను కలుపుకోవలసిన అవసరం ఉంది

కనుక, ఆ రెండు నెలలను కలుపుకుంటేనే మొత్తం బడ్జెట్ తెలుస్తుంది. కానీ, ఆ రెండు నెలలు రాష్ట్రం కలిసి ఉంది కనుక తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఖర్చులు పద్దు పుస్తకాలలో కనిపిస్తాయి. రూ.12,000కోట్లను 58శాతంతో విభజిస్తే రూ.21,000కోట్లు వస్తుంది. రూ.62,000కోట్లకు రూ.21,000కోట్లు కలిపితే రూ.83,000కోట్లు వస్తుంది. కాదు కూడదంటే రూ.90,000 కోట్లకు మించి 2014-15 సంవత్సరానికి బడ్జెట్ అంతకంటే మించి ఉండే అవకాశం లేదు. It is nothing but total expenditure. CM Office Realtime Executive Dash-Board లో ఖర్చులు మొత్తం చూసిన తరువాత మొత్తం రూ.90,000కోట్లకు మించి 2014-15 సంవత్సరానికి బడ్జెట్ ఉండదు. పేజి నెం.4లో ఒకసారి గమనిస్తే, 2014-15వ సంవత్సరానికి రూ.1,12,067కోట్లు సవరించిన అంచనాలు చూపించారు. మన దగ్గర 11 నెలల 16 రోజులకు సంబంధించిన పూర్తి ఖర్చులు ప్లాన్, నాన్ ప్లాన్ అన్నీ ఉన్నాయి. మిగిలిన 15రోజులకు మాత్రమే ప్రొజెక్ట్ చేయాల్సి ఉంది. ప్రొజెక్ట్ చేసిన తరువాత రూ.90,000 కోట్లకు మించి 2014-15 సంవత్సరానికి బడ్జెట్ మించి ఉండే అవకాశం లేదని కనిపిస్తుంది. ఎక్కడ రూ.1,12,067 కోట్లు, ఉండవలసిన రూ.90,000 కోట్లు ఎక్కడ, అంటే దాదాపు రూ.22,000 కోట్లు ఎక్కువగా చూపిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. నిరుడు సంవత్సరానికి, ఈ సంవత్సరానికి చూస్తే నాన్ ప్లాన్ ఖర్చులు రూ.11,000 కోట్లు తగ్గిపోతున్నది.

ఈ రకంగా ఉన్న దానికన్నా ఎక్కువగా చేసి ఎందుకు చూపిస్తున్నారు, ఎందుకు తప్పుడు ప్రొజెక్షన్స్ ఇస్తున్నారు అని నేను చాలా ఆలోచన చేశాను. పద్నాల్గవ ఆర్థిక సంఘంలో మాకు అందుబాటులో ఉన్న చిన్న నోట్‌ను స్టడీ చేశాం. 14వ ఆర్థిక సంఘం 2015వ సంవత్సరంలో ప్రారంభమై 2020వ సంవత్సరం దాకా ఉంటుంది. గత సంవత్సరం 13వ ఆర్థిక సంఘంలోని చిన్న నోట్‌ను గమనిస్తే Note that if the non plan revenue expenditure in any State is more, then the sum of states owned resources i.e., taxes and non taxes plus central tax devolution i.e., 32%, then such excess can be compensated as planned revenue deficit grants and non plan revenue deficit grants. అక్కడ ఉన్న చిన్న వెసులుబాటు ఏమంటే రాష్ట్రానికి సంబంధించిన పూర్తి వనరులు టాక్స్, నాన్ టాక్స్ రెవెన్యూలు మరియు కేంద్రం నుంచి పన్నుల రూపంలో వచ్చే direct devolutions 2014-15 సంవత్సరానికి 32 శాతం వాటా కనుక ఈ రెండూ కలిపితే మన Non-plan expenditure కన్నా తక్కువగా ఉంటే ఆ తేడాను పరిహారం క్రింద తీసుకొని రావచ్చు. As Non-plan revenue deficit grant క్రింద తీసుకోవచ్చునన్న వెసులుబాటు ఉంది. దాని కోసం boosting, exaggerate చేస్తున్నారని అర్థం అయింది.

2015-16వ సంవత్సరానికి రూ.11,000 కోట్లు ఎందుకు తగ్గించారని చూస్తే, 14వ ఆర్థిక సంఘం ఇప్పుడు అమలులోనుంది. ఇంతకు ముందునున్న constitution authority i.e., Finance Commissions, National Development Councils (NDC) లేవు. ఇప్పుడు14వ ఆర్థిక సంఘం మాత్రమే ఉంది. they have stopped distinction between the non plan and

planned expenditure. కనుక మనవాళ్లు good boys అయ్యారు. They will stop distinction between plan and non plan expenditure. కనుక రూ.11,000కోట్లు నేరుగా తగ్గించారు. Means is very important to achieve the ends. రాష్ట్రంలో అధికారపక్షం వారు చేస్తున్న boosting, exaggeration, తప్పుడు లెక్కలు రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వానికి వెళ్లవా! అక్కడ మనకన్నా తెలివితేటలున్న, అనుభవం ఉన్న సెక్రటరీలు లేరా! వారు ఈ వివరాలు చూసినపుడు మన రాష్ట్రం గురించి, మన ఆత్మాభిమానం గురించి ఏమి అనుకుంటారు.

లీడర్‌షిప్ రోల్‌లో ఉన్నప్పుడు ప్రజలు గమనిస్తుంటారు. roll models గా ఉన్నప్పుడు మనం నేర్పవలసింది ఏమిటి? ఏ ***ఆడినా, *** చేసినా, వెన్నుపోటు పొడిచినా పరవాలేదని మన పిల్లలకు నేర్పవలసింది ఇదేనా అని అడుగుతున్నాను. మనం righteous ఉండి ఎలా పోరాటం చేయాలని, న్యాయబద్ధంగా ఉంటూ మన హక్కులను ఎలా సాధించాలని పిల్లలకు నేర్పాలి. అధికారపక్షానికి చెందిన వారు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా . . . . . .. .

(మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో కార్మిక శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, ఈ రోజు Question Hourను వాయిదా వేసి, గత మూడు రోజులుగా జరుగుతున్న బడ్జెట్ చర్చ ఈ రోజు 9 గంటలకు ప్రారంభమయింది. ప్రతిపక్ష పార్టీ వారు సూచనలు, సలహాలు ఇస్తారని చాలా ప్రశాంతంగా కూర్చొని వింటున్నాం. జగన్మోహన్ రెడ్డి గారు ట్యూషన్ చాలా బాగా తీసుకుంటున్నారు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఎవరో రాసిచ్చిన అంకెలు చదువుతున్నారు దానికి సమాధానం మేము చెబుతాం. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రతిపక్ష నాయకుడి బడ్జెట్ ప్రసంగం చూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌కు ఎటువంటి నష్టం లేదు, చాలా నిధులున్నాయని, కేంద్ర ప్రభుత్వం కూడా సహాయం చేయాల్సిన అవసరం లేదని మాట్లాడుతున్నారు. ఇది రాష్ట్రానికి చాలా దరిద్రం.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ సీట్లలో నిలబడి అభ్యంతరాలు తెలియజేశారు)

---

*** Expunged as ordered by the Chair

వెన్నుపోటు, ద్రోహం అని మాట్లాడుతున్నారు. ద్రోహం మేము చేయలేదు, ఆయనకు (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) అది అలవాటు. ఈ రోజు రాజకీయాలు మాట్లాడకూడదని అనుకున్నాను. మా సభ్యులందరూ ప్రశాంతంగా ఉండి, బడ్జెట్‌పై చర్చిద్దామని భావిస్తుంటే ప్రతిపక్ష నాయకుడు వెన్నుపోటు అంటున్నారు.

ముఖ్యమంత్రి హోదాలో రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయారు. ఎవరైనా ముఖ్యమంత్రి హోదాలో చనిపోతే ఏ కుమారుడైనా బాధతో, ఆవేదనతో ఉంటాడు. కాని జగన్మోహన్ రెడ్డి గారు, రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా చనిపోయిన రోజు నుంచే ముఖ్యమంత్రి పదవి గురించి ఎటువంటి ప్రయత్నాలు చేశారో అందరికీ తెలుసు. దయచేసి ఈ రోజు రాజకీయాలు మాట్లాడకుండా రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని, ఏ విధంగా చేస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటుందని, పదిమందికి మనం సహాయపడగలమనే ఆలోచనతో మాట్లాడాలని ప్రతిపక్ష నాయకుడిని కోరుతున్నాను.

...

(20 నిమిషాల స్పీచ్‌లో మూడు నిమిషాల ఇంటరప్షన్– జ్యోతుల నెహ్రూ అన్నారు)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు రెండు గంటలు చొప్పున ఆయన మాట్లాడిన సందర్భాలు మన సభలో మూడుసార్లు జరిగాయి. ఇదే సభలో ఇదే నాలుగు,ఐదు రోజుల వ్యవధిలో మేము ఎన్నిసార్లు అబ్జెక్షన్ చేశాం, ఎన్నిసార్లు ఇంటరప్షన్ చేశాం. ఈరోజు మీరు చేస్తున్నది ఏమిటి? పర్మిషన్ మీరు ఇస్తూ ఉన్నారు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు కాదు లేచింది. ఎవరంటే వారు లేవడం, ఆర్థిక విషయాల గురించి తెలియని బాగా ఎత్తుగా, భద్రంగా ఉంటే సరిపోదు సార్, కొంచెం బుర్ర కూడా ఉండాలి సార్.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరిచారు)

(అధికార పక్షసభ్యుల ఆందోళన)

ఎదిగే కొద్దీ ఒదగాలి. ఊరికే ఇటు వైపున రాళ్లు వేయడం కాదు. కాస్త ఎదిగే కొద్దీ ఒదగడం కూడా నేర్చుకోవాలి.

మిస్టర్ స్పీకర్ః జగన్‌మోహన్ రెడ్డిగారూ, చూడండి, దయచేసి వినండి.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఇంతకు ముందు నేను చెప్పినట్టుగా, Means do not Justify ends.

మిస్టర్ స్పీకర్ః జగన్‌మోహన్ రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి .

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, మనం భావితరాలకు రోల్ మోడల్‌గా ఉండాలి.

మిస్టర్ స్పీకర్ః వినండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, ప్రతిసారీ ప్రతిపక్షనాయకుడికీ ఏది దొరకటం లేదు. అచ్చెన్నాయుడు గారు పొడుగ్గా ఉన్నారు, లావుగా ఉన్నారు, పర్సనాలిటీగా ఉన్నారని చెబుతున్నారు. ఒక విషయాన్ని నేను జగన్ మోహన్‌రెడ్డిగారిని కోరుతున్నాను. మీరు మీ తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు సంపాదించడానికి మీకు అవకాశం కలిగింది. కానీ, నాలాంటి పర్సనాలిటీకి నువ్వు రావాలంటే తలకిందకి పెట్టి కాళ్లు పైకి పెట్టినా సరే నువ్వు రాలేవు. (అధికార పక్షసభ్యులు బల్లలు చరిచారు) నేను చెబుతున్నాను, నేను పల్లెటూర్లో చదువుకున్నా. నీలాగా చదువుకోకపోయినా సరే, అన్ని విషయాలపైన అవగాహన ఉంది. నీలాగా తప్పుడు లెక్కలు చూపించి రూపాయిని లక్షకోట్లు చేసి మొత్తం షేర్స్ అన్నీ పెంచుకుని రాష్ట్రాన్ని దోచుకునే అవకాశం నాకు రాలేదు. అచ్చెన్నాయుడిగా చెబుతున్నాను నీతి, నిజాయితీగా బ్రతుకుతున్నాను. నేను 15 సంవత్సరాల నుంచి ఎం.ఎల్.ఏ.గా ఉన్నాను. నేను గొప్పలు చెప్పుకోవడం కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అచ్చెన్నాయుడు ఎక్కడైనా సరే ఒక్క తప్పు చేస్తే నిరూపించండి. దానికి ఛాలెంజ్ చేస్తున్నాను.

(ప్రతి పక్ష సభ్యులనుండి దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయి అన్న మాటలు వినిపించాయి.)

నేను ఎప్పుడూ కూడా పర్సనల్‌గా ఎవరిమీద మాట్లాడను. సబ్జెక్ట్ మీద మాట్లాడతాను. సబ్జెక్ట్ మీద అవగాహన ఉండి మాట్లాడతాను. అవగాహన లేకుండా అచ్చెన్నాయుడు ఎప్పుడూ మాట్లాడడు. ఏదైనా ఉంటే మీరు తెలుసుకోవాలని కోరుతున్నాను.

(ప్రతిపక్షసభ్యులచే ఆందోళన)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి, ఏమిటి చెప్పండి నెహ్రూగారూ, నేను చెబుతాను వినండి ప్లీజ్, ఒక్క నిమిషం వినండి.

(ప్రతిపక్షసభ్యులు ఇది పద్ధతి కాదు సార్ అని అరవసాగారు)

మిస్టర్ స్పీకర్ః మీకు కూడా ఓర్పు కావాలి, దేనికంటే...

(ప్రతిపక్షసభ్యులు “మాకు కాదు ఓర్పు వారికి కావాలి“అని గొడవచేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ః డెఫినెట్‌గా మీకు కావాలి, మీకే కాదు అందరికీ కావాలి. ఎందుకంటే మీరు మాట్లాడుతున్నారు జగన్ గారు, you speak.., బడ్జెట్‌లో మీరు ఫిగర్స్ మాట్లాడవచ్చు, బడ్జెట్‌లో మాట్లాడవచ్చు, విమర్శలు చెయ్యవచ్చు, సూచనలు చెయ్యండి.

(ప్రతిపక్ష సభ్యులు” అధికారపక్షంవారిని మాట్లాడమని, వారిచే మమ్మల్ని తిట్టిస్తారు, ఆహా ఏమిటి సార్ ఇది ఒకసారి మీరు ఆలోచించండి అన్నారు. )

మిస్టర్ స్పీకర్ః ఎస్, మీరు హౌస్ ఆర్డర్‌లో ఉంటారా లేదా, చెప్పండి.

(ప్రతిపక్షసభ్యులచే గొడవ)

మిస్టర్ స్పీకర్ః వినండి ఒక నిమిషం, మాట్లాడే సందర్భంలో సబ్జెక్ట్ బడ్జెట్‌లోంచి డీవియేట్ అయినపుడు .....

(“ వాళ్లు ఏమి మాట్లాడుతున్నారు సార్, స్పీకర్ గారు మీ చైర్‌కి అవమానం, మీ వ్యవహారం వల్ల సభ సరిగ్గా జరగడం లేదు” అని శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి అన్నారు.)

మిస్టర్ స్పీకర్ః శ్రీకాంత్‌రెడ్డిగారూ వినండి, ప్లీజ్ ఒక్కసారి హౌస్ రికార్డ్స్ చూడండి.

(ప్రతిపక్షసభ్యులు “ తెప్పించండి” సార్ అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ః ఒక్కోసారి ఎవరు మాట్లాడినా.. లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడినా, అపోజిషన్ లీడర్ మాట్లాడినా ఇంటరప్షన్స్ వస్తాయి. సమంజసమైనటువంటి ఇంటరప్షన్స్ అయితే ఒప్పుకుంటాం మాట్లాడతారు. కానీ ఎప్పుడు ఎవరికీ అవకాశం ఇచ్చినా మీరు హౌస్‌లో చైర్ మీద ఎలిగేషన్స్ పెడుతున్నారు. దయచేసి అలాంటివి చెయ్యకండి, ప్లీజ్. ఎందుకంటే

నాలుగు రోజులు బడ్జెట్‌పైన చర్చ జరగాల్సి ఉంటే ఒక్కరోజుకే పరిమితమయ్యాము. ఎందుకు అయ్యామంటే ఒక్కసారి ఆలోచించండి మీరు.

(ప్రతిపక్షసభ్యులచే ఆందోళన)

మిస్టర్ స్పీకర్ః నేను మిమ్మల్ని ఒకరినే అనడం లేదు. Entire House is responsible. అలాంటిది ఒక్కరోజులో చర్చకు మూడు గంటలకే పరిమితమయ్యాము. దయచేసి చైర్ మీద ఎలిగేషన్స్ అనేవి సమంజసం కాదు. ఆలోచించండి. నేను మీ సభ్యులందరికీ ఒకసారి, శ్రీకాంత్‌రెడ్డిగారు వినండి..... ఒకసారి రికార్డ్స్ తిరగెయ్యండి.

( ప్రతిపక్షం వైపు నుంచి తిరగేద్దాం సార్ అన్న వ్యాఖ్యలు వినిపించాయి.)

మిస్టర్ స్పీకర్ః రూలింగ్ పార్టీవాళ్లకి ఎంత టైమ్ ఇచ్చామో అనేక అంశాలమీద, జీరో అవర్ కావచ్చు, క్వశ్చన్ అవర్ కావచ్చు, లేకపోతే స్పీచెస్ కావచ్చు వాళ్లకి ఎంత ఇచ్చామో, మీకు ఎంత ఇచ్చామో చూడండి. అయినా సరే ఎలిగేషన్స్ చేసి మాట్లాడుతున్నారు. దయచేసి ఇలాంటి ఆరోపణలు మానేసి మాట్లాడండి. మీ అందరికీ నేను మాట్లాడేదానికి సమాధానం చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను, తెలుసుకోండి.

శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ప్రజలు బాగా చూస్తున్నారు. స్పీచ్ ఎవరు బాగా మాట్లాడుతున్నారో. ఆ తరువాత మీరు సంబంధం లేని వ్యక్తులను ఏవిధంగా లిఫ్ట్ చేస్తున్నారో, సంబంధం లేని టాపిక్‌లను ఏవిధంగా మాట్లాడిస్తున్నారో, అన్నీ కూడా ప్రజలు చూస్తున్నారు, పోనీలెండి దేవుడున్నాడులే వదిలెయ్యండి. ఇంతకు ముందు నేను చెప్పినట్టుగా Means do not Justify ends. భావితరాలు మనవైపు చూస్తున్నాయి. రోల్ మోడల్స్‌గా మనం ఉండాల్సిన అవసరం ఉంది. రోల్ మోడల్స్‌గా మనం ఉండాలి. మేము ఏమి చెబుతున్నాం? ఫర్జింగ్ చెయ్యడం, మోసం చెయ్యడం, వెన్నుపోట్లు పొడవడం యాక్సప్టబుల్ అనా మనం చెప్పేది! మనం ఈరోజు నేర్పాల్సింది ఏమిటంటే righteous ఉండడం ఎలా నేర్పాలి, righteousగా పోరాడడం ఎలా చేయాలో నేర్పాలి. అక్కడ కేంద్ర ప్రభుత్వంలో వాళ్లు మంత్రులుగా ఉన్నారు. పోయి అక్కడ గట్టిగా నిలదీద్దాం, అవసరమైతే గట్టిగా అడుగుదాం కావాలంటే మీతో పాటు మేము కూడా వస్తాము.

(అధికార పక్షసభ్యులచే అంతరాయం)

ఈ విధంగా ఫర్జింగ్ చేసి, ఈ విధంగా మోసాలు చేస్తే వాళ్లకు తెలియవా? వాళ్లకు తెలిసినప్పుడు మన గురించి, మన ప్రజల గురించి, మన రాష్ట్రం గురించి, మన ఆత్మభిమానం గురించి వాళ్లు

ఏమనుకుంటారో అని మీకు అనిపించదు. ఈరోజు డేటా అంతా క్లియర్‌గా వాళ్ల దగ్గర ఉండదనుకుంటున్నారా. ఇది అంతా ఆన్‌లైన్‌లో క్లియర్‌గా ఉన్న డేటా. బడ్జెట్ అంటే ఏమిటి total expenditure is called budget, Plan, Non-Plan రెండూ కలిపితే that is noting but Budget. మరి ఈ రకంగా ఉన్నప్పుడు వాళ్లకి తెలయకుండానే పోతాయా? తెలియకుండా పోయినపుడు వాళ్లు మనగురించి ఏమనుకుంటారో అన్న ధ్యాస కూడా ఉండాల్సిన పనిలేదా? ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన పరువును తాకట్టు పెడుతున్నప్పుడు ఆలోచన చెయ్యవలసిన పనిలేదా?

(అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ఒకసారి మనం Finance Minister Budget Speech…. Page No.7. Reflecting the positive impact of the growth enabling initiatives recently taken by the Government the State as per advanced estimates has recorded a growth of 7.21% during the year 2014-15. అంటే ఇది బేస్ ఇయర్ 2004-05 తీసుకుంటే 7.21% కింద చూపిస్తున్నారు. దీని సారాంశం ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వం growth enabling initiatives పది నెలలలో అద్భుతమైన చర్యలు తీసుకున్నందువల్ల ఈ రకమైన గ్రోత్ వస్తోందని చెబుతున్నారు. అది మంచిదే. అదే రకంగా ఒకసారి మీ వ్యవసాయశాఖమంత్రి నుంచి కూడా ఇదే రకమైన రిపోర్టు వచ్చింది. వ్యవసాయంలో 5.9శాతం వృద్ధిని బ్రహ్మాండంగా పెంచామని కూడా చంద్రబాబునాయుడుగారు, వ్యవసాయ శాఖా మంత్రిగారు కూడా చెప్పారు. బడ్జెట్ స్పీచ్‌లోను కనిపిస్తాయి.

…

మీరు ఎకానామిక్ సర్వే చేశారు. మీరు బడ్జెట్‌తో పాటు 2014-15 సంబంధించిన ఎకానామిక్ సర్వేకి mandatoryగా ఇవ్వాలి కాబట్టి ఇచ్చారు. పేజి నెం.5 annexure GSDP of Andhra Pradesh State at constant price 2004-05కి సంబంధించినది. మీరు ఇక్కడ చూపిస్తూ రాష్ట్రం 2004-05 constant price క్రింద తీసుకుంటే 7.21శాతం గ్రోత్ నమోదు చేశాము. ఇది అద్భుతమైన గ్రోత్ చేశామని అన్నారు. ఇక్కడ నేను ఒకటి అడుగుతున్నాను. 2014-15 గురించి మీరు గొప్పగా చెబుతున్నారు కానీ, కనీసం 2013-14 ఎలా జరిగిందో చెప్పడానికి మీకు మనస్సు రాకపోవడం చాలా బాధ కలిగించేటటువంటి విషయం. ఎందుకంటే, 2013-14 గవర్నరుగారి పరిపాలన కొనసాగింది. గవర్నరు గారి పరిపాలన, ఎలక్షన్ ఇయర్‌లో గ్రోత్ ఎంతో తెలుసా! 7.16శాతం కన్నా మనకు ఇవాళ గ్రోత్ రేటు పెరిగింది ఎంత అంటే 0.04శాతం అని మీరు చూపిస్తున్నారు. మీరు ఈ పది నెలలో తీసుకున్న ఈ అద్భుతమైన చర్యల వలన అదేవిధంగా వ్యవసాయం గురించి Agriculture Allied activities, Agriculture Sector గురించి మీరు మాట్లాడుతూ ఈ సెక్టారులో 5.9శాతం గ్రోత్ నమోదు చేశామని చాలా గొప్పగా చెప్పుకున్నారు. 2014-15 సంబంధించిన ఫిగర్స్ మాత్రమే మీరు చెప్తారు కానీ, 2013-14 సంవత్సరానికి సంబంధించిన ఫిగర్స్ ఒకసారి చూసినట్లయితే గవర్నర్ గారి

పరిపాలన, ఎలక్షన్ ఇయర్. అటువంటి పరిపాలనలో Agricultural Allied activities లో గ్రోత్ ఎంతో తెలుసా! 7.94శాతం. గవర్నరుగారి పరిపాలనలో 7.94శాతం అయితే చంద్రబాబు నాయుడు గారి అద్భుతమైన మేథస్సుతో పరిపాలించిన దాంట్లో 5.09శాతం 0.2శాతం తగ్గింది. ఈ Agricultural Allied activities లో ఇంకా ఆశ్చర్యకరం ఏమిటంటే Agriculture ను ఒక్కదానినే చూసినట్లయితే గవర్నరు గారి పరిపాలనలో 9.60శాతానికి నమోదైంది. ఈ అద్భుతమైన చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో అది కూడా తగ్గిపోయి 0.56శాతానికి పడిపోయింది.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు)

మీ ఎకానామిక్ సర్వే మాన్డేటరీగా ఇవ్వాలి కాబట్టి మీరు ఇచ్చారు. అంటే ఎంత అద్భుతమైన పరిపాలన చేస్తున్నారని ఆ రిజల్ట్స్ చెప్తున్నాయి. ఈ 0.56 పడిపోవడానికి ఎంత బలమైన కారణాలు ఉన్నాయనేది మాత్రం ఎవ్వరూ  చెప్పరు. రైతులందరు బాగానే ఉన్నారని మాత్రం bulldoze చేస్తూ పోతారు. ఇవాళ రైతులకు బ్యాంకుల దగ్గరకు పోయే పరిస్థితి లేక ఈ రకమైన అధ్వాన్నమైన గ్రోత్ రేట్స్ వస్తున్నాయని మాత్రం చెప్పరు. ఇవాళ బ్యాంకులు ఇవ్వాల్సిన రుణాలలో 30, 40 శాతం రైతులకు ఇవ్వలేని పరిస్థితులలో బ్యాంకులు ఉన్నాయి. కాబట్టి రైతులు ఇవాళ బ్యాంకులకు పోయి రుణాలు తీసుకోలేని పరిస్థితిలో ఉన్నాడు కాబట్టి, రైతులు ఇవాళ బయట రూ.2 వడ్డీకి, రూ.3 వడ్డీకి రుణాలు తెచ్చుకోవలసిన దుస్థితిలో రైతు ఉన్నాడు కాబట్టి, ఈ రకమైన దారుణమైన నెంబర్స్ ఉన్నాయని చెప్పరు. ఇవాళ రైతులకి కరువు వచ్చినా కూడా క్రాప్ ఇన్సూరెన్స్ రాని పరిస్థితిలో రైతు ఉన్నాడు కాబట్టి ఈ నెంబర్స్ వచ్చాయని చెప్పరు. అదే రకంగా...

(ప్రత్తిపాటి పుల్లారావుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరసాగారు)

చంద్రబాబునాయుడు గారు లైవ్‌స్టాక్ గురించి చెబుతూ దేశంలో మొత్తం 20శాతం గుడ్లు మన రాష్ట్రం నుంచి పోతున్నాయి. ఈ పది నెలల కాలంలో అద్భుతమైన చర్యలు మేము తీసుకున్నాం కాబట్టి ఈ రకమైన గ్రోత్ చూపించగలుగుతున్నామని impression ఇచ్చినట్లుగా మాట్లాడారు. ఇదే చంద్రబాబునాయుడు గారు ఎంత impression ఇస్తూన్నారో, అంత లెవిల్లో చెబుతున్నారు. మరీ గతంలో కూడా... ఇప్పుడు కాదు గత కొన్ని సంవత్సరాలుగా... 20శాతం కాదు దేశంలో 33శాతం గుడ్లు మన రాష్ట్రం నుంచి పోతున్నాయని మాత్రం చెప్పడం లేదు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు)

అదే రకంగా ఫిషింగ్ గురించి చెప్తారు.  మన రాష్ట్రంలో మీ అద్భుతమైన చర్యల వలన 50శాతం దేశంలో కెల్లా మెరైన్ ఎక్స్‌పోర్ట్సు మన రాష్ట్రం నుంచి జరుగుతున్నాయి. విజయవాడ మెరైన్

క్యాపిటల్ చేస్తాను. ఈ అద్భుతమైన చర్యల వలన ఇది సాధించామని impression ఇచ్చినట్లుగా చెప్తున్నారు. ఇదే మెరైన్ ఎక్స్‌పోర్ట్సు గత కొద్ది సంవత్సరాలుగా దేశంలో మనం 40 నుంచి 50శాతం కొద్ది సంవత్సరాలుగా ఉన్నామని పక్కన దాచిపెడతారు. ఒకే ఒక ఏరియాలో మీ గ్రోత్ కనిపిస్తుంది. Forestry and Logging అంటే అడవులు మరియు చెట్లు అమ్మడాలు గత ప్రభుత్వాలన్నీ కూడా ఎర్రచందనం *** అరెస్టు చేసి ఎర్రచదనం మెటిరీయలంతా seize చేసి ఆ మెటిరియల్‌ని కట్ చేసి రెడీగా...

(దేవినేని ఉమామహేశ్వరరావు గారు – ఇది చాలా అన్యాయం అధ్యక్షా అన్నారు)

పెట్టి ఆ మెటిరియల్‌ని అమ్మడానికి పర్మిషన్ తీసుకుంటే వాళ్లు అమ్మలేకపోయారు. ఆ మెటీరియల్‌ని మీరు వస్తూనే అమ్మి వేసి 1000కోట్లు సంపాదించారు. అలా సంపాదించిన కారణం వలన ఈ అడవులు మరియు చెట్లు అమ్మడాల వలన కనీసం ఈ మేర గ్రోత్ అయినా కనబడింది. మెటీరియల్‌ని అమ్మకపోయి ఉంటే ఆ గ్రోత్ కూడా కనిపించేది కాదు.

(అధికార పార్టీ సభ్యులు సబ్జెక్టు గురించి మాట్లాడటం లేదంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు.)

నేను మాట్లాడింది టెక్నికల్ సబ్జెక్టు సార్. ఎందుకు గ్రోత్ వచ్చిందో చెప్పాను. మీరు అమ్మారు కాబట్టే గ్రోత్ వచ్చిందని చెప్పాను. అక్కడ ముఖ్యమంత్రులు ఎవరో రెడీగా కట్ చేసి పెట్టారు.

(దేవినేని ఉమామహేశ్వరరావు గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరసాగారు)

కిరణ్ కుమార్ రెడ్డి, మీ తెలుగు కాంగ్రెసు సారు, కట్ చేసి రెడీగా పెట్టారు. మీరు దానిని అమ్మారు వేరేది ఏమి చెప్పలా.

మిస్టర్ స్పీకర్: ఎస్.

(అధికార పార్టీ సభ్యులు ఎర్ర చందనం గురించి చెప్పండనీ ప్రతి పక్షపార్టీని కోరసాగారు)

(దేవినేని ఉమామహేశ్వరరావు గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కొరసాగారు)

అధ్యక్షా, బడ్జెట్ స్పీచ్‌లో పేజి నెం.27 పెరాగ్రాఫ్ నెం.92 ధాన్యం ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించినది. An unprecedented procurement of 14.5 Lakh MTs Paddy was done

*** Expunged as ordered by the Chair

from the farmers directly during the current year. Unprecedented అంటే ఎప్పుడు కనీవినీ ఎరుగని విధంగా 14.5 లక్షల టన్నుల ప్యాడి, రైతుల దగ్గర నుంచి మేము ప్రొక్యూర్ చేశాము. A Quantity of 3.85 Lakh MTs of rice also been procured under mill levy during the year. 11.5 లక్షల టన్నుల వరి ప్రొక్యూర్ చేసి, బియ్యం రూపంలో కన్‌వర్ట్ చేస్తే, 9లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవుతుంది. అంటే 9లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ప్రొక్యూర్ చేయడం. మరో 3.8లక్షల మెట్రిక్ టన్నులు procured under mill levy. levy ద్వారా ప్రొక్యూర్ చేయడం. ఈ రెండు కలిపితే దగ్గర దగ్గర 13లక్షల టన్నులు బియ్యాన్ని మీరు ప్రొక్యూర్ చేస్తామని చాలా గొప్పగా మీరు చెప్పుకుంటూ వస్తున్నారు.

(అధికార పార్టీ సభ్యులు బియ్యం పండవు, వరి మాత్రమే పండుతుంది అని చెప్పసాగారు)

ఇది ఎకానామిక్ సర్వే పేజి నెం .38 మళ్లీ ఇదే డేటా. Season wise selected crops దీనికి సంబంధించి ఇక్కడ రైస్ అని రాశారు. 50లక్షల టన్నులు ఖరీఫ్‌లో పండింది. రబీలో 30లక్షల టన్నులు పండిందని రాశారు. 81లక్షల టన్నుల బియ్యం పండిందని రాశారు. 81లక్షల టన్నులు బియ్యం పండితే మీరు 13 లక్షల టన్నుల బియ్యం ప్రొక్యూర్ చేయడం ఆహో, ఓహో అన్నట్టుగా మేము ప్రొక్యూర్ ఇంతకుముందు కనీవినీ ఎరుగని విధంగా చేశామని మీరు చెప్పుకొస్తున్నారు. ఇంతకుముందు levy 70శాతం ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో 50లక్షల టన్నుల బియ్యాన్ని ప్రొక్యూర్ చేసిన రోజులు కూడా ఉన్నాయి. ఇవాళ levy 75శాతం నుంచి 25శాతం మీరు మద్దతు ఇస్తామంటే కేంద్ర ప్రభుత్వం తగ్గించింది.

...

అయినా మీ దగ్గర్నుంచి మాటలు రావు. 80 లక్షల టన్నుల్లో 25 శాతం అంటే 20 లక్షల టన్నుల బియ్యం అన్నమాట. 20లక్షల టన్నుల బియ్యాన్ని మీరు లెవీ రూపంలో ప్రొక్యూర్ చేయాల్సివుంటే కేవలం 13లక్షల టన్నులు మాత్రమే ప్రొక్యూర్ చేసి ఆహా.... ఓహో..... మేం ప్రొక్యూర్ చేశామన్నట్లుగా గొప్పగా చెప్పుకొస్తే మీ గురించి మేమేమనాలి?

శ్రీ ప్రత్తిపాటి పుల్లా రావు(చిలకలూరిపేట): అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు దిగుబడి గురించి, గ్రోత్ రేటు గురించి మాట్లాడుతున్నారు. ఈ సంవత్సరం 36 శాతం వర్షపాతం తక్కువగా వున్నప్పటికీ వున్న నీటితోనే చంద్రబాబునాయుడు గారి సూచనలతో అధిక దిగుబడిని సాధించామని గొప్పలు చెప్పుకుంటున్నాము. అది తప్పా? చెప్పమనండి జగన్మోహన్ రెడ్డి గారిని. లెవీ గురించి మాట్లాడుతున్నారు. గతంలో 75 శాతంగా వున్న లెవీని 25 శాతానికి తగ్గించింది యుపిఎ ప్రభుత్వం. అంటే కాంగ్రెస్ పార్టీ తగ్గించింది. జగన్మోహన్ రెడ్డి గారికి అది కూడా తెలియకపోతే ఎలా అధ్యక్షా? ఈ రోజు వరకు 22 లక్షల టన్నుల ధాన్యాన్ని కొన్న ఘన చరిత్ర తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిది. ఈ రోజు దిగుబడి పెరిగింది. పైగా కొన్న 48 గంటలలోనే రైతులకు చెల్లింపులు చేసిన ఘన చరిత్ర కూడా తెలుగు దేశం ప్రభుత్వానిది, మా ముఖ్యమంత్రి

చంద్రబాబునాయుడుగారిది. వర్షపాతం తక్కువైనా ఈ రోజున దిగుబడి ఎక్కువ సాధించామని గొప్పలు చెప్పుకుంటున్నాం. కాదని చెప్పమనండి జగన్మోహన్ రెడ్డి గారిని.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, మీరిచ్చిన డేటానే నేను చెప్పాను. మీరే చెప్పారక్కడ. పద్నాలుగున్నర లక్షల ప్యాడీ లేదా ధాన్యం అంటే తొమ్మిది లక్షల టన్నుల బియ్యమని దాని కింద మీరే రాశారు. 3.86 ల్యాక్ టన్స్ ధాన్యం లెవీ ద్వారా ప్రొక్యూర్ చేశామని మీరే రాశారు. రెండూ కలిపితే దాదాపు పదమూడున్నర లక్షలని మీ బుక్కుల్లో రాసిందే నేను చెప్పాను. లెవీ ప్రకారం 80 లక్షల ధాన్యం పండిందని మీ బుక్కుల్లో మీరు రాసిందే నేను చదివాను. మీరు ప్రచురించిన బుక్కుల్లో దాదాపు 81 లక్షల టన్నులు పండిందని రాసిందే నేను చెప్పాను. దానిలో 25 శాతం లెవీ అంటే కూడా 20 లక్షల టన్నుల బియ్యాన్ని ప్రొక్యూర్ చేయాల్సిన బాధ్యత మీ మీద వుందని నేను చెబుతున్నాను. 20 లక్షల టన్నుల బియ్యాన్ని మీరు ప్రొక్యూర్ చేయాల్సివుంటే కేవలం పదమూడున్నర లక్షల టన్నులే ప్రొక్యూర్ చేసి మీరు ఆహా..... ఓహో.... అంటుంటే గతంలో 50 లక్షలు ప్రొక్యూర్ చేసిన ఘన చరిత్రను మీకు గుర్తు చేస్తున్నాను.

(ఆ దశలో కాలవ శ్రీనివాసులు తనకు మాట్లాడడానికి అవకాశమివ్వవలసిందిగా లేచి నిలబడ్డారు.)

అధ్యక్షా, ఒకసారి పంజాబ్ రాష్ట్రానికి వెళ్లి ట్యూషన్స్ తీసుకుంటే బెటర్... ఎందుకంటే వాళ్లు 75 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేశారు. మూడు, నాలుగు కార్పోరేషన్స్ పెట్టారు. మీరు అక్కడికి వెళ్లి కాస్త నేర్చుకొని వస్తే రాష్ట్రం బాగుపడుతుంది.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

అధ్యక్షా, ఇది ఎలా వుందంటే మీరు ఏమీ చేయకపోయినా చేసినట్లు ఎలా చెప్పుకుంటున్నారో రుణ మాఫీ గురించి ఏ విధంగా చేశారో అదేమాదిరిగా వుంది.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, బడ్జెట్‌పై మొట్టమొదటి స్పీకర్‌గా నేను ప్రతిపక్ష నాయకుడిగా మాట్లాడుతుంటే టైం ఎంత సార్ అని అడుగుతున్నారు. ఇక ఎందుకు సార్ మేం మాట్లాడడం? క్లోజ్ చేసేసెయ్యండి. మీరే మాట్లాడుకొని క్లోజ్ చేసేసెయ్యండి అయిపోతుంది.

మిస్టర్ స్పీకర్: ప్రతి దానికీ టైమ్ వుంటుంది. మీకూ టైం వుంటుంది... ప్లీజ్ అబ్జర్వ్ ది టైం...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, రైతుల పరిస్థితి ఎంత దయనీయంగా వుందన్నది మీకు చెప్పాం. ఎందుకంత దయనీయంగా వుంది? ఆ రోజు ఎన్నికలప్పుడు మనం ఏం చెప్పాం? ఇవ్వాళ ఆ రైతుల గురించి ఏం చేస్తున్నామన్నది మనం ఒక్కసారి గుండెల మీద చేయి వేసుకొని ఆలోచన చేసుకోవాలి. ఎన్నికలప్పుడు మీరు చెప్పిందేమిటి?

అధ్యక్షా, ఎన్నికల సందర్భంలో మీరు తెలంగాణాకు, సీమాంధ్రకు సెపరేట్‌గా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు. ఎన్నికల మేనిఫస్టోలో మీరేం చెప్పారో ఒకసారి గుర్తు చేసుకోండి.... రైతుల రుణాల మాఫీ... డ్వాక్రా రుణాల మాఫీ... అని చెప్పారు. అంతటితో అయిపోలేదు. తరువాత ఎన్నికల కమీషన్ మిమ్మల్ని అడిగితే ఎన్నికల కమీషన్‌కు మీరు లెటర్ కూడా రాశారు. ఎన్నికల కమీషన్‌కు రాసిన లెటర్‌లో మీరేం రాశారంటే The financial implications of all these promises were taken note of. వాటికి సంబంధించిన ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ మీద పూర్తి అవగాహనతోనే మేం హామీలిచ్చామని లెటర్ రాశారు. తరువాత టీవీలలో ఏ అడ్వర్‌టైజ్‌మెంట్ చూసినా, గ్రామాలలో ఏ గోడలు చూసినా, ఏ ఫ్లెక్సీలు చూసినా కనిపించేవీ, వినిపించేవీ ఏవి అధ్యక్షా? టీవీ ఆన్ చేస్తే చాలు. బంగారం బ్యాంకులో పెట్టారా? బ్యాంకులో పెట్టిన బంగారం ఇంటికి రావాలంటే బాబు వస్తేనే వస్తుందని అడ్వర్‌టైజ్‌మెంట్లు. ఏ గోడ మీద రాతలు చూసినా కనిపించేవి బాబు వస్తేనే రైతుల రుణ మాఫీ.... ఏ అడ్వర్‌టైజ్‌మెంట్ చూసినా జాబు కావాలంటే బాబు రావాలని అడ్వర్‌టైజ్‌మెంట్లు. అంతటితో అయిపోలేదు. స్వయానా చంద్ర బాబునాయుడు గారు సంతకం పెట్టిన పాంఫ్లెట్‌ను అమ్మా చంద్రబాబు నాయుడు గారు మీకు లెటర్ రాశాడమ్మా అని వాళ్ల పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికీ పంపించారు. అలాంటి పాంఫ్లెట్ నాకు కూడా అందింది. అందులో మీరు రాసిందేమిటధ్యక్షా? దేశం బాగుండాలంటే రైతులు బాగుండాలి. అందుకే రైతుల రుణమాఫీ ఫైలుపై మొట్టమొదటి సంతకం చేస్తాను అన్నారు అది మొదటిది. ప్రతీ కుటుంబం బాగుండాలంటే అక్కచెల్లెళ్లు బాగుండాలి. అందుకోసం డ్వాక్రా సంఘాల రుణాలు పూర్తిగా రద్దు చేస్తాను అన్నారు అది రెండోది. ఇక మూడోదేమంటే జాబు కావాలంటే బాబు రావాలి అన్నారు. కాంక్షిస్తున్న తమ్ముళ్లు చెల్లెళ్లు కలలు సాకారం చేయడానికి ఇంటికొక ఉద్యోగం/ఉపాధి కల్పిస్తాం. ఉద్యోగం/ఉపాధి దొరికేంత వరకు రెండు వేల రూపాయల నిరుద్యోగ భృతి ప్రతి ఇంటికీ ఇస్తాం.....ఇలాంటివన్నీ చెబుతూ సాక్షాత్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి గారు సంతకం పెట్టారు. ప్రజలు మీ మాటలు నమ్మారు. ఓట్లు వేశారు. దాని తరువాత ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి అయిన తరువాత పార్టీ కాదు. గవర్నమెంటే రిలీజ్ చేసిన అడ్వర్‌టైజ్‌మెంట్ అధ్యక్షా ఇది... ముఖ్యమంత్రిగా జూన్, 2014లో ప్రమాణ స్వీకారం చేసినప్పుడు గవర్నమెంటు అఫీషియల్‌గా రిలీజ్ చేసిన అడ్వర్‌టైజ్‌మెంట్.... మీ అఫీషియల్ గెజిట్ ఈనాడు పేపర్లో వచ్చిందేంటంటే వ్యవసాయ రుణాలు రద్దు.... డ్వాక్రా రుణాలు రద్దు.... ఇంటికో ఉద్యోగం .... ఇవన్నీ చెప్పారు. ఇవన్నీ చెప్పిన తరువాత అధికారంలోకి వచ్చారు. ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన తరువాత

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన, స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ మీటింగ్ జరిగింది. ఇది మామూలుగా పీరియాడికల్‌గా మూడు నెలలకో, నాలుగు నెలలకోకసారి జరుగుతూ ఉంటుంది. ఎవరైతే ముఖ్యమంత్రిగా వుంటారో ఆ వ్యక్తి స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ మీటింగ్‌కు అధ్యక్షత వహిస్తారు. అలాంటి సమావేశాలకు గతంలో ముఖ్యమంత్రులుగా వున్నవాళ్లు అధ్యక్షత వహించిన వాటికి సంబంధించిన డేటాలు అన్నీ కూడా నెట్‌లో అందుబాటులో వుంటాయి. కాబట్టి ఎవరైనా సరే వాటిని డౌనలోడ్ చేసుకునే వెసులుబాటు వుంటుంది. అదే పద్ధతిలో చంద్రబాబు నాయుడు గారు అధ్యక్షత వహించిన సమావేశంలో సాక్షాత్తు సదరు బ్యాంకర్స్ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. వారిచ్చిందేమంటే 31.3.1014 నాటికి రూ.87,612కోట్లు వ్యవసాయ రుణాలున్నాయని ఇచ్చారు. అదే విధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు చెందిన రుణాలు రూ.14,204 కోట్లున్నాయని ఇచ్చారు.

...

అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు ఇచ్చిన ఆ ప్రెజెంటేషన్‌లో ఇంకా చెప్పారు. మొత్తం వ్యవసాయ రుణాలు ఏ రకంగా 31.3.2011లో రూ.48,445కోట్లు, 31.3.2012లో రూ.65,217కోట్లు, 31.3.2013లో రూ.78,916కోట్లు చివరకు 31.3.2014లో రూ.87,612 కోట్లు అని చంద్రబాబునాయుడు గారికి చెప్పారు. చంద్రబాబునాయుడు గారికి చెబుతూనే ఇంకా ఇవి కూడా చెప్పారు. Farmers are reluctant to pay. రైతులు లోన్‌లు కట్టడానికి సుముఖంగా లేరని anticipating debt waiver అని చెప్పారు. (బెల్)

MR.SPEAKER: Your time is over.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల)ః రైతుల దుస్థితి చూసి మీరు రూ.4300కోట్లు కేటాయించారు. అధ్యక్షా, బడ్జెట్ మీద ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతున్నప్పుడు you cannot interfere.

MR.SPEAKER: You don’t say that. You cannot say that the Chair cannot interfere. You have your own time...

SRI Y.S.JAGANMOHAN REDDY(PULIVENDULA): I am speaking on the subject. చంద్రబాబు నాయుడుగారు మాట్లాడినది మీరొకసారి గమనించాలి.

మిస్టర్ స్పీకర్ః మీరు సంప్రదాయాలకు వ్యతిరేకంగా మాట్లాడవద్దు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, వినడానికి ఓపికలేదు. మీరు తెలుగుదేశం పార్టీలో ఉన్నారా? స్పీకర్ చెయిర్‌లో ఉన్నారా? నాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్ః ఇప్పటికే చాలా సమయమైంది.

SRI Y.S.JAGANMOHAN REDDY(PULIVENDULA): I will speak. చంద్రబాబునాయుడుగారు మాట్లాడిన మాటలు గమనించాలి.

MR.SPEAKER: You cannot speak.

(Interruptions)

You cannot speak. మూడు రోజులపాటు డిస్కషన్ వాయిదా వేయించారు.

(Interruptions)

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ...

(వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ, శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, శ్రీ బి.ముత్యాల నాయుడు, శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ ఎస్.రామకృష్ణారెడ్డి, శ్రీ చిర్ల జగ్గిరెడ్డి, శ్రీ ఆర్.శివప్రసాదరెడ్డి, శ్రీ ఎ.చాంద్ బాషా తదితరులు పోడియంవద్దకు వచ్చి గౌరవసభాపతితో వాగ్వాదానికి దిగారు)

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి రాగానే తొలి సంతకం చేసి మాట నిలబెట్టుకున్న వ్యక్తి చంద్రబాబు నాయుడుగారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మూడు రోజులపాటు డిస్కషన్ వాయిదా వేయించారు. ఒక రోజులో మీకు ఎంత సమయం రావాలో అంత వస్తుంది. మీకు అంతకన్నా ఎక్కువ సమయం రాదు. I am sorry. మీకు కావాల్సినంత టైం ఇచ్చాను. అంతకంటే ఇవ్వడానికి ఇక్కడ లేదు.

(పోడియంవద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

అధికారపక్షం మాట్లాడాలి, భారతీయ జనతా పార్టీ మాట్లాడాలి. No discussion please.

(అంతరాయం)

I am sorry. I have to follow certain rules.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుగారు పదవి చేపట్టగానే తొలి సంతకం చేసిన తొలి ఆత్మబంధువు వారు. దానిని జగన్మోహన్‌రెడ్డిగారు తట్టుకోలేకపోతున్నారు. దేశంలో ఇప్పటికి మూడుసార్లు రైతు రుణ మాఫీ జరిగింది. ఒకటి దేవేగౌడగారు ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఒక్కొక్క రైతుకు పది వేల రూపాయల చొప్పున, తరవాత 2008లో జగన్మోహన్‌రెడ్డిగారి తండ్రి రాజశేఖరరెడ్డిగారు రుణమాఫీ చేస్తే రైతులు రుణాలు కట్టరని లేఖ రాసిన చరిత్ర రాజశేఖరరెడ్డిగారిది. అటువంటి రాజశేఖరరెడ్డిగారి కుమారుడు జగన్మోహన్‌రెడ్డిగారు రుణమాఫీ చేసి రైతన్నలకు ఆత్మబంధువైన చంద్రబాబునాయుడుగారిని విమర్శిస్తున్నారు. ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన రుణ మాఫీ ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయలేదు. ఇప్పటికే రూ.5000కోట్లు చెల్లించాం. ఇప్పుడు మరలా రూ.4300కోట్లు కేటాయించాం. ఇంకా నాలుగు విడతల వాయిదాలు చెల్లించాల్సిన అవసరముంది.

(అంతరాయం)

2008లో యూపీఏ ప్రభుత్వం దేశం మొత్తంలో రుణమాఫీ ప్రకటిస్తే ఆంధ్రప్రదేశ్‌లో కేవలం రూ.8,000 రుణమాఫీ జరిగింది. ఆ విషయం జగన్మోహన్‌రెడ్డిగారికి తెలియదా?

(వైఎస్సార్‌సీపీ సభ్యులు స్పీకర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయసాగారు)

ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వంలో రెండు సంవత్సరాలలో తొమ్మిదివేలు చెల్లించాం. ఇంకా మూడు సంవత్సరాలు చెల్లించాల్సి ఉంది.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు స్పీకర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయసాగారు)

ఈ దేశ చరిత్రలో చంద్రబాబునాయుడుగారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకొన్నారు. ఆ ఘనత తెలుగుదేశం పార్టీది, చంద్రబాబునాయుడు గారిది. దానిని వారు తట్టుకోలేకపోతున్నారు.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి సిగ్గుపడాలి సార్ అని అన్నారు)

చంద్రబాబునాయుడుగారు ఏ జిల్లాకు వెళ్లినా రైతులు వారిని తమకు దేవుడని కొలుస్తున్నారు.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు స్పీకర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయసాగారు)

(స్పీకర్ నిరంకుశ వైఖరి నశించాలి అని వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

దేశంలో మొదటిసారిగా రైతుల రుణాలు రూ.1,50,000 మాఫీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుగారిది, తెలుగుదేశం ప్రభుత్వానిది.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు స్పీకర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయసాగారు)

జగన్మోహన్‌రెడ్డిగారు ఈ ప్రభుత్వం చేసిన రుణమాఫీని తట్టుకోలేక, వారు వారి ఎన్నికల మేనిఫెస్టోలో రుణమాఫీ చేస్తామని చెప్పలేని చేతగాని ప్రతిపక్ష నాయకుడు. ఈనాడు జగన్మోహన్‌రెడ్డిలాంటి ప్రతిపక్షనాయకుడు ఈరోజు ఉన్నందుకు రైతులందరూ సిగ్గుపడుతున్నారు.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

మేనిఫెస్టోలో కూడా రైతుల రుణమాఫీ గురించి ప్రస్తావించని నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు.

(టిడిపి స్పీకర్ డౌన్ డౌన్ అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(స్పీకర్ పక్షపాత వైఖరి నశించాలి వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(స్పీకర్ డౌన్ డౌన్ అంటూ వైస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు చంద్రబాబు నాయుడుగారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెడితే అవాస్తమని ప్రజలకు తెలియజేశారు. రుణ మాఫీ చేస్తే తట్టుకోలేక చంద్రబాబునాయుడుగారు ఏ జిల్లాకు వెళ్లినా రైతులు వారిని దేవుడని కొలుస్తున్నారు. చంద్రబాబునాయుడుగారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రాష్ట్రం విడిపోయినా కూడా రుణ మాఫీ చేసి తెలుగుదేశం పార్టీ రైతులకు ఉపశమన పథకాన్ని అమలు చేస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీది, చంద్రబాబునాయుడు గారిది.

(తెలుగుదేశం స్పీకర్ డౌన్ డౌన్ అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(స్పీకర్ డౌన్ డౌన్ అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, వారు స్పీకర్ స్థానాన్ని డిక్టేట్ చేయడం మానుకోవాలి. ఎంతసేపటికీ స్పీకర్‌ను కార్నర్ చేయడమే వైకాపా లక్ష్యం. స్పీకర్‌గారిని డిక్టేట్ చేసే పద్ధతి మంచిది కాదని, వైకాపా సభ్యులను కోరుతున్నాను.

(స్పీకర్ డౌన్ డౌన్ అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(స్పీకర్ పక్షపాత వైఖరి నశించాలి అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Please go back to your seats.

(స్పీకర్ డౌన్ డౌన్ అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(స్పీకర్ పక్షపాత వైఖరి నశించాలి అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

Please go back to your seats.

(స్పీకర్ డౌన్ డౌన్ అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)
(స్పీకర్ పక్షపాత వైఖరి నశించాలి అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

శ్రీ కూన రవికుమార్‌: అధ్యక్షా, ఈ రోజు ప్రతిపక్ష నాయకుడు గారు బడ్జెట్ స్పీచ్‌లో 2014-15 ...

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

(స్పీకర్ డౌన్ డౌన్ అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(స్పీకర్ పక్షపాత వైఖరి నశించాలి అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి స్పీకర్ టేబుల్‌ను గట్టిగా బాదుతూ అంతరాయం కలిగించసాగారు)

ఈ విధంగా మాట్లాడడం తిరోగమనచర్య. ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాష్ట్ర ప్రయోజనాల కన్నా రాజకీయ ప్రయోజనాలతో మాట్లాడుతున్నారు.

(స్పీకర్ డౌన్ డౌన్ అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(స్పీకర్ పక్షపాత వైఖరి నశించాలి అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వెయ్యి కోట్ల రూపాయల అదనపు ఆదాయం తెచ్చారని చెప్పారు. అదే సందర్భంలో గత పది సంవత్సరాలలో రాజశేఖరరెడ్డిగారి దగ్గర నుంచి నిన్న కిరణ్‌కుమార్‌రెడ్డి గారి ప్రభుత్వం వరకు యథేచ్ఛగా ఎర్రచందనం *** ఎలా జరిగిందో అందుకు కారణమైన వారి గురించి గానీ, *** విధానంపైన గానీ మాట్లాడకుండా గంగిరెడ్డి అనే వ్యక్తిని పక్కనపెట్టుకొని వైకాపా నాయకులు, ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్‌రెడ్డిగారు వారితో ఫోటోలు తీసుకొని అలాంటివారికి డిసీసీ బ్యాంకు అధ్యక్షులుగా, పార్టీలో ప్రముఖులుగా పెట్టుకొని రాష్ట్రంలో ఎర్ర చందనం ఏ విధంగా *** చేశారో వారికి తెలుసు.

**MR.SPEAKER: The House is adjourned for 10 minutes.**

**(The House then adjourned at 10.08 a.m.)**

* * *

...

**(విరామనంతరం తిరిగి ఉదయం 10.57 నిమిషాలకు సభ ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

MR.SPEAKER: Legislative Affairs Minister ..

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE): Ever in the history of our Legislature, this type of incident had never took place.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి స్థానాల్లో నిలబడి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వాల్సిందిగా అభ్యర్థించసాగారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

డా.పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి (పుంగనూరు)(మైక్ లేకుండా).: సార్ కంక్లూడ్ చేయనివ్వండి.

*** Expunged as ordered by the Chair

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక శాఖా మంత్రి): అధ్యక్షా రూలింగ్ పార్టీ ప్రతిపక్షం కేకలు వేసుకోవడం సహజమే కానీ, స్పీకర్ గారిని ఉద్దేశించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం, పోడియాన్ని టపాటపా, టపాటపా కొట్టడం, ఇది దాదాపు వారం రోజుల నుండి జరుగుతోంది. ఇది ఎక్కడా ఏ సభలో కూడా జరగలేదు. మెంబర్సు, మెంబర్సు ఏదైనా కేకలు వేసుకుంటే వేసుకోవచ్చు గానీ, గౌరవ సభాపతి పోడియాన్ని పగలగొట్టడానికి ప్రయత్నం చేయడం, అదే విధంగా బడ్జెట్ మీద స్పీచ్ అనేది ఇది నాలుగవ రోజు, మొదటి మూడు రోజులు గడిచి పోయాయి. ఈరోజైనా టైమును సర్దుకొని ఏదో విధంగా కంప్లీట్ చేద్దామనే ఉద్దేశంతో ప్రతిపక్ష పార్టీలను నిన్ననే రిక్వెస్ట్ చేశాము. క్వశ్చన్స్ లేకుండా ఉన్న మూడు గంటల సమయాన్ని షేర్ చేసుకొని ఆ విధంగా బడ్జెట్ మీద స్పీచ్‌ని కంప్లీట్ చేసుకోగలిగితే రిప్లై చెప్పడానికి అవకాశం ఉంటుంది. ఇక్కడ పూర్తయిన తర్వాత కౌన్సిల్‌కి వెళ్లాలి అక్కడ కూడా రిప్లై చెప్పాలి. అలా అని పెట్టుకుంటే ప్రతిపక్ష నాయకులు గారు నా ఇష్టం వచ్చినట్లే మాట్లాడతానంటే, అది స్పీకర్ గారు పర్మిట్ చేస్తే ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ స్పీకర్ గారిని బలవంతం చేసి టైమ్ తీసుకోవాలనే ప్రయత్నం చేయడం, దాంట్లో భాగంగా అందరూ వెల్‌లోకి రావడం, వెల్‌లోకి వచ్చి ఇష్టం వచ్చినట్లు స్పీకర్ ***, స్పీకర్ డౌన్ డౌన్, పోడియాన్ని పగలగొట్టడానికి ప్రయత్నం చేయడం, స్పీకర్ గారి మీద *** చేసే ప్రయత్నం చేయడం, ఇవి ఎక్కడ కూడా చూడరాని unwarranted scenes, ఇటువంటిది ఎవరూ కూడా భరించలేరు.

(Repeated Intruptions from YSRCP Members standing in the Well.)

అధ్యక్షా, గత రెండు, మూడు రోజుల నుంచి ప్రధాన ప్రతిపక్ష సభ్యులు ఈ సభా కార్యక్రమాలకు నిరంతరంగా అంతరాయం కలిగిస్తున్నారు.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుండి అంతరాయం)

ఎటువంటి సభా కార్యక్రమాలనూ కూడా జరగనివ్వడంలేదు.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుండి అంతరాయం)

స్పీకర్ స్థానంపై కూడా గతంలో ఎప్పుడూ వినని విమర్శలు చేస్తున్నారు. అందుచేత, నేను వారి సస్పెన్షన్ నిమిత్తం మోషన్ మూవ్ చేస్తున్నాను.

…

*** Expunged as ordered by the Chair

Sri YANAMALA RAMAKRISHNUDU(MINISTER FOR FINANCE): Sir, with your permission, I beg to move:

"That under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business of the AP Legislative Assembly, the following Members, as named by the Chair, may be suspended from the service of the House for three days i.e., till 23.03.2015.

1. Shri G. Srikanth Reddy
2. Shri Chevi Reddy Bhaskar Reddy
3. Shri B Mutyala Naidu
4. Shri Kodali Srivenkateswara Rao
5. Shri CH. Jaggi Reddy
6. Shri N. Ramakrishna Reddy
7. Shri R. Siva Prasad Reddy
8. Shri A. Chand Basha

ఈ సభ్యులను మూడు రోజులు పాటు సభ నుంచి సస్పెండ్ చేయవల్సిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER: Motion Moved.

ఈ సందర్భంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, భూమా నాగిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, కొడాలి వెంకటేశ్వరరావు, ఎన్.అమర్‌నాథ్ రెడ్డి, శ్రీమతి ఆర్.కె.రోజా, శ్రీమతి గౌరు చరితారెడ్డి, శ్రీమతి ఉప్పులేటి కల్పన సర్వశ్రీ కె.సర్వేశ్వరరావు, కె.నారాయణ స్వామి, జ్యోతుల నెహ్రూ తదితరులు వారి స్థానాల్లో నుంచి పోడియం దగ్గరకు చేరి *** అంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: ఇది నాకు చాలా బాధకరం. కానీ, మోషన్ మూవ్ చేయక తప్పడం లేదు.

*** Expunged as ordered by the Chair

Now, the question is:

"That under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business of AP Legislative Assembly, the following Members, as named by the Chair may be suspended from the service of the House for three days i.e., till 23.03.2015.

1. Shri G. Srikanth Reddy,
2. Shri Chevi Reddy Bhaskar Reddy,
3. Shri B Mutyala Naidu
4. Shri Kodali Srivenkateswara Rao,
5. Shri CH. Jaggi Reddy
6. N. Ramakrishna Reddy
7. Shri R. Siva Prasad Reddy
8. Shri A. Chand Basha

(Pause)

The motion was adopted and the Members named by the Chair were suspended from the Service of the House for three days i.e., till 23.03.2015.

(ఆ సందర్భంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, భూమా నాగిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, కొడాలి వెంకటేశ్వరరావు, ఎస్.అమర్‌నాథ్ రెడ్డి, శ్రీమతి ఆర్.కె.రోజా, శ్రీమతి గౌరు చరితారెడ్డి, శ్రీమతి ఉప్పులేటి కల్పన సర్వశ్రీ కె.సర్వేశ్వరరావు, కె.నారాయణ స్వామి, జ్యోతుల నెహ్రూ తదితరులు వారి స్థానాల్లో నుంచి పోడియం దగ్గరకు చేరి *** అంటూ నినాదాలు చేయసాగారు)

MR SPEAKER: Please leave the House. I request the suspended Members to leave the House. సభ్యులు సభను విడిచి వెళ్లాలి.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి): ప్రజాస్వామ్యాన్ని చేస్తున్నారు సార్.

*** Expunged as ordered by the Chair

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే సభకు అంతరాయం, నినాదాల కొనసాగింపు)

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ భూమా నాగిరెడ్డి, ఎస్. అమర్‌నాథ్ రెడ్డి తదితరులు గౌరవ స్పీకర్ స్థానం వద్దకు చేరి "మా పార్టీ సభ్యులనందరిని సస్పెండ్ చేయండి" అని చెప్పారు)

శ్రీమతి ఆర్.కె.రోజా(నగరి): స్పీకర్ డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేస్తూ పోడియం వద్ద నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు.

(స్పీకర్ గారి ఏకపక్ష వైఖరి నశించాలి, స్పీకర్ డౌన్ డౌన్ అంటూ పోడియం వద్ద నిల్చొని ప్రతిపక్షపార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు - సభకు అంతరాయం)

*** అంటూ నినాదాలు పోడియం వద్ద నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత కొనసాగింపు, సభకు అంతరాయం)

(నినాదాల కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: సస్పెండైన సభ్యులు బయటకు వెళ్లాలి. సభా సమయాన్ని వృథా చేయడం సబబు కాదు.

("స్పీకర్ ఏకపక్ష వైఖరి నశించాలి, స్పీకర్ గోబ్యాక్, స్పీకర్ డౌన్ డౌన్, *** అంటూ ప్రతిపక్షపార్టీ సభ్యులచేత పోడియం వద్ద నుంచినినాదాల కొనసాగింపు)

MR SPEAKER: Suspended Members are requested to leave the House. Please leave the House.

శ్రీ జి.శ్రీకాంత్ రెడి(రాయచోటి): సభ్యుల హక్కులను కాలరాస్తున్నారు సార్.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి(చంద్రగిరి): మా సభ్యులందరిని సస్పెండ్ చేయండి. మీ ఇష్టమొచ్చినట్టుగా సభలో మాట్లాడుకోండి.

శ్రీమతి ఆర్.కె.రోజా (నగరి): శాసనసభలో చర్చ కాకుండా మీ ఎన్.టి.ఆర్. భవన్‌లో సమావేశాన్ని పెట్టుకోండి.

--- 

*** Expunged as ordered by the Chair

(స్పీకర్ గారి ఏకపక్ష వైఖరి నశించాలి అంటూ శ్రీమతి ఆర్.కె.రోజా పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేయసాగారు)

MR SPEAKER: Jagan Mohan Reddy garu, please advise your suspended Members to leave the House.

I appeal the suspended Members to leave the House.

(నినాదాల కొనసాగింపు - సభకు అంతరాయం)

శ్రీ భూమా నాగిరెడ్డి(నంద్యాల): స్పీకర్ సార్, చాలా అన్యాయం సార్. కావాలంటే మమ్మల్నందరిని సస్పెండ్ చేయండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వద్ద నిల్చొని నినాదాలు కొనసాగిస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

MR SPEAKER: Rest of the Members, please go back to your seats. Suspended Members, please leave the House.

(Interruptions continued)

Please leave the House. Suspended Members, please leave the House.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ కె.సర్వేశ్వరరావు "స్పీకర్ గారి ఏకపక్ష వైఖరి నశించాలి" "స్పీకర్ డౌన్, డౌన్" *** అంటూ నినాదాలు చేయసాగారు)

Suspended Members, please leave the House. Rest of the Members, please go back to your seats.

శ్రీ భూమా నాగిరెడ్డి(నంద్యాల): అందరిని సస్పెండ్ చేయండి. మిగితా సభ్యులు కూడా సభలో ఎందుకు?

MR SPEAKER: Suspended Members, please leave the House. Rest of the Members are requested to go back to your seats.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి): ప్రతిపక్షనాయకుడికి మైక్ ఇవ్వండి సార్. మా హక్కులను మీరే కాలరాస్తే ఎట్లా సార్? మా హక్కులను మీరే పరిరక్షించాలి సార్.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత నినాదాల కొనసాగింపు)

MR SPEAKER: I appeal the suspended Members, please leave the House.

శ్రీమతి ఆర్.కె.రోజా(నగరి): మీరు న్యాయం చేయాలి సార్. స్పీకర్‌గా మీరు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు.

MR SPEAKER: Please go back to your seats.

SRI G.SRIKANTH REDDY(RAYACHOTI): Speaker Sir, Please give me mike.......

MR SPEAKER: No, Please ask your Members, to leave the House first.

శ్రీమతి ఆర్.కె.రోజా(నగరి): సార్, ఎన్.టి.ఆర్. భవన్‌లో మీటింగ్ పెట్టుకోవచ్చు కదా! అసెంబ్లీ ఎందుకు సార్?

MR SPEAKER: I asked the Leader of the Opposition to advise their Members to leave the House.

(నినాదాల కొనసాగింపు)

(ఆ సందర్భంలో సభలోకి మార్షల్స్ వచ్చారు)

I appeal the suspended Members, to leave the House.

Marshals, please take away the suspended Members from the House.

(ఆ సందర్భంగా మార్షల్స్‌కు సస్పెండ్ అయిన ప్రతిపక్షపార్టీ సభ్యులకు మధ్య తోపులాట జరిగింది)

...

( ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులందరూ మమ్మల్నీ అందరిని సస్పెండ్ చేయండి సార్ అంటూ పోడియం ముందుకు రాసాగారు. ఇది అన్యాయం, ఇది అన్యాయం అంటూ పోడియం చుట్టుముట్టారు. సభ్యులు శ్రీ పి.అనీల్‌కుమార్ సస్పెండ్ చేస్తే అధికారపక్షంలో ఉన్న కొందరితోపాటు మమ్మల్నిందరినీ సస్పెండ్ చేయండి సార్ అన్నారు. పోడియం ముందున్న సభ్యుల్లో సభ్యులు శ్రీమతి జి.ఈశ్వరి ఇది చాలా దారుణం సార్ అన్నారు.)

MR.SPEAKER: Please go back your seats. దయచేసి కూర్చోండి.

(సభ్యులు శ్రీమతి ఆర్‌కె.రోజా స్పీకర్ డౌన్ డౌన్ అన్నారు. స్పీకర్‌గారి పక్షపాత వైఖరీ నశించాలని శ్రీ కె.సర్వేశ్వరరావు అన్నారు.)

మిస్టర్ స్పీకర్ : దయచేసి సస్పెండ్ అయిన సభ్యులు సభను విడిచి వెళ్లాలి. I request the suspended Members to leave the house. Rest of the Members may please be seated.

(మీరు దొంగలెక్కలు రాసుకోవచ్చని మమ్మల్ని సభనుండి సస్పెండ్ చేస్తున్నారు అని శ్రీ పి.అనీల్‌కుమార్ అన్నారు. " స్పీకర్ డౌన్ డౌన్" అన్నారు. " స్పీకర్ డౌన్ డౌన్ స్పీకర్ డౌన్ డౌన్ " అంటూ నినాదాలు చేయసాగారు. సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి సార్ మా హక్కులు మీరు కాపాడుతారు అధ్యక్షా అన్నారు.

Suspended Members please leave the House. Rest of the Members please be seated

( శ్రీమతి ఆర్‌కె.రోజా వాళ్లు చెబితే మీరు సస్పెండ్ చేస్తారా అధ్యక్షా అన్నారు. " స్పీకర్‌గారి నిస్పక్షపాత వైఖరీ నశించాలి, స్పీకర్‌గారి నిస్పక్షపాత వైఖరీ నశించాలి" అంటూ నినాదాలు చేయసాగారు. శ్రీమతి ఆర్‌కె.రోజా ఎన్‌టీఆర్ భవన్‌లో మీటింగ్ పెట్టుకోండి, అసెంబ్లీలో ఎందుకు అన్నారు. ఆ సమయంలో ఎన్‌టీఆర్ భవన్ కాదు అది ప్రస్తుతం బాబుభవన్‌గా ఉందని వారిలో కొందరు సభ్యులు అన్నారు. )

Marshals, please take away the suspended Members from the House.

( మార్షల్స్ రాకను గమనించిన పోడియం ముందున్న సభ్యులు షేం షేం షేం.. అంటూ ఏక కంఠంతో అందరు సభ్యులు నినాదాలు చేయసాగారు. " స్పీకర్ డౌన్ డౌన్ అన్నారు" )

(ఈ సందర్భంలో చీఫ్ మార్షల్స్ మరియు ఇతర మార్షల్స్ పోడియం ముందుకు రాసాగారు. పోడియం ముందున్న సభ్యులు శ్రీమతి వి.కళావతి షేం షేం షేం.. ఇంతమంది అవసరమా? షేం.. షేం.. అన్నారు. భయంకర వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. " స్పీకర్ డౌన్ డౌన్ " అన్నారు. " మార్షల్స్ గోబ్యాక్, మార్షల్స్ గోబ్యాక్" అంటూ నినాదాలు చేయసాగారు. )

( శ్రీమతి ఆర్‌కె.రోజా "స్పీకర్ డౌన్ డౌన్, స్పీకర్ గారి ఏక పక్షపాతవైఖరి నశించాలి". అన్నారు. శ్రీమతి ఆర్‌కె.రోజా " స్పీకర్ గారి ప్రభుత్వం డౌన్ డౌన్ అన్నారు" శ్రీమతి ఆర్‌కె.రోజా " " *** ప్రభుత్వం నశించాలి" అన్నారు. సభ్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడి, శ్రీ పి.రామకృష్ణారెడ్డి గారిని మార్షల్ పైకి ఎత్తుకొని సభ వెలుపలికి తీసుకెళ్లారు. శ్రీమతి ఆర్‌కె.రోజా మరియు వారి ఇతర సభ్యులు " స్పీకర్‌గారి ప్రభుత్వం డౌన్ డౌన్ అన్నారు" మైకు ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు. శ్రీమతి ఆర్‌కె.రోజా *** నశించాలి" అన్నారు. " స్పీకర్ ఏకపక్ష వైఖరి నశించాలి స్పీకర్ ఏకపక్ష వైఖరి నశించాలి " అన్నారు. *** డౌన్ డౌన్ " అన్నారు. )

MR. SPEAKER : Suspended Members may please leave the House. Rest of the Members please be seated. I appeal to the suspended Members to please cooperate and leave the House.

(మాట్లాడే అవకాశం ఇవ్వాలి అని సభాపతి గారిని కోరారు. సభ్యులు శ్రీ కె. శ్రీధర్‌రెడ్డి ఇది మీ రాజ్యం అన్నారు. స్పీకర్ నిరంకుశ వైఖరి నశించాలి అన్నారు. )

(ఈసందర్భంలో శ్రీమతి జి.ఈశ్వరి పట్టిసీమ *** మా హక్కులను మేము కాపాడుకుంటాం అన్నారు. పోడియం ముందున్న సభ్యులందరూ, *** అన్నారు.)

MR. SPEAKER: Please go back to your seats. Leader of the Opposition ask your suspended Members to leave the House.

('*** అన్నారు' సభ్యులు శ్రీ కె. శ్రీధర్‌రెడ్డి ' ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం' 'దొంగలరాజ్యం, దొంగలరాజ్యం, దొంగలరాజ్యం' 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దొంగలరాజ్యం'. 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం, దోపిడి రాజ్యం' అంటూ గట్టిగా నినాదాలు వినిపించారు. 'ఇదేమిరాజ్యం, ఇదేమి రాజ్యం' 'పోలీసు రాజ్యం, పోలీసు రాజ్యం' *** రాజ్యం, *** రాజ్యం అంటూ నినాదాలు కొనసాగించారు. ' స్పీకర్ నిరంకుశ వైఖరి నశించాలి, స్పీకర్ నిరంకుశ వైఖరి నశించాలి' అన్నారు. *** సభ్యులును సస్పెండ్ చేయలేదు అన్నారు. నినాదాలు కొనసాగింపు.)

MR. SPEAKER: Please go back...... దయచేసి కూర్చోండి.

...

*** Expunged as ordered by the Chair

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ నిరంకుశ వైఖరి నశించాలని, ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, రౌడీ రాజ్యం, అసెంబ్లీలో ***రాజకీయాల అని, స్పీకర్ డౌన్ డౌన్ అని, మార్షల్స్ గో బ్యాక్ అని, స్పీకర్ స్థానంలో *** అని, నినాదాలు చేశారు)

(సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరిగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః బుచ్చయ్య చౌదరిగారు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, బాధ్యత కలిగిన ప్రతిపక్షం, సభలో సమస్యలను లేవనెత్తవచ్చు, సభలో ప్రభుత్వ వైఫల్యాలు ఉంటే చర్చించవచ్చు, కానీ గౌరవ స్థానంలో ఉన్న మీమీద నిందారోపణలను చేయడం చాలా దురదృష్టకరం. ఈరోజు సభలో జరిగిన సంఘటన ప్రజాస్వామ్య చరిత్రలో, చట్ట సభలలో చాలా దురదృష్టకరం. ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడు తన బాధ్యతను విస్మరించి, సభలో ఏవిధంగా నడుచుకుంటున్నారో ప్రజలు ఇవాళ గమనించవలసిన అవసరం ఉంది. వాళ్ల ఇష్టారాజ్యంగా సభను చేతులలోకి తీసుకోవాలని, స్పీకర్‌గారి మీద నిందలు వేయటం చాలా దురదృష్టకరం.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, మిమ్మల్ని *** అన్న సభ్యులు శ్రీమతి రోజాగారిని కూడా కనీసం ఒక సంవత్సరంపాటు బహిష్కరిస్తే ఈ సభ బాగుపడుతుంది. ఇలాంటి పనికి రాని నాయకురాలు.. ఇలాంటి పనికి రాని నాయకురాలు ఈ సభలోకి రావడం వలన, ఈ సభ గౌరవానికే భంగం కలుగుతుంది. కనీసం మహిళ అని కూడా ఆమెను మేం గౌరవించలేకపోతున్నాం. మహిళలను గౌరవించే సంస్కృతి లేని ఇటువంటి వాళ్లు మహిళా సంస్కృతికే భిన్నంగా ఉంటున్నారు. వాళ్ల భాష, వాళ్ల పదజాలం చాలా దుర్మార్గం.

మిస్టర్ స్పీకర్ః (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దయచేసి కూర్చోండి.

శ్రీ గోరెంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, మీమీద వ్యక్తిగత ఆరోపణలు చేయడం, నిష్పక్షపాతంగా సభను నడుపుతున్న మీమీద నిందారోపణలు చేయడం,

*** Expunged as ordered by the Chair

***రాజకీయాలకే కేంద్రబిందువుగా ఉన్న శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారికే తగినది గానీ ఎవరికీ తగదు. మేం చరిత్రను చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. మీరు వ్యక్తిగత ఆరోపణలు చేస్తే, మేము కూడా వ్యక్తిగత ఆరోపణలు చేస్తాం. మీరు సఖ్యంగా మాట్లాడితే మేము కూడా సఖ్యంగా మాట్లాడతాం. సమస్యల మీద చర్చిద్దాం. ప్రభుత్వం తప్పులు చేస్తే మీరు ఎత్తి చూపండి. వాటిని సరి చేయటానికి గాని, లోపాలను సవరించుకోటానికి గాని మేం కూడా సిద్ధంగా ఉన్నాం. అంతేగాని అవాస్తవాలతో, మీ ఇష్టారాజ్యంగా మాట్లాడదామని, ప్రభుత్వాన్ని అపఖ్యాతిపాలు చేద్దామని, వ్యక్తిగత ఆరోపణలు చేయడం గాని, స్పీకర్‌గారి మీదకి దండయాత్ర చేయడం గాని క్షమించరాని నేరం. మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) పోడియం మీద కొట్టడం గాని, మైకులు ఇరగ్గొటడం గాని, ఆఖరికి సెక్రటరీగారి మైకులు కూడా పెట్టుకొని మాట్లాడటంగాని, మీరు చూస్తున్నారు. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీది ఏ సంప్రదాయమని అడుగుతున్నాను. మీరు ఏం నేర్చుకుని వచ్చారు?

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు తమ తమ సీట్లల్లోకి వెళ్లి, తమ నాయకుడికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

MR. SPEAKER: Please wait.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్)ః ః 32 సంవత్సరాలుగా ఈ సభను మేము చూస్తున్నాము. ఈ సభలో ఈ విధానం ఎక్కడా కూడా జరగని విధానం. ఇది క్షమించరాని నేరం. తక్షణం వారు తగినవిధంగా క్షమాపణ చెప్పి తీరాలి. స్పీకర్ గారికి క్షమాపణ చెప్పేవరకు కూడా వాళ్లని అనుమతించవద్దని కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు తమ నాయకుడికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్ః (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దయచేసి కూర్చోండి. మీకు కూడా అవకాశం ఇస్తాను.

(సభ్యులు శ్రీ వై.శ్రీనివాసరావుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః శ్రీనివాసరావుగారు.

శ్రీ వై. శ్రీనివాసరావు(గురజాల)ః అధ్యక్షా, అన్నం ఉడికిందా లేదా అన్నది ఒక్క మెతుకును పట్టుకుంటే తెలుస్తుంది. శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలో వైఎస్సార్

*** Expunged as ordered by the Chair

కాంగ్రెస్‌పార్టీ సభ్యులు ఇంత సభ్యతగా ఉంటారని అనుకోలేదు. స్పీకర్ స్థానాన్ని ఉద్దేశించి అసభ్యకరంగా మాట్లాడటం, పోడియాన్ని చుట్టుముట్టడం, పోడియం మీద కొట్టడం, స్పీకర్‌నుద్దేశించి అసభ్యకరమైన పదజాలం వాడటం అన్నది ఈ సభ్యుల సభ్యతకు నిదర్శనం. వీళ్లు ఎమ్మెల్యాలా?.. ***సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు. *** అని మాట్లాడుతున్నారు. ఎవరు *** 400 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, పరిటాల రవీంద్రతో సహా *** వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి *** మేం *** కాదు. 400 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, పరిటాల రవీంద్రతో సహా చంపించిన ఈ రాష్ట్రంలో *** శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి. (గౌరవ సభాపతినుద్దేశించి) ఈరోజు 33 సంవత్సరాల రాజకీయం జీవితం మీది. మీరు ఎన్నో మంత్రి పదవులు చేపట్టారు. ఒక ఉన్నతమైన డాక్టరుగా మీరు సమాజంలో ఉండి, స్పీకర్ ఛైర్‌లో కూర్చుని ఉంటే, మిమ్మల్ని పట్టుకుని, సంస్కారహీనులుగా మాట్లాడుతున్న మొత్తం ప్రతిపక్ష సభ్యులను సభలోంచి పంపించి సభను నడపాలని కోరుతున్నాను.

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, నిజంగా ఇవాళ సభలో నా స్పీచ్ చివరి 5 నిమిషాలలో నేను ఏమి మాట్లాడనన్నది.. ఆ 5 నిమిషాల స్పీచ్‌ను మాత్రమే.. మిగతా స్పీచ్ అంతా మీడియాకు చూపించే సమయం మీకు ఉన్నా, లేకపోయినా నేను మాట్లాడిన చివరి 5 నిమిషాలు కనీసం మీడియాకు చూపిస్తే, మరీ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి చెందిన మీడియా ఛానెళ్లు అయిన ఈనాడు, ఆంధ్రజ్యోతి, టివి9 అయినాసరే అభ్యంతరం లేదని చెబుతున్నాను. కనీసం చివరి 5 నిమిషాలైనా మీడియాకు చూపిస్తే, ఆ 5 నిమిషాలలో నేను మాట్లాడిన ఆ మాటల్లో ఎక్కడ చూసినా బడ్జెట్‌కు సంబంధించి, వాస్తవిక పరిస్థితులకు సంబంధించి రాష్ట్రంలో రైతు పడుతున్న దుస్థితికి సంబంధించిన మాటలే ఆ 5 నిమిషాలలో కనిపిస్తాయి.

...

కానీ, నేను మాట్లాడిన ఆ మాటలు మాట్లాడకూడదు... మీరు మాట్లాడకూడదు అని చెప్పి చట్టం పాస్ చేసిన స్పీకర్‌ను బహుశా నేనెప్పుడూ చూడను కూడా చూడలేదు.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ... ప్లీజ్...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః ఫలానా రకంగా మాట్లాడాలి... (మైకు కట్ చేయబడింది)

*** Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్‌: జగన్మోహన్ రెడ్డి గారూ... ప్లీజ్

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడుకి 'మైకు కూడా ఇవ్వరు' అని శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. )

జగన్మోహన్ రెడ్డి గారూ... ప్లీజ్, మీరు మాట్లాడుదురు గానీ....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా) ప్రధాన ప్రతిపక్ష నాయకుడు 'మైకు కూడా కట్ చేశారు.

మిస్టర్ స్పీకర్‌: ప్లీజ్, మీరు మాట్లాడవచ్చు...

(శ్రీ జ్యోతుల నెహ్రూ 'మేము ఏమి మాట్లాడాలో కూడా మీరే డిసైడ్ చేస్తే ఎలాగ' అని అన్నారు.)

నెహ్రూ గారు... ప్లీజ్ దయచేసి కూర్చోండి...

(శ్రీ జ్యోతుల నెహ్రూ 'అన్‌పార్లమెంటరీగా ఏమైనా మాట్లాడితే అప్పుడు చెప్పండి' అన్నారు.)

నో.. నో.. అన్‌పార్లమెంటరీ కాదు, ఎనాక్ట్ మీరు చేసింది.

(శ్రీ జ్యోతుల నెహ్రూ 'మేము ఏమి మాట్లాడాలో మీరే చెప్పడం కాదు' అన్నారు. )

(అధికార పక్షం నుండి 'స్పీకర్ గారు చెప్పేది వినవా' అని వినిపించింది.)

ప్లీజ్... నేను చెప్తాను వినండి. నాకూ...

(శ్రీ జ్యోతుల నెహ్రూ 'మా నాయకుడికి మైకు ఇవ్వండి సార్' అన్నారు.)

(అధికార పక్షం నుండి 'ఆయనకు ఏమైనా సంస్కారం ఉందా' అని వినిపిపించింది.)

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు 'అధ్యక్షా, మైకు ఇవ్వండి' అన్నారు. )

ఓ.కే. జగన్మోహన్ రెడ్డి గారూ.. మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఈరకంగా రైతులకు సంబంధించిన మాటలు, రైతులు పడుతున్నటువంటి దుస్థితి గురించి వినడానికి కూడా ప్రభుత్వానికి ఓపిక లేదు. ప్రభుత్వం దగ్గరి నుండి స్పీకర్ గారికి మెసేజ్ వస్తుంది. స్పీకర్ గారు ఏకంగా ఏరోజు ఎప్పుడూ చూడని విధంగా..., నేనైతే నిజంగా చెబుతూ ఉన్నా... ఎన్నెన్నో అసెంబ్లీలు చూశా... (అధికార పక్షం వైపు నుంచి 'ఓ...' అన్న మాటలు వ్యంగ్యంగా వినిపించాయి.) అధికార పక్షం నుండి 'ఎప్పుడైనా, ఎక్కడైనా జరిగిందా?' అన్న మాటలు వినిపించాయి.) కానీ, ఫలానాది మాట్లాడకూడదు, మీరు ఈమాదిరిగా మట్లాడకూడదు, రైతులకు సంబంధించిన టాపిక్ మీరు మాట్లాడకూడదు అని చెప్పి, చట్టం పాస్ చేసిన ఏకైక స్పీకర్‌ని ఇవాళ నేను అసెంబ్లీలో చూస్తూ ఉన్నాను. (మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాల్లో లేచి నిలబడిన తమ అభ్యంతరాన్ని తెలియజేశారు)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, ప్లీజ్, మీరు దయచేసి కూర్చోండి.

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు 'అధ్యక్షా, మళ్ళీ మైకు కట్ చేశారు? ఏంటి అధ్యక్షా ఇది?')

(ప్రతిపక్ష సభ్యులు 'ఇబ్బంది కలిగించిన అంశం ఉంటే, మేము మాట్లాడిన తరువాత చెప్పండి' అన్నారు.)

with all due respects and regards to you, as Leader of Opposition, I would request you; please do not miss the facts. ఎందుకంటే, నేను ఒక పార్టీ వాడి నైనా, ఈ కుర్చీలో కూర్చున్నప్పుడు, ఈ సభకు సంబంధించిన ప్రతిష్ఠను నిలబెట్టడంలో నా వంతు బాధ్యతను పూర్తిగా నెరవేర్చాలన్నది నా కోరిక. (వారి వారి స్థానాల్లో నిలబడి ఉన్న ప్రతి పక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

మీరు నాలుగు రోజులు బడ్జెట్ మీద డిస్కషన్ పెట్టుకున్నారు. గడిచిన మూడు రోజులు ఏ కారణాలవలన వాయిదా పడిందో, ఏ కారణాలవలన బడ్జెట్‌పైన డిస్కషన్ జరగలేదో కూడా మీకు తెలుసు. మిగిలింది ఒక్క రోజు, ఈ ఒక్క రోజులో పూర్తిగా బడ్జెట్ పైన డిస్కషన్ చేయాలి.

(వారి వారి స్థానాల్లో నిలబడి ఉన్న ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

కాబట్టి, ప్రతిపక్షానికీ, ట్రెజరీ బెంచెస్‌కూ సమానమైన సమయమివ్వాలని నేను అనుకున్నాను. అందుకనే, మీకు 60 నిమిషాల సమయమిచ్చాం.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

ట్రెజరీ బెంచెస్‌కూ వంద నిమిషాల సమయమిచ్చాం.

(అధికారపక్ష సభ్యులు 'మీ సభ్యులకు సభ్యత ఏమైనా తెలుసా?' అని ప్రతిపక్షసభ్యులనుద్దేశించి అన్నారు.)

ప్లీజ్.... ఓర్పుండాలి.. కొంచెమైనా ఓర్పుండాలి మీకు.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గౌరవ సభాపతికి నమస్కారం తెలియజేసి, సభ నుండి నిష్క్రమించారు. వారి నాయకుడిని అనుసరిస్తూ మిగిలిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులందరూ కూడా సభ నుండి నిష్క్రమించారు.)

(ప్రధాన సచేతక్ కోరిక మేరకు వారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం) : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, స్పీకర్ గారు ఎంతసేపూ మాట్లాడించలేదు..., మాట్లాడించలేదు అని చెప్తున్నారు తప్ప, ఆయన నా ఇష్టమొచ్చింది నేను మాట్లాడతాను అన్న సందర్భంలో మాత్రమే, మీరు అలా మాట్లాడడానికి వీలు లేదు అని చెప్పారు తప్ప, ఆయన ఏదంటే అది, ఏదిపడితే అది మాట్లాడడానికి .. ఇది శాసనసభ సర్. ఇక్కడ కొన్ని నియమాలుంటాయి, నిబంధనలుంటాయి. ఇవన్నీ మర్చిపోయి, ఇదేదో నా లోటస్‌పాండ్, నా ఇష్టమొచ్చినట్లు నేను మాట్లాడుతా, నా వైఎస్సార్‌సీఎల్‌పీలో మాట్లాడినట్లు మాట్లాడుతా ఈ శాసనసభలో అంటే, అది సాధ్యం కాదు. ఎందుకంటే, నేను చూస్తూ ఉన్నాను... ఏదైనా ఒక నిర్మాణాత్మకమైన సలహానో, సూచననో ఈ ప్రభుత్వానికి ఇస్తాడేమో, ఈ రాష్ట్ర ప్రయోజనాల గురించి ప్రతిపక్ష నాయకుడు మాట్లాడతాడేమో అని చూస్తే, ఏమీ మట్లాడలేదు.

మొట్టమొదటి సారిగా ఈ సభలోకి వచ్చి, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో ఏమి మాట్లాడాడో, అవే పుస్తకాలు, మా మేనిఫెస్టో, అవే కరపత్రాలు తీసుకువచ్చి, మళ్ళీ చెప్పిందే చెప్తూ సభ సమయాన్ని వృథా చేస్తూ, ప్రజలకు ఒక తప్పుడు సమాచారాన్ని పంపించడానికి ప్రతిపక్ష నాయకుడు ప్రయత్నాలు చేస్తున్నాడు తప్ప, నిజాలు మాట్లాడడానికి గానీ, ప్రజా సమస్యలు చర్చించడానికి గానీ, నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు గానీ ఏ మాత్రం ప్రయత్నం చేయలేదు. ఈరోజు తమరు చెప్పారు. గంటసేపు వాళ్ళకి ఇచ్చారు. వంద నిమిషాలు టి.డి.పి.కి ఇచ్చారు. ఒకరోజులో ముగించాలి. మీరు టైము కూడా గుర్తుచేస్తున్నారు.

సమయం ఇంకా కావాలంటే, అడిగి ఇప్పించుకోవాలి గానీ, ఏకంగా స్పీకర్ గారి మీదకు దాడికి వచ్చి, వేలు చూపించి, స్పీకర్ గారిని భయంకరంగా, అసలు మనం మాట్లాడలేని భాషలో వాళ్ళు స్పీకర్ గారి మీద వ్యాఖ్యలు చేయడమనేది చాలా ***ప్రజాస్వామ్యంలోని అనేక సభల్లో పలు సభ్యుల్ని సస్పెండ్ చేసినప్పుడు, వారు గౌరవంగా నిష్క్రమించిన సందర్భాలు మనం చూశాము. కానీ, వీళ్ళు అలా నిష్క్రమించకుండా, సభ సాంప్రదాయలు పాటించకుండా, వారి నాయకుడి డైరెక్షన్‌లో, స్పీకర్ గారి మీద, స్పీకర్ వ్యక్తిగత దూషణలకు దిగడం చాలా బాధాకరం. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తూ ఉన్నాము. ఇది మంచి పద్ధతి కాదు. మంచి సాంప్రదాయం కాదు. ఇలాంటి వాటివల్ల సభ గౌరవం పెరగదు. చాలా ఉద్దండులైన, మహాత్ములైన ఎంతోమంది నిర్మాణాత్మకమైనటువంటి చర్చల ద్వారా, రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడడం ద్వారా శాసన సభ హుందాతనాన్ని పెంచారు. అలా కాకుండా, ఈరోజు శాసనసభ గౌరవాన్ని పూర్తిగా దిగజార్చే విధంగా ప్రతిపక్ష పాత్ర ఉంది. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన్ రెడ్డి పనికి రాడు, పనికి రాడు, పనికి రాడు అనేదాన్ని మాటిమాటికీ ఆయన నిరూపించుకుంటూ ఉన్నాడు. ఇది సరైన విధానం కాదు. వీళ్ళ బుద్ధి మారకపోతే, వీళ్ళ ఆలోచన మారకపోతే, వచ్చే సీజన్‌లో వాళ్ళకు ప్రతిపక్ష హోదా కూడా రాదు. మూడు దశాబ్దాలుగా చట్టసభల్లో అనుభవముండి, వివిధ హోదాల్లో పనిచేసి, ఈ రాష్ట్ర భవిష్యత్తు గురించి ఎన్నో ఆలోచనలు చేసి, ఎన్నో ఉద్యమాల్లో పోరాటాల్లో ముందుండిన మీమీద వాళ్ళు అనుచిత వ్యాఖ్యలు చేయడమనేది మమ్మల్నందర్నీ చాలా బాధకు గురి చేసింది. నిజంగా చాలా బాధ పడుతూ ఉన్నాం. ఒక సీనియర్ నాయకుడి మీద మాట్లాడాల్సిన మాటలు కాదు. వ్యాఖ్యలు కాదు అవి. వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రతిపక్ష పాత్ర ఎలా ఉంది. వాళ్ళ బిహేవియర్ ఎలా ఉంది. ఇంటా, బయటా, చట్టసభల్లో ఏం మాట్లాడుతున్నారు, ఎలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు, ఎంత *** విప్పుతున్నారో, మనం కళ్ళారా చూస్తున్నాం. చెవులారా వింటున్నాం. ఇలాంటి చెడు సంప్రదాయానికి ఫుల్‌స్టాప్ పెట్టవలసిన సమయమాసన్నమయింది. దీనిగురించి సీరియస్‌గా ఆలోచన చేయమని మిమ్మల్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: డెప్యూటీ చీఫ్ మినిస్టర్ గారూ.

శ్రీ కే.ఈ.కృష్ణమూర్తి (పత్తికొండ) : అధ్యక్షా, స్పీకర్ పైన అనేక దుర్భాషలు మాట్లాడుతూ, స్పీకర్ అంటే ఏదో ఆకాశం కింద ఉన్నట్లు వారి ఇష్టమొచ్చిన రీతిన మాట్లాడుతున్నారు. స్పీకర్‌పైన దుర్భాషలాడిన వారు ఈ శాసనసభలో ఉండడానికి కూడా అనర్హులని నేను భావిస్తున్నాను. ఈరోజు మీరు సరైన నిర్ణయం తీసుకున్నారు. మీ నిర్ణయానికి ప్రజలు ఆమోదం తెలుపుతారని కూడా నేను ఊహిస్తున్నాను. ప్రతిపక్ష నాయకుడు మాటిమాటికీ రైతులు, రైతులు, రైతులు అని చెప్తున్నారు. ఈ రైతులను దోచి, దోపిడీకి గురిచేసిన వారెవరంటే వాళ్ళ నాయన.

*** Expunged as ordered by the Chair

ఎస్.ఈ.జెడ్.ల పేరుతో పేదల చాటున ఎంత భూమిని తీసుకున్నాడో, దాన్ని వారసత్వం పొందాలి, దాన్ని వాడుకోవాలి అన్న ఉద్దేశంతో ఈరోజు ఇటువంటి అల్లరి చేస్తున్నాడు.

ఆరోజు బి.ఎ.సి.మీటింగ్‌లోనే చూశాం. నేను ఈసారి అల్లరి చేస్తాను, సభను జరగనివ్వను, ఎట్టి పరిస్థితుల్లోనూ సభను జరుగనివ్వను.. అని మీ ఎదుటనే మాట్లాడితే, అసలు ఆరోజునే మనం నిజంగా... వారికి సరైన బుద్ధి రావాలని భగవంతుడిని కోరుకుంటున్నాను. ఇంత కంటే ఆ పిల్లవాడికి నేనేమి చెప్పదలచుకోలేదు. ఎందుకంటే మాకు రాయలసీమలో ఏమైనా మేలు జరిగిందంటే, ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగింది. ఇంకా ఎక్కడా జరగలేదని చెప్తున్నాను. రాయలసీమ అన్యాయమైపోయిందన్న ఉద్దేశంతో, ఆరోజున మన ఎన్టీరామారావు గారు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తరువాత రాయలసీమకు కావలసిన ప్రాజెక్టులన్నీ కూడా తయారు చేసి, మంచి పేరు పెట్టి పనులు చేశారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కూడా చెప్పారు. నేనొకటి చెప్తున్నాను. అర్ధరాత్రి 12.30 గంటలకు శ్రీ రాజీవ్ గాంధీ గారు రాజ్‌భవన్‌లో ఉంటే, నేనూ, ఎన్టీరామారావు గారూ, ఆ దివంగత నేత అప్పుడున్నటువంటి సి.ఎస్ టి. ఆర్.ప్రసాద్ గారూ అందరం కలిసి రాజీవ్ గాంధీ గారికి ఒక్కటే చెప్పాము. మా రాయలసీమ చాలా వెనుకబడ్డ ప్రాంతం. మీ అమ్మగారు కూడా చూశారు. చాలా నొచ్చుకున్నారు. తప్పనిసరిగా సహాయం చేస్తామన్నారు. కాబట్టి, ఈరోజు మేము చేసిన ప్రాజెక్టులన్నింటికీ కూడా అంగీకారం ఇవ్వాలని కోరితే, రాజీవ్‌గాంధీ గారు చాలా ప్రశ్నలు అడిగారు. ఆయనను మేము ఒప్పించగలిగాం.

...

దానికి రుజువు తెలుగుగంగ ప్రాజెక్ట్. కడప జిల్లా బ్రహ్మంగారి మఠం ఒకప్పుడు అడవి. ఇప్పుడు అక్కడ పెద్ద రిజర్వాయర్ వచ్చింది. దానివల్ల ఆ ప్రాంతవాసులకు మేలు జరిగింది. రాయలసీమ ప్రాంతం వర్షంపై మాత్రమే ఆధారపడింది. అలాంటి మా ప్రాంతానికి పట్టిసీమ నుంచి నీరు ఇస్తామంటే సంతోషంగా ఆహ్వానిస్తున్నాం. దానికి రాయలసీమ ప్రాంతం వారు ఎవరూ అడ్డు చెప్పడం లేదు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల వారికి మాకు పొరపొచ్చాలు పెట్టాలనే దురుద్దేశంతో ప్రతిపక్షం వారు మాట్లాడుతున్నారు.

ప్రతిపక్ష నాయకుడు బడ్జెట్‌పై మాట్లాడేటప్పుడు, వాటిలో లోపాలుంటే తెలియజేయాలి తప్ప నా ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతాను, నేను ఎన్నో శాసనసభలు చూసాను అని మాట్లాడుతున్నారు. ఇతను (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) మొదటిసారి శాసనసభకు వచ్చారు. ఆయన హావభావాలు,చేస్తున్న వికృతచేష్టలు, మైక్‌ను పట్టుకునే తీరు చూస్తుంటే మాకు చాలా అసహ్యం వేస్తుంది. నిన్న ఆయన చేసిన ప్రసంగం నేను చూడలేకపోయాను. చూసుంటే నాకు చాలా బాధ కలిగేది, రెండు రోజులు జ్వరం వచ్చేది.

(ఈ సందర్భంలో సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తాను మాట్లాడడానికి అవకాశం కల్పించాలని సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Raghunatha Reddy Garu.

శ్రీ పల్లె రఘునాథ్ రెడ్డి (పుట్టపర్తి) : అధ్యక్షా, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు, ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించే తీరు అత్యంత హీనాతిహీనం, నీచాతినీచం, హేయాతిహేయం. వీరి ప్రవర్తన చూసిన తరువాత ఈ సభ్య సమాజం తలవంచుకుంటుంది. ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ***మాదిరిగా ప్రవర్తించడం ఏ మాత్రం పద్ధతిగా లేదు. ప్రతిపక్ష నాయకుడికి పెద్ద, చిన్న, సభ్యత, సంస్కారాలు లేవు. తమరు (సభాపతినుద్దేశించి) అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ శాసనసభకు అధిపతి. తమరిపై కూడా sweeping remarks చేయడం, నిందారోపణలు చేయడం, పదే పదే అవహేళన చేయడం క్షమించరాని నేరం. సభలో ఇలా ఎవరూ చేయరాదు. అంతేకాకుండా ఈ రాష్ట్రానికి పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి, పది సంవత్సరాలు ప్రతిపక్ష హోదాలో ఉండి, మంచి రాజ్యాంగ నిపుణుడు, రాజ్యాంగవేత్త అయిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిపై కూడా ఇష్టానుసారంగా, అడ్డదిడ్డంగా మాట్లాడడం, పదే పదే 'నీవు' అని సంభోదించడం క్షమించరాని తప్పు. ప్రతిపక్ష నాయకుడికి సభ్యత, సంస్కారం, పద్ధతి లేదు.

ఈ సందర్భంలో ఒక మాట చెప్పదలచుకున్నాను. అతిగా ఆవేశపడిన, ఆశపడిన మహిళ గాని, అతిగా ఆవేశపడిన మగాడు గాని చరిత్రలో బాగుపడిన దాఖలాలు లేవు. అతిగా ఆవేశపడిన మహిళ రోజా గారికి, అతిగా ఆవేశపడిన జగన్మోహన్ రెడ్డి గారికి వర్తిస్తుంది. ఆయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) బాడీ లాంగ్వేజ్ గాని, మాట్లాడే తీరు గాని, హావభావాలు గాని చాలా ఆక్షేపణీయంగా ఉంటాయి.

నేను ఈ శాసనసభకు ఎన్నిక కావడం ఇది నాల్గవసారి. ఏ ప్రతిపక్ష నాయకుడు గాని చట్టసభలలో ఉండే సభాపతిపై గాని, సభా నాయకుడిపై గాని ఆక్షేపణీయ వ్యాఖ్యలు చేసిన సందర్భాలు లేవు. దేవతలు మంచి పనులు చేస్తుంటే, *** ఆ పనులకు అడ్డుపడుతుంటారు. అదేవిధంగా మా ప్రభుత్వం మంచి కార్యక్రమాలు, ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తుంటే, ప్రతిపక్షం వారు అడ్డుపడుతున్నారు. రాయలసీమ ప్రాంతవాసులకు వరప్రసాదం 'పట్టిసీమ ప్రాజెక్టు'. రాయలసీమ ప్రాంత ప్రజలు త్రాగునీరు, సాగునీరు లేకుండా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. *** ప్రతిపక్ష నాయకుడు అడ్డుపడుతున్నారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారు.

*** Expunged as ordered by the Chair

రాష్ట్రంలో ఎర్ర చందనాన్ని టన్నులకొద్దీ ఆయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) అనుచరులు, గంగిరెడ్డి, బంధువులు, మిత్రులు అక్రమంగా దోచుకుంటున్నారు. వాటి గురించి ఆయన మాట్లాడరు. కనీసం వారిపై చర్యలు చేపట్టండని ప్రభుత్వానికి కూడా చెప్పరు.

మా సభ్యులు రైతు రుణమాఫీ గురించి మాట్లాడుతుంటే ప్రతిపక్షం వారు బాధపడతారు. కనీవినీ ఎరుగని రీతిలో, దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రైతు రుణమాఫీని ప్రకటిస్తే ఆయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) హర్షించేదిపోయి, దానికి అడ్డంకులు సృష్టిస్తున్నారు. రైతుల ఉసురు ఆయనకు తప్పకుండా తగులుతుంది.

మిరపకాయ చెట్టుకు మిరపకాయలు కాస్తాయి తప్ప వంకాయలు రావు. తండ్రి, తాతల మాదిరిగా ఇతరులకు ఇబ్బంది కలుగజేయాలి, బాధ పెట్టాలి, దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమాలు, అన్యాయాలు చేయాలనే ఆలోచన ఈయనకు (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) ఉంది. సభలో చర్చించడానికి అనేక రకాల సమస్యలున్నాయి. త్రాగునీరు, సాగునీరు, చాలా విషయాలలో ఐదున్నర కోట్ల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ప్రతిపక్షం వారు సభాసమయాన్ని వృథా చేయడమే కాకుండా, సభా సంప్రదాయాల్ని పాటించకుండా, నీతి నియమాలను ప్రక్కకు పెడుతున్నారు. ఈయనకు న్యాయస్థానంపై నమ్మకం, చట్టాలపై విశ్వాసం, చట్టసభలపై గౌరవం లేదు. తాను చెప్పినదే జరగాలని చూస్తుంటాడు. 'నేను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు' అన్న చందంలా పరమమూర్ఖుడిలా ప్రవర్తిస్తున్నాడు. రాష్ట్రంలోని ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు. ఆయనకు *** మెంటాలిటి ఉంది. సభకు ముందుగా ప్రిపేర్ అయి రాడు, అడ్డదిడ్డంగా మాట్లాడతాడు. పల్లెల్లో చిన్న పిల్లలు 'తొండి' ఆట ఆడే మాదిరిగా ఆడి చులకన అవుతున్నాడు.

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ శాసనసభలో నియమాలు, నిబంధనలు, విలువలు పాటించవలసిన అగత్యం ఉంది. ప్రతిపక్షం వారికి తప్పకుండా తగిన గుణపాఠం ప్రజలు చెబుతారు. ఇప్పటికే ప్రజలు తగిన శాస్తి చేశారు. ఇలాంటి అవినీతిపరుడు అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రం చిన్నాభిన్నమవుతుందని, అస్తవ్యస్తమవుతుందని, కుక్కలు చింపిన విస్తరవుతుందని తగిన గుణపాఠం ప్రజలు చెప్పారు. ప్రతిపక్షం వారు సభా సంప్రదాయాలు పాటించాలి. అనవసరంగా గౌరవ సభాపతిపై గాని, గౌరవ ముఖ్యమంత్రిగారిపై గాని వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఈ సందర్భంగా మనవిజేస్తున్నాను.

శ్రీ కిమిడి కళావెంకట్రావు (ఎచ్చెర్ల)ః అధ్యక్షా, 1983వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఐదుసార్లు శాసనసభలో ఉన్నాను. పలువురు ముఖ్యమంత్రులను చూశాను.

*** Expunged as ordered by the Chair

అధికారంలోనున్నప్పుడు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి వింత ప్రతిపక్షం వారిని ఎప్పుడూ చూడలేదు. రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలో ఉన్నప్పుడు అనుసరించిన పద్ధతులు, వారితో సన్నిహితంగా ఉన్న వ్యక్తులు అనగా మంచినీరు అందించే వారి నుంచి సలహాలు ఇచ్చే వారి వరకు వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయ్యాయి. విలువలు, సభా సంప్రదాయాలు దెబ్బతిన్నాయి. ఆ ఐదు సంవత్సరాల్లో వ్యవస్థలు క్షీణించడానికి ఎవరైతే కారణమో ఆ ఇంట్లో పుట్టిన ఈ (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) వ్యక్తి వ్యవస్థలనే కాకుండా ప్రజాస్వామ్యానికే ముప్పు తెచ్చే వ్యక్తిగా కనిపిస్తున్నాడు. గతంలో అధికారం నీడలో ఉండి చేసిన పనులు, జైలులోకి వెళ్ళి కూడా పరివర్తన చెందకుండా, ప్రజాస్వామ్యానికే ముప్పు తెచ్చే విధంగా ప్రజలు ట్రీట్‌మెంట్ ఇచ్చిన దానికి కారణాలు తెలుసుకోకుండా, మనిషిలో మార్పు రాకుండా చేస్తున్న పనులు భావితరాలకు కూడా నష్టం కల్గించేవిగా ఉన్నాయి. అలాంటి వ్యక్తిని ఈ శాసనసభలో ప్రజాస్వామ్యవాదిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వారి సభ్యులకు, సభకు ఉంది. అలాంటి వ్యక్తిని సరైన తీరులో పెట్టాల్సిన బాధ్యత ఛైర్‌కు కూడా ఉంది. సభాపతిపై ఆయన చేసిన వ్యాఖ్యలు రికార్డులలోకి వెళ్ళాయి. వాటిని సరిచేయాల్సిన ఆవశ్యకత ఉంది. Derogatory languageను రికార్డులలో straighten చేయాలని, రికార్డుల నుండి తొలగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

…

శ్రీ పి.శ్రీనివాసుల రెడ్డి(కోవురు)ః అధ్యక్షా, ఈ రోజు ఈ అసెంబ్లీలో ప్రతిపక్షసభ్యులు ప్రవర్తించిన తీరు అత్యంత బాధాకరమైనటువంటిది. చరిత్రలో ఈరోజును ఒక బ్లాక్ డేగా అభివర్ణించవలసిన పరిస్థితి ఉంది. ***రాజకీయాలతోనే ఉన్న ప్రతిపక్షనేత ఈరోజు ఆంధ్రప్రదేశ్ శాసనసభలోకి రావడం అనేది రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యంగా నేను మనవి చేస్తున్నాను. ఈరోజు రాష్ట్రంలో అనేక రకాల సమస్యలుంటే, ఆ సమస్యల మీద చర్చించకుండా, గౌరవ సభాపతి అయిన మిమ్మల్ని, అపారమైన అనభవం ఉన్న రాజకీయ నాయకుడిగా, ఎన్నో పదవులను అలంకరించిన వ్యక్తిగా, ఎన్నో ఉద్యమాలు చేసిన మహోన్నతమైన నాయకుడిగా ఉన్న మిమ్మల్ని, ఈ సభాసాంప్రదాయాలకి విరుద్ధంగా, అక్రమంగా, అన్యాయంగా విపరీతమైన పదజాలంతో అగౌరవంగా మాట్లాడిన పరిస్థితి అత్యంత బాధాకరమైనదని తమరి ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంటి వ్యక్తి మాకులంలో పుట్టి మా అందరికీ అవమానపరిచిన పరిస్థితులలో నేను బహిరంగంగా మీకు క్షమాపణ చెబుతున్నాను.

(అధికార పక్షం వారు బల్లలు చరిచారు)

*** Expunged as ordered by the Chair

ఇది ఖచ్చితంగా సభాసంప్రదాయాలను ఫణంగా పెట్టి నీ స్వార్థం కోసం, నీ స్వార్థ ప్రయోజనాల కోసం నీ తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని కోట్లాది రూపాయల రాష్ట్ర ప్రజాధనాన్ని దోచుకుని దుర్మార్గంగా డబ్బులు సంపాదించి, ప్రజాసమస్యలను చర్చించే వేదికైనటువంటి ఈ దేవాలయంలో ప్రజా సమస్యలను గూర్చి చర్చించకుండా, ప్రభుత్వానికి ఏవిధమైనటువంటి సలహాలు, సూచనలు ఇవ్వకుండా నిరంతరం సభా కార్యక్రమాలని అడ్డుకునే ప్రయత్నం చెయ్యడం ఎంతవరకు సమంజసమో తమరి ద్వారా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. నిరంతరం సభాసాంప్రదాయాలను పక్కన పెట్టి తను ప్రతిపక్ష నేత సీట్లో కూర్చొని వారి సభ్యులందరినీ రెచ్చగొట్టి ఒక ***తయారు చెయ్యడం సభాసంప్రదాయాలకు విరుద్ధమైనదని, రాష్ట్రప్రజలందరూ కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని సవినయంగా ప్రజలకు విజ్ఞప్తి చేయడంతోబాటు ఈ రోజు అనేక సమస్యల గురించి మాట్లాడుతున్నాం. నిన్న పట్టిసీమ గురించి మాట్లాడడం జరిగింది. పట్టిసీమ గురించి గౌరవముఖ్యమంత్రిగారికి ఉన్న అపారమైన అనుభవంతో పోలవరం ప్రాజెక్టు 4 సంవత్సరాలు లేటవుతుంది. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపు రాయలసీమ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు ఇస్తానంటే నేరుగా అవసరమా, లేదా అని చెప్పే దమ్ము లేకుండా ఏదో విధంగా డొంకతిరుగుడు మాటలు మాట్లాడి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను జరగనీయకుండా చేసే దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారని రాష్ట్ర ప్రజలు గమనించాలని తెలియజేస్తున్నాను. **(బెల్)** రాష్ట్రంలోని నదులను అనుసంధానం చేసి వృథాగా సముద్రంలోకి పోయే నీటిని అడ్డుకొని ఒక అద్భుతమైన లిఫ్ట్ ఇరిగేషన్(ఎత్తిపోతల) పథకాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలకు సమగ్రంగా ప్రతి ఒక్క ప్రాంతానికి నీరు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తూ ఉంటే దానిని అడ్డుకునే ప్రయత్నం చెయ్యడం ఎంతవరకు సమంజసమో రాష్ట్ర ప్రజలు ఆలోచించాలని తమరి ద్వారా వారిని అభ్యర్థిస్తున్నాను. రైతుల గురించి మాట్లాడేటప్పుడు, ఆనాడు మీ తండ్రిగారి నాయకత్వంలో మేము శాసనసభ్యులుగా పనిచేశాం. రైతులకు ఉచితంగా రోజుకి 7 గంటలు కరెంటు ఇస్తానని వాగ్దానం చేస్తే, ఏనాడైనా రైతాంగానికి 7గంటలపాటు కరెంటు ఇచ్చే కార్యక్రమం ఆనాడు జరిగిందా అని అడుగుతున్నాను. నీతండ్రి అనేకమైనటువంటి ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని ఈరోజు నువ్వు మాట్లాడుతున్నావు. నేను అడుగుతున్నా నా నియోజక వర్గంలో మీ తండ్రిగారు శంకుస్థాపన చేసి ఈరోజుకి 11 సంవత్సరాలు గడిచింది. కేవలం శంకుస్థాపనకే పరిమితమైన సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీ, పెన్నా డెల్టా ఆధునికీకరణ కార్యక్రమాలు ఈరోజుకి అసంపూర్తిగా ఉన్న విషయం నీ కళ్లకు కన్పించడం లేదా అని అడుగుతున్నాను. రైతాంగానికి సంబంధించి కనీస మద్దతు ధర లేక, వ్యవసాయ నిమిత్తం ధరలు పెరిగి, అనేక ఇబ్బందుల్లో ఉన్న రైతాంగానికి సంబంధించి మా ప్రభుత్వానికి విలువైన సూచనలు, సలహాలు ఇవ్వండి. మీకు ఇంకా సమయం కావాలంటే 10 నిమిషాలు కావాలని అభ్యర్థన చెయ్యాలి కానీ సభాసాంప్రదాయాలను ప్రక్కన పెట్టి రోజూ ఈ విధంగా చేయడం

*** Expunged as ordered by the Chair

సమంజసం కాదు. ఈరోజు అసెంబ్లీకి వచ్చిన తరువాత మూడు ప్రశ్నలు వేశాను. మూడు ప్రశ్నలకు కూడా... నిన్న కాక మొన్న ఒకపక్కన గౌరవ మంత్రిగారు అచ్చెన్నాయుడు గారు లేచి మేము అంగన్‌వాడీ, కార్మికుల సమస్యలపైన మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది, ఖచ్చితంగా ఆ సమస్యలను పరిష్కరిస్తాం అని చెప్పినా వినకుండా ఏదోవిధంగా అలజడి సృష్టించడం, సభ్యులందరూ కూడా ప్రజాసమస్యలకి పరిష్కారం లేకుండా నిరంతరం ప్రయత్నం చెయ్యడం ఎంతవరకూ సబబు అని రాష్ట్ర ప్రజలు ఆలోచించాలని కోరుతున్నాను. ప్రతిపక్షసభ్యులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత బాధాకరం, అది ఏ మాత్రం కూడా సమంజసం కాదు. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు శాసనసభ అంటే ప్రత్యేక గుర్తింపు ఉంది. పెద్ద, పెద్ద నాయకులు వ్యవహరించినటువంటి సభ సంప్రదాయాలకు విరుద్ధంగా ఇక్కడ గౌరవసభ్యులు, మహిళా సభ్యులు వ్యవహరించిన తీరు అత్యంత నీచంగా, అవమానకరంగా జాతి అవమానపడే విధంగా ప్రవర్తించిన తీరు పట్ల తమరు ఆలోచించి, నిర్ణయం తీసుకొని, సభాసాంప్రదాయాలను కాపాడమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి భాగస్వామ్యులు కావాలని, సవినయంగా మనవి చేస్తూ నాకు అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జి.శ్యామ సుందర శివాజీ(పలాసా): అధ్యక్షా, పవిత్రమైన శాసనసభలో కనీవినీ ఎరుగని దురదృష్టకర సంఘటనలు నిన్న, ఈరోజు జరిగాయి. సంఘటనలకు మించి చైర్‌నుద్దేశించి అంటున్న మాటలు మా మంత్రివర్యులు రఘునాథ్‌రెడ్డిగారు చెప్పినట్టుగా చాలా నీచాతినీచం. ఈ స్థలం గురించి ఒకసారి ఆలోచిస్తే హేమాహేమీలు ఇక్కడ కూర్చునేవారు. సుందరయ్య గారు, విశ్వనాథం గారు, లచ్చన్న గారు, వావిలాల గోపాలకృష్ణగారు, ఓంకార్‌గారు. మా నాన్నగారు కూడా సుదీర్ఘకాలం శాసనసభలో ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఆయనతో ఎప్పుడైనా వచ్చి ఈ గ్యాలరీలో కూర్చొని పరిశీలించేవాడిని.

...

ఒక్కఅడుగు కూడా ముందుకు వేసే వాళ్లు కాదు. అదేవిధంగా సభానాయకుడికి అత్యంత గౌరవాన్నిస్తూ ప్రజల సమస్యలను చెప్పేవారు. ఆ విధంగానే ఇక్కడ ఉన్నటువంటి సభా నాయకులు కూడా సమాధానం ఇచ్చేవారు. కొన్ని సందర్భాల్లో ప్రతిపక్ష నాయకులు ఇచ్చే సూచనలను సభానాయకులు కూడా అంగీకరించేవారు. అంతేకానీ, ఒక్క అడుగు కూడా ముందుకు వేయడం ఎప్పుడు చూడలేదు. అప్పుడు ఆ పరిస్థితి చూసిన వ్యక్తిగా, ఇలాంటి పరిస్థితి ఇప్పుడు చూస్తుంటే బాధగా ఉంది. గత శాసనసభా భవనంలో ఒక సంఘటన జరిగింది, మీకు గుర్తు చేస్తున్నాను, అది మీకూ తెలుసు. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు సబ్జెక్ట్ టు కరెక్షన్ సార్. అశోక్ గజపతి రాజు గారి మీద ఒక దాడి జరిగింది. ఆ దాడి జరిగినందుకుగాను యువజన సంఘం నాయకుడుకి జైలు శిక్ష కూడా వేయడం జరిగింది. ఈ రోజు మిమల్ని ఉద్దేశించి నేరుగా అన్నప్పుడు మనకు అధికారం ఎంతవరకు ఉన్నదో, దానిని ఉపయోగించి జైలుశిక్షకు మళ్లీ పంపించడం అవసరం ఉందని నేను చెబుతున్నాను. (అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే, అవి చిన్న మాటలు కాదు సార్, మీరు ఎలా భరిస్తున్నారో, మీకు భగవంతుడు ఎంతవరకు ఓపిక కలిగించాడో... భగవంతుడికి దండం పెట్టాలి. మీకు కూడా నమస్కరిస్తున్నాను. మాకే తెలియని అయోమయ పరిస్థితులలో మేము ఉన్నప్పుడు... ఈ సెక్షన్స్ చూసి మిమల్ని నేరుగా నిందించిన సెక్షన్స్ మీద శిక్షించే అవకాశం మీకు ఉన్నప్పుడు, శిక్షించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సభా ముఖంగా మిమల్ని మరీ మరీ వేడుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః నరేంద్ర గారూ,

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః అధ్యక్షా, గత కొద్ది రోజులుగా సభలో జరిగిన పరిణామాలు, సంఘటనలు చూస్తూ ఉంటే చాలా ఆవేదన కలుగుతుంది. గతంలో కూడా నేను విజ్ఞప్తి చేశాను. ఒకవైపు మీరు ఇచ్చిన అవకాశాల్ని వినియోగించుకుంటున్నారు. క్వశ్చన్ అవర్‌లో గానీ, రూల్ 74 గానీ లేదా జీరో అవర్ కావచ్చు. మాతోపాటుగా వారికి కూడా సమానమైన అవకాశాలు ఇస్తే, వాటన్నింటిని వినియోగించుకుంటూ తిరిగి సభాపతి మీద ఆరోపణలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నాను. ఏ సభ అయినా నడవాలంటే ప్రతి అంశానికి కూడా సమయం నిర్దేశిస్తారు. అధికార పక్షం, ప్రతిపక్షం, ప్రభుత్వం ఉంటుంది. సమయం ప్రకారం ఎవరికి సంబంధించిన వాళ్లు మాట్లాడాలి . కానీ,ప్రతిపక్ష నాయకుడి వైఖరి చూస్తే, జగన్మోహన రెడ్డి గారు మొదలు పెడితే చాలు, ఆయన నాకు రెండు గంటలు ఇవ్వాలి. అసలు ముందు దానిని తేల్చమని అంటారు. ఆ రెండు గంటలు నాకు ఇచ్చిన తరువాత మీరు ఏదైనా మాట్లాడుకోండి అని మాట్లాడే పరిస్థితి ఉంది. సభలో తన మాట్లాడాలి తప్పితే అటు అధికార పక్షం మాట్లాడటానికి లేదు. మంత్రులు మాట్లాడటానికి లేదు. ఏది మాట్లాడినా, ఈ సభలో నేను ఒక్కడినే మాట్లాడాలనే ప్రవృత్తి సరైనది కాదని నేను తెలియచేస్తున్నాను.

రెండవది, వారికి ఉన్న ***మనస్తత్వం. ఏదైనా ఒక సంఘటన జరిగితే చాలు వారు ఇలా అంటారు. (చేతులతో సైగలు చేసి చూపిస్తూ... ఎడమ చేతితో సైగ చేస్తే సభ్యులందరిని వెల్‌లోకి వెళ్లమనీ, కుడి చేతితో సైగ చేస్తే టేబుల్స్ కొట్టమనీ) ఈ రోజు బడ్జెట్‌లో చాలా సుదీర్ఘమైన స్పీచ్ ఇచ్చారు. రోల్ మోడల్స్ గురించి, ఆత్మాభిమానం గురించి, గౌరవం గురించి మాట్లాడారు. అటువంటి మాటాల్లో చెప్పినటువంటి నీతి ఆచరణలో ఎందుకు అమలుచేయడం లేదని ప్రశ్నిస్తున్నాను. సభాపతిగా ఉన్న మీ మీదా ఆరోపణలు చేయడం అత్యంత దురదృష్టకరం. ఇందాక జగన్మోహన్‌రెడ్డిగారు మొసలి కన్నీరు కార్చారు. గత శాసనసభలో శ్రీ కరణం బలరాం గారు ఈ సభలో మాట్లాడ లేదు, బయట ఎక్కడో ఒంగోలులో మాట్లాడితే సభాపతిని

*** Expunged as ordered by the Chair

అవమానం పరిచారని 6నెలలు సస్పెండ్ చేశారు ఆరోజున్న ప్రభుత్వం. 6 నెలలపాటు ఈ సభలోకి రాకుండా చేశారు. ఇవాళ స్పీకర్ గారు ఇచ్చిన అవకాశాల్ని వినియోగించుకుంటూ, సభాపతి మీద ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది వారి యొక్క ***ప్రవృత్తికి నిదర్శనమని తెలియచేస్తున్నాను. ఈ సభలో వారిని బట్టే వారి సభ్యుల తీరు కూడా ఉంది. నిన్న కూడా ఈ సభలో చూశాం. ఎంత బరితెగించి మాట్లాడుతున్నారంటే... మా 'అన్న'(స్వర్గీయ ఎన్టీరామా రావు) గారు మాట్లాడినటువంటి ఈ అత్యుత్తమైన సభలో ఇక్కడ వారు మాట్లాడిన మాటలు కనుక మైకులో చెబితే చెవులలో సీసం పోసుకున్నా కూడా వినలేరు. అటువంటి భాష , పదజాలం ఎంత అసభ్యకరంగా మాట్లాడుతున్నారంటే, అంత అసభ్యకరంగా మాట్లాడుతున్నారు. సభ్యులుగా భరించలేని పరిస్థితి. వాళ్ల భాష కాని, వారి యొక్క హావభావ ప్రదర్శనలు కానీ, చూస్తే, ఈ భూమి మీద పుట్టిన మనిషి అనే వాడు సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి. వైకాపాకి సంబంధించిన మహిళా శాసన సభ్యులు నిన్న మీడియా మిత్రులకు చెబుతున్నారు...'ఏమి చేస్తారు నన్ను? చేస్తే రెండు చేయాలి. ఒకటి*** చేయాలి లేదా *** చేయాలి. *** ఎటూ చేయరు, *** లేదని మాట్లాడుతున్నారు. ఇది ఎంత *** చేటు అంటే ఒక శాసన సభ్యులుగా ఇక్కడ మాట్లాడుతున్న మాటలు, ఇక్కడే కాదు బయట కూడా, ఇక్కడ మాట్లాడిన మాటలు చెప్తే ఇక ఎవరు కూడా ఈ సభలో ఉండరు. అంత *** వారు మాట్లాడటమే కాదు వారి యొక్క సభ్యులు కూడా *** మాట్లాడే పరిస్థితి వస్తోంది. చిన్నా లేదూ, పెద్దా లేదూ... ఎవరిని పడితే వాళ్లని వ్యక్తిగతమైన కామెంట్స్ చేయడం. ఈ సభను ఎటు తీసుకువెళ్లాలనుకుంటున్నారని అడుగుతున్నాను. ఏంటి మీ ప్రవృత్తి? అంత *** సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. *** నేపథ్యం ఏదైతే ఉందో దానిని సభలో ప్రతి బింబించే ప్రయత్నం చేస్తున్నారు. రైతుల గురించి నేను మాట్లాడుతుంటే ఐదు నిమిషాలు చూపించమని సభ ద్వారా మీడియాకు విజ్ఞప్తి చేశారు. ఐదు నిమిషాలు కాకపోతే 50నిమిషాలు చూపించినా నాకు ఎలాంటి అభ్యంతరమూ లేదు. ఉదయం ఈ సభలో ఏమి జరిగింది? మీరు సమయాన్ని కేటాయించారు. ప్రతిపక్ష నాయకుడికి ఒక గంట సమయాన్ని ఇచ్చారు. మీరు ఏమి చెప్పారు? సమయమయిపోయింది, కాబట్టి మీరు ముగించండి అని చెప్పారు. వారు సమయం కావాలంటే మిమల్ని అడగవచ్చు. లేదూ... నాకు ఒక ఐదు నిమిషాలు ఇవ్వండి, పది నిమిషాలు ఇవ్వండి నేను ముగిస్తాను అని అడగవచ్చు. కానీ అది చెప్పకుండా సభ్యులను రెచ్చగొట్టి పంపించి మిమల్ని, ఈ యొక్క సభా స్థానాన్ని అగౌరవం పరిచే విధంగా వారు వారి సభ్యులు ప్రవర్తించారు. అటువంటి వాళ్లు ఎవరైతే ఉన్నారో వారి పట్ల ఖచ్చితంగా కఠినంగా ఉండవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ సభలో మనం ఉండవచ్చు, ఉండకపోవచ్చు. సభాగౌరవం గానీ, సభాపతి స్థానం గానీ ప్రాముఖ్యత కలిగింది. సభాపతిగా మీరు అక్కడ కూర్చున్నారంటే, ఇక్కడ ఉన్న మా అందరి యొక్క గౌరవాన్ని నిలిపే విధంగా, మా అందరి యొక్క హక్కులను కాపాడే విధంగా, మీరు ఆ స్థానంలో ఉన్నారు. సభాపతి స్థానాన్ని కించపరిచే హక్కు ఎవరికి లేదు. కాబట్టి

*** Expunged as ordered by the Chair

మీకు ఏదైనా ఉంటే అడగవచ్చు. ప్రజాస్వామ్యంలో మీకు ఉన్న సమయం ఇంకొక ఐదు నిమిషాలు ఇవ్వండి నేను ముగిస్తాను అని అడగవచ్చు, తప్పు లేదు. కానీ, సభ్యులను రెచ్చగొట్టి పంపించి, డైరెక్ట్‌గా స్పీకర్ గారి మీద ఎవరైతే ఆరోపణలు చేస్తున్నారో, అటువంటి వారి పట్ల కఠినంగా ఉండవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. అవసరమైతే మూడు రోజులు కాదు. అటువంటి సభ్యులు ఇక్కడ కొంతమంది అరాచకంగా మాట్లాడే వాళ్లు "చీరలు పంపిస్తామంటారు, ***ఏంటి అధ్యక్షా ఇదంతా..,? ఎంత సిగ్గుతో తల వంచుకుంటున్నామంటే మేము, అంత సిగ్గుతో తలవంచుకుని బ్రతుకుతున్నాం. అంత అరాచకంగా మాట్లాడుతున్నారు. వాళ్ల భాష కానీ పదజాలం గానీ, కాబట్టి నేను కోరేది ఒక్కటే అటువంటి వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వాళ్లను నియంత్రించాల్సిన అవసరం ఉంది. వారి పట్ల సభ కూడా కఠినంగా ఉండాల్సిన అవసరం ఉంది. సభా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత మీ మీద ఉంది. అధ్యక్షా, ఖచ్చితంగా మీ స్థానానికి, మీ మీద డైరెక్ట్‌గా ఆరోపణలు చేస్తున్నవాళ్లు గాని, సభా స్థానాన్ని కించపరిచే వారి పట్ల కూడా సభ అంతే కఠినంగా ఉండాలనీ నేను కోరుతున్నాను. (అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు).

మిస్టర్ స్పీకర్ : నిన్న జరిగినటువంటి సంఘటనలు చాలా దురదృష్టకరం.

(గొల్లపల్లి సూర్యారావు గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు) : అధ్యక్షా, స్పీకర్ స్థానం అది ఒక అత్యున్నతమైన స్థానం. స్పీకర్‌గా ఆ స్థానంలో కూర్చునటువంటి తమరు మాకన్న వయస్సులో కాస్త పెద్దవారు. గడిచిన వారం రోజుల నుంచి చూస్తున్నాం. లేని ఓపిక తెచ్చుకుని, సహనాన్ని తెచ్చుకుని, ఎంతో సౌమ్యంగా ఈ సభను నిర్వహిస్తున్నటువంటి ఈ తీరుని మేము ప్రతి క్షణం గమనిస్తున్నాము. ఇవాళ చాలా హుందాగా ఎంత సమయం మాట్లాడినా, మా సైడ్ నుంచి ఏ రకమైన అంతరాయాలు మా తరఫునుండి రాకుండా చూస్తూ అతనికి మీరు అవకాశమిచ్చారు. రైతు అన్న పేరుని అడ్డం పెట్టుకుని, ఈ ఆంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద *** ముఠా అయిన ఎర్ర చందనం దొంగల్ని ప్రొటెక్టు చేసుకుంటూ మాట్లాడుతున్నటువంటి తీరుకి నిరసనగా లేదా దానిని డైవర్ట్ చేయడం కోసం మీరు బెల్ కొట్టారు. బెల్ కొట్టడం అనేది సహజం. అలాగే మీరు బెల్ ఎప్పుడు మ్రోగిస్తారో అప్పుడు మేము కూడా ఏదైనా చెప్పాలనుకున్న విషయం చెప్పలేక డైవర్ట్ అయిన సందర్భాలు మాలాంటి వాళ్లకి ఒక్కొక్కసారి కలుగుతుంటాయి. దానిని ఆసరాగా చేసుకొని, వెంటనే పేపర్లు కింద పెట్టి, వాళ్లందరిని రమ్మని... అధ్యక్షా, తమరి ద్వారా నేను ఈ రాష్ట్రానికి తెలియచేస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు నేను మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ఎంతో అనుభవం కలిగినటువంటి జర్నలిజం సమాజానికి తెలియచేస్తున్నాను. ఎందుకంటే వాళ్లు ఇక్కడ జరుగు

*** Expunged as ordered by the Chair

తున్నది ప్రత్యక్షంగా చూడకపోయినా, టీ.వీ.ల ద్వారా కనపడే ఆ కాస్త సంఘటనను లోతుగా అధ్యయనం చేస్తే... ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మీరు చూపించినటువంటి ఆ ప్రజాస్వామ్య విలువలు... బహశా అది ఏమాత్రం తక్కువ కాదు.

...

మీరు చాలా హుందాగా ఈ దేశ ప్రతిష్టను, ఈ రాష్ట్ర గౌరవాన్ని, మరీ ముఖ్యంగా ఈ సభ యొక్క హుందాతనాన్ని కాపాడుతూ ముందుకెళ్తున్న తీరును మేము గమనిస్తున్నాము. ఇవాళ నేను ప్రత్యేకంగా నాకు మైకు కావాలి మైకు కావాలి అని గత 20 నిమిషాల నుండి మిమ్మల్ని ప్రాధేయపడటానికి కారణం ఏమంటే మీలాంటి వారే ఇవాళ ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్న పరిస్థితిని చూస్తున్నాం. మీ కళ్ల ముందు మేం ఎప్పుడూ ఈ సభలో వినరాని మాటలు వింటున్నాం. మీ కళ్ల ముందే మాటి మాటికి "దమ్ము దమ్ము" అంటూ మన చుట్టూ తిరగడం చూస్తున్నాం. సాధారణంగా దమ్ము అనే మాట మగాళ్ల నోటి నుండి వింటుంటాం. దమ్ముంటే చూసుకుందాం రా అని సాధారణంగా మగాళ్లు అంటుంటారు. మా చిన్నతనంలో మేం చూసిన విషయం ఒకటి గుర్తుకొస్తున్నది. లేగ దూడలకు ఆరు మాసాలకో, సంవత్సరానికో వాటికి గర్భం దాల్చేలా చేయటం కోసం దూడల్ని కట్టేస్తే అవి కట్లు తెంపుకొని చెల్లా చెదరవుతుంటాయి. ఆ ఆవులనో, లేక దూడలనో చూసి అవి భయపడి పారిపోతుంటాయి. ఇక్కడ మాకు ఎవరైనా ఎదురైతే మాట్లాడాలంటేనే భయమేస్తుంటుంది. దమ్ము... దమ్ము... దమ్ము... అసలు ఏంటిది? ఇందాక బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతుంటే ఆయన ముఖం కనపడకుండా కెమెరాకు ఎదురొచ్చారు. ఇదీ మా బాధ. ఇక్కడ తమరిని మేం ప్రొటెక్ట్ చేసుకోవాలి అధ్యక్షా. ఎర్ర చందనం దొంగల్ని పట్టుకోవాలని వెంటాడుతున్న పోలీసుల్ని చూసి ఆ ఎర్ర చందనం దొంగలు అక్కడికక్కడే తమ దగ్గరున్న ఎర్ర చందనం దుంగల్ని వదిలి పారిపోయినప్పుడు అలా వదిలిపోయిన దుంగల్ని పట్టుకుంటేనే వెయ్యి కోట్లు వచ్చాయి. అనేక సంవత్సరాలుగా మన రాష్ట్రంలోని తిరుపతి, చిత్తూరు, కడప జిల్లాలోని లక్షల కోట్ల ఎర్ర చందనం నిల్వల్ని దోచుకుని అమ్ముకున్న వాళ్లకి ప్రతినిధి ఈ జగన్మోహన రెడ్డి, మన ప్రతిపక్ష నాయకుడని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎవరైనా కులం, మతం పేరుతో సంఘాలు స్థాపించుకోవడం, తద్వారా రాజ్యాధికారం చేజిక్కించుకోవాలనుకోవడం చాలా సహజం. అలాంటివి మనం ఎన్నో చూస్తుంటాం. అందులో తప్పు లేదు. కానీ, అటువంటి రాజ్యాధికారాన్ని ఒక ***పేరుతో సాధించాలనుకుంటున్న వాళ్లను ఈ భారతదేశంలో కానీ ప్రపంచంలో కానీ ఎక్కడా చూడలేదు. కాని అలాంటి వ్యక్తిగా మన ప్రతిపక్ష నాయకుణ్ణి మాత్రమే చూస్తున్నాం. ఒక దుర్మార్గమైన మానసిక రోగం అతణ్ణి ఆవరించింది. దేవుడంటాడు... మనస్సాక్షి అంటాడు... దేవుని మీద భక్తి లేనివాళ్లెవ్వరూ లేరిక్కడ. ఈ భూమ్మీద ప్రతిఒకరూ దేనికైనా భయపడతారంటే అదే సూపర్ పవర్. ఎవరైనా సరే తన మనస్సాక్షి చెప్పినట్లుగా జీవిస్తున్నాడంటే, మనకు కనపడకపోయినా ఒక

*** Expunged as ordered by the Chair

శక్తి వుందని భావించి దానికి లోబడి జీవిస్తున్నామంటే, అదే దైవం. ఆ దైవాన్ని బ్లాక్ మెయిల్ చేస్తూ, మనస్సాక్షిని చంపుకొని ఎవరి కోసం ఇదంతా చేస్తున్నారు? రైతు అనే మాటతో ఈ సభను పెడత్రోవ పట్టిస్తూ రైతుల ప్రయోజనాలకు భిన్నంగా తొమ్మిది రోజులుగా ఈ విధంగా చేయడం ఎంతవరకు సబబు?

64వ ఏట చంద్రబాబునాయుడు గారు తన ఆరోగ్యం సహకరించకపోయినా డాక్టర్లు, కుటుంబ సభ్యులు ప్రజలు మిమ్మల్నే తప్పకుండా గెలిపిస్తారని, పాదయాత్ర వద్దని మీలాంటి వారు మాలాంటి వారు అందరూ చెప్పినా నా జీవితం కాదు నాకు ముఖ్యం. ఈ రాష్ట్ర రైతుల ప్రయోజనాలు కాపాడటమే నాకు ముఖ్యమని, క్రాప్ హాలిడేల పేరిట సుమారు లక్షల ఎకరాల భూమిని పండించుకోలేని పరిస్థితుల్లో రైతులు అధోగతి పాలవుతున్నారు, దోపిడీకి గురవుతున్నారు, బతికుంటే బలుసాకైనా తిని బతుకుదాం కాని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న పక్షపాత వైఖరికి, భయానక పరిస్థితులకు, వారి వైఫల్యాల పట్ల నిరసనగా, రైతుల పేరుతో ***వ్యాపారం చేస్తున్న ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు నిరసనగానూ ఆయన ఆనాడు పాదయాత్రను చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కన్‌క్లూడ్.....

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించి సస్పెండయిన ప్రతిపక్షం వారి తీరుకు నిరసిస్తూ మాట్లాడడానికి, అట్లాగే ఒక దళిత మంత్రిపై నిన్న వాళ్లు చేసిన అనాగరిక వ్యాఖ్యలకు నిరసన తెలపడానికి నాకు మీరు అవకాశమివ్వాలి సార్...

మిస్టర్ స్పీకర్ః మీరు బడ్జెట్‌పై మాట్లాడే సందర్భంలో మాట్లాడండి...

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు) ః అధ్యక్షా, ప్లీజ్ కొద్దిసేపైనా అవకాశమివ్వండి....

మిస్టర్ స్పీకర్ః తొందరగా ముగించండి...

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు) ః మంత్రి గారైన సుజాత మా దళిత వర్గానికి చెందిన అమ్మాయి. చక్కగా చదువుకుంది. రాజకీయాల్లోకి రావాలన్న ఆమె ఆసక్తిని చంద్రబాబు నాయుడు గారు గుర్తించి శాసన సభకు పోటీ చేసే అవకాశమిచ్చారు. ఆమె గెలిచారు. మళ్లీ రెండవసారి కూడా ఆమె తన నియోజవర్గం నుండి కాకుండా వేరే నియోజకవర్గానికి వెళ్లి కూడా గెలిచారు. ఇవాళ ఈ సభలో మంత్రిగా చక్కగా వున్నారు. ఆ భగవంతుడు ఆమెకిచ్చిన

*** Expunged as ordered by the Chair

వరం అది. మనం కావాలనుకున్నా మన శరీరాలను తగ్గించుకోలేం, పెంచుకోవాలనుకున్నా పెంచుకోలేం. అలాంటి ఆమె మీద అవతలి వారు మాట్లాడుతున్న తీరు గర్హనీయం. ఇప్పటికీ ఆ మేడమ్ మీద చాలా కేసులున్నాయి. కృష్ణా, చిత్తూరు జిల్లాలలో...

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్.... ప్లీజ్....

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు) ః అవన్నీ నేను మెన్షన్ చేయను కానీ...

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కన్‌క్లూడ్......

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు) ః అధ్యక్షా, మీరు మాట్లాడడానికి అవకాశమిస్తే మాట్లాడతామే తప్ప దౌర్జన్యంగానో, అప్రజాస్వామిక పద్ధతుల ద్వారానో నేను మీ దగ్గర మైకు తీసుకునే ప్రయత్నాలను చేయను. మా మంత్రి గారికి మీరు మైకిచ్చారు. చక్కగా ఆమె మాట్లాడారు. అవతలి వారు ప్రభుత్వాన్ని మరీ ముఖ్యంగా చైర్‌ని అవమానపరుస్తూ మాట్లాడిన తీరుకు రియాక్ట్ అయి ఆమె మాట్లాడారు. ఆమెకు కనీసం మూడు గజాల దూరంలో వుండి జాతి పేరుతో కులం పేరుతో సుజాత అన్న మా మంత్రి గారిని అనరాని మాటలనడంతో మేమంతా చాలా బాధపడ్డాం. కాని వాళ్లకిచ్చిన ఈ సస్పెన్షన్ అనే శిక్ష ఏ మాత్రం సరిపోదు. ఈ రాష్ట్ర ప్రయోజనాలను, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ శాసనసభ చక్కగా కొనసాగాలంటే వాళ్లను కనీసం ఒక సంవత్సరం పాటైనా సస్పెండ్ చేయాలని నేను మీకు విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః నిన్న, ఈ రోజు ఈ సభలో జరిగిన సంఘటనలు చాలా దురదృష్టకరం. చాలా బాధను కలిగిస్తున్నాయి. చట్టసభలు అనేవి ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. ఈ రాష్ట్రానికి దశ దిశ చూపించేది చట్టసభల్లో జరిగే చర్చలే. రాష్ట్ర ప్రజల సమస్యలపైన సునిశితంగా చర్చలు జరిపి నిర్ణయాలు చేసి రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రతిష్టను కాపాడేది ఈ చట్ట సభలు. ఈ సభలో ఇక్కడున్న శ్రీ యనమల రామకృష్ణుడు గారితో సహా అనేక మంది మహానుభావులు అధ్యక్ష స్థానంలో కూర్చొని, సభను నిర్వహించి సభ యొక్క విలువలను, ప్రతిష్టను పెంచారు. ప్రభుత్వానికి, ప్రజలకు దశ దిశ నిర్దేశించారు. వారి సమస్యల పరిష్కారానికి ఈ సభను ఉపయోగించారు. నేను ఆ స్థానంలో కూర్చోవడమనేది నాకు కలిగిన ఒక అవకాశం, అదృష్టంగా భావిస్తున్నాను. అందుకనే నా నిర్వహణలో ఏమైనా లోపాలున్నాయా, నేను మార్పులు చేసుకోవలసిన అవసరముందా అని నేను రోజూ కనీసం పదిమందినైనా అడుగుతుంటాను. ఎందుకంటే ఇక్కడ ఘనకార్యాలు చేయడం కన్నా వున్న ప్రతిష్టను కాపాడడం ముఖ్యమని నా భావన. అందుకే అనేక మందిని అడుగుతుంటాను. ఆ విధమైన పద్ధతుల్లో ఈ సభను నిర్వహించే సందర్భంలో అందరినీ సంతృప్తి పరచలేకపోవచ్చు. ఎందుకంటే ఇక్కడికొచ్చిన ప్రతి

ప్రజాప్రతినిధి తన నియోజకవర్గ సమస్యలు ప్రస్తావించాలని, సబ్జెక్ట్‌పై జరిగే చర్చల్లో తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించాలని ఆరాటపడడం, కోరడం సహజం. మనకున్న కొద్దిపాటి సమయంలో అందరికీ అవకాశమివ్వలేక పోవచ్చు. కాని సబ్జెక్టుకు సంబంధించిన విషయాలలో వాటి ప్రాధాన్యతను బట్టి సంబంధితులతోనూ ముఖ్యులతోనూ మాట్లాడించడం, కులాల వారీగా, మతాల వారీగా, ప్రాంతాల వారీగా అనేక విషయాలపై చర్చ జరిగి నిర్ణయాలు తీసుకుంటే దానికి పవిత్రత చేకూరుతుందన్నది నా భావన. ఆ మేరకు నేను పనిచేయగలనా అని అనుకుంటున్నాను. ఈ క్రమంలో అటు ప్రతిపక్ష సభ్యులు చూసినా, ఇటు ప్రతిపక్ష నాయకులు చూసినా వారి పట్ల నాకు కొంత గౌరవం, బాధ్యత వున్నాయి. వారికివ్వాల్సిన గౌరవం కాని, సమయం కాని తప్పకుండా ఇచ్చాను. ఇస్తున్నాను. ఇంకా ఇవ్వాల్సిన అవసరముందని భావిస్తున్నాను. ఉదాహరణకు చెప్పాలంటే ఇక్కడ మాట్లాడే కొంతమంది సభ్యులు కూడా నాతో ప్రైవేటుగా మాట్లాడుతూ వారి పేర్లు చెప్పడం బాగుండదు కాని జీరో అవర్‌లో కాని, సిగ్నేటరీ కాకపోయినా క్వశ్చనవర్‌లో కాని ఇతర ప్రజా సమస్యల విషయంలో కాని మాకు మంచి అవకాశమిస్తున్నారని చెప్పడం జరిగింది. కొంతమంది ఇక్కడ నుంచి నేను చేసిన వ్యాఖ్యల పట్ల ఐయాం సారీ అని రాసిన కాగితాలు పంపిన సందర్భాలు కూడా వున్నాయి. అంటే అంత కాన్సియస్‌గా మనం పనిచేస్తున్నామన్న మాట. అయితే ఆవేశకావేశాలుంటాయి, వాటిని ఎక్స్‌ప్రెస్ చేసే విధానముంటుంది. కాని అనుచిత వ్యాఖ్యలు ఎవరికీ మంచిది కాదనేది నా భావన. ఆ విధంగా ఈ రోజు బడ్జెట్ చివరి రోజుకొచ్చాం. నాలుగు రోజుల చర్చ తరువాత ఈ రోజున బడ్జెట్ మీద ఫైనాన్స్ మినిస్టర్ గారు సమాధానం చెప్పాల్సి వుంది. బడ్జెట్ మీద చర్చించే అవకాశం మూడు రోజులు మనకు పోయింది. దానికి అనేక కారణాలున్నాయి. ఆ కారణాల గురించి చర్చించడం అనవసరం.

...

చివరిరోజైన ఈ రోజు మూడు గంటలపాటు చర్చించుకొని, రెండు గంటలకు ఆర్థికమంత్రిగారు సమాధానం చెప్పిన తరవాత, వివరణ ఇచ్చిన తరవాత ముగించాలని అనుకొన్నాం. మూడు గంటల సమయంలో 100 నిమిషాలు అధికారపక్షానికి, 60 నిమిషాలు ప్రధాన ప్రతిపక్షానికి, 20 నిమిషాలు భారతీయ జనతా పార్టీకి ఇవ్వాలని నిర్ణయించి, ఆ నిర్ణయాన్ని కాగితం ద్వారా అన్ని పక్షాలకు పంపించాను. ప్రధాన ప్రతిపక్షానికి కేటాయించిన 60 నిమిషాలు పూర్తి కాగానే సదరు విషయం చెప్పాల్సిన బాధ్యత సభాధ్యక్షుడిగా నాకు ఉంది. ఎందుకంటే మిగతా అన్ని పార్టీల సభ్యులు కూడా మాట్లాడాలి కదా! వారు కావాలంటే కొంత సమయం అంటే పది, పదిహేను నిమిషాలు ఎక్కువ కావాలని అడగవచ్చు. అలా కాకుండా నేను నిరంతరాయంగా మాట్లాడతానని చెప్పినపుడు కుదరదని చెప్పాను. అంతే తప్ప వారి పట్ల నాకు వేరే ఉద్దేశం లేదు. మిగతా పార్టీల సభ్యులు కూడా మాట్లాడాలి కాబట్టి ముగించమని చెప్పాను. దాని తరవాత ఏమి జరిగిందో మీరందరూ చూశారు. ఈ సభ నిర్వహించడంలో అందరూ సహకరించినచో మన రాష్ట్ర ప్రజలకు మనం న్యాయం చేసినవారమవుతాం. కాబట్టి ఆ విధంగా మనం నడుచుకోవాలి. కానీ సభలో జరిగిన సంఘటనల వలన నాకు బాధ

కలుగుతున్నది. అందరూ తమ తమ అభిప్రాయాలు చెప్పేందుకు ఎలా అవకాశాలు కల్పిస్తామో, అదే విధంగా పెడదారి పట్టినపుడు, లైన్ తప్పినపుడు మనం చర్య తీసుకోవాల్సిన అవసరముంది. లేకుంటే అసమర్థత కిందకు వస్తుంది. ఈ సభా నిర్వహణలో సభా సంప్రదాయాలను, నిబంధనలను కాపాడుకుంటూ ముందుకు వెళ్లాల్సిన అవసరముందని మీరు చెప్పిన మాటలు నాకు ఉపశమనం కలిగిస్తున్నాయి. మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇపుడు బడ్జెట్‌పై చర్చను శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారు ప్రారంభిస్తారు. సూర్యారావు గారూ.......

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): అధ్యక్షా, నూతనంగా మన రాష్ట్రం ఏర్పడిన తరవాత రెండో బడ్జెట్ సమావేశంలో బడ్జెట్ మీద మొదటగా మాట్లాడే సదవకాశం నాకు ఇచ్చినందుకు నేను మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో కారుచీకట్లు కమ్ముకున్న పరిస్థితులు మనందరికీ తెలుసు. అలాంటి కారుచీకట్లలో చిరుదీపంగా రాష్ట్ర బడ్జెట్ మనందరి జీవితాలకు, రాష్ట్ర ప్రగతికి, రాష్ట్రాభివృద్ధికి, సంక్షేమానికి మంచి వెలుగును ఇచ్చే బడ్జెట్‌గా ఉంటుందని తమరికి మనవిచేస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారి ఆశయసాధనకు ప్రతిరూపంగా ఈ బడ్జెట్ ఉంది. గతంలో శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు వాటి మీద స్పందించి నేను మాట్లాడిన సందర్భాలున్నాయి. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గొప్ప ఖ్యాతి, కీర్తి, చరిత్ర ఉంది. అలాంటి ఉమ్మడి రాష్ట్రాన్ని రెండుగా విభజించిన తరవాత ఈ రాష్ట్రానికి సంబంధించి తెలుగు జాతి ఖ్యాతి, కీర్తి కనుమరుగైపోయింది. ఈ తెలుగు జాతికి సంబంధించి రాష్ట్ర భవిష్యత్తు కోసం పునాదులు వేసిన అనేక మంది మహానుభావులను మనం గుర్తుంచుకోవడానికి గానీ, గౌరవించుకోవడానికి కూడా తావులేని పరిస్థితుల్లో ఈ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారు.

రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన పెద్దలు, నీతి నిజాయితీకి మారుపేరైన గౌరవనీయులు శ్రీయనమల రామకృష్ణుడు గారి పట్ల తూర్పు గోదావరి జిల్లాకు చెందిన మా అందరికీ చాలా గౌరవముంది. నేను గతంలో ఇతర పార్టీలలో ఉన్నా కూడా యనమల రామకృష్ణుడు గారి నిబద్ధత, వారు చేసున్న సంక్షేమ, సేవా కార్యక్రమాల విషయాలు చూసి చాలా గర్వపడుతుంటాం. వారెక్కడ ఉంటే అక్కడ వ్యవస్థ గౌరవించబడుతుంది, గుర్తించబడుతుంది. వారి జీవితంలో ఈ సభలో బడ్జెట్ ప్రవేశపెట్టడం 7వ సారి. అలాంటి సుదీర్ఘ పరిపాలనానుభవమే కాకుండా సామాజిక నేపథ్యం కలిగిన పెద్దలు యనమల రామకృష్ణుడుగారు ఈ సభలో చంద్రబాబునాయుడుగారి నేతృత్వంలో ఈ బడ్జెట్ ప్రవేశపెట్టడం రాష్ట్రంలోని బడుగు బలహీన, దళిత వర్గాలకు గౌరవం కల్పించినట్లుగా నేను భావిస్తున్నాను. కులాన్ని అందరం పెద్దరికానికే అన్నట్లుగా భావిస్తున్నాం కానీ ఆ కులంలో కొన్ని లక్షల మంది పేదవారున్నారనే స్ఫూర్తి, ఆలోచన

ఈ బడ్జెట్ ద్వారా, వారికున్న సామాజిక నేపథ్యం ద్వారా బడ్జెట్‌లో పొందుపరచారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మనం మరలా ఆంధ్రప్రదేశ్ చరిత్రను రాస్తున్నందుకు గర్వపడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నీలం సంజీవరెడ్డిగారితో ప్రారంభమైనది. అనేకమంది త్యాగమూర్తులు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఆ తరవాత ఎన్టీ రామారావు గారి నుంచి చంద్రబాబు నాయుడుగారి వరకు తెలుగు జాతిని ప్రపంచదేశాలలో గుర్తించబడేలా కృషి చేశారు. అలాంటి నేపథ్యంలో మరలా ఇవాళ ఈ బడ్జెట్ ద్వారా మనం మన రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుంటున్నాం. ఎందుకంటే మన తెలుగుజాతి చరిత్రను మూలనపెట్టారు, తెలుగుజాతి గౌరవాన్ని మంటగలిపారు.

తెలుగుజాతిని విడదీసే సందర్భంలో జరిగిన సంఘటనలను మీకు తెలియజేస్తాను. రాష్ట్ర విభజన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినపుడు లోక్‌సభ తలుపులు మూసివేసి, లైట్లు ఆర్పి, ప్రత్యక్ష ప్రసారాలు నిలిపివేసి అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారి మద్దతుతో తెలుగువారైన పార్లమెంటు సభ్యులను హీనాతిహీనంగా, ఘోరంగా పిడిగుద్దులు గుద్దారు. అందుకు ప్రత్యక్ష సాక్షి అప్పటి పార్లమెంటు సభ్యులు, ప్రస్తుత శాసనసభ్యులు శ్రీ వేణుగోపాలరెడ్డిగారు. అంత అవమానభారం, అలాంటి అవమానం తెలుగుజాతి చరిత్రలో ఎపుడు కూడా జరగని రీతిలో తెలుగుజాతిని విడదీసిన సంగతి మనందరి హృదయాలలో ఉంది. ఆ విధంగా చెప్పుకోలేని బాధ మన తెలుగు ప్రజలకు కలిగింది. ఏమాత్రం ప్రసారసాధనాలు లేని రోజులలో అంటే 2500 సంవత్సరాల క్రితమే తెలుగు భాషకు మన దేశంలో గుర్తింపు ఉంది. తెలుగు జాతి పేరు చెబితే తమిళనాడు, కర్ణాటక, కేరళ ప్రజలు గౌరవిస్తారు, మన భాషను అత్యంత మధురమైన భాషగా కీర్తిస్తారు. అంత చక్కటి నేపథ్యం కలిగిన మన జాతిని చిన్నాభిన్నం చేసి అపహాస్యం చేసి చివరకు పార్లమెంట్‌లో మన రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులను పిడిగుద్దులు గుద్ది మన సమైక్య రాష్ట్రాన్ని రెండుగా విభజించడం ద్వారా ఏర్పడిన కొత్త రాష్ట్రం మనది. కొత్త రాష్ట్రంలో మనం ఒక చరిత్రను సృష్టిద్దాం.

ఎపుడైనా సంక్షోభం ఏర్పడినపుడే విజయం సాధించాలని, ఆ సంక్షోభం నుంచే మీకు మార్గం కనపడుతుందని, తద్వారా నీవు ఫలితాన్ని సాధిస్తావని మనుషుల్లో ఒక రకమైన ఉత్తేజాన్ని, చైతన్యాన్ని, ఆలోచనను చెప్పిన నాయకులు చంద్రబాబు నాయుడుగారు. అలాంటి మహానుభావుల సారథ్యంలో ఇవాళ మనం ఈ రాష్ట్రంలో రెండో బడ్జెట్‌ను సమర్పించుకోవడం తెలుగుజాతి మరల నూతనమైన చరిత్రను నిర్మించుకుంటున్నాం. నూతన ఆంధ్రప్రదేశ్ రూపకర్త ఎవరంటే చంద్రబాబునాయుడుగారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు నేను

చాలా చిన్నవాడిని. అప్పటి స్వాతంత్ర్య పోరాటం గురించి చరిత్ర ద్వారా, పుస్తకాల ద్వారా తెలుసుకొన్నాం. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరవాత దేశాభివృద్ధికి, ప్రగతికి, కరవు కాటకాల నివారణకు మనం పంచవర్ష ప్రణాళికలను రూపొందించి ఈ దేశాన్ని ముందుకు నడిపించిన నేపథ్యం ఉంది. అదేవిధంగా ప్రస్తుత మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దశ, దిశ చూపడంతోబాటు నిర్మాణాత్మకమైన రాష్ట్రంగా నిర్మించడంకోసం మార్గదర్శకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో యనమల రామకృష్ణుడు గారు బడ్జెట్ ప్రవేశపెట్టారు. దీనిని కూడా చరిత్రగా భావితరాలు గుర్తిస్తాయి. మనం మన పిల్లలకు ఈ విషయాన్ని చెప్పాల్సిన నైతికబాధ్యత మనందరి మీద ఉంది. ఈ బడ్జెట్‌పై ముందుగా ప్రసంగించే అవకాశం నాకు కల్పించారు. రెండో వక్తగా అయితే నేను అన్ని విషయాలను ప్రస్తావించలేను గానీ ఈ బడ్జెట్‌పై ముందుగా ప్రసంగించే అవకాశం నాకు కల్పించారు. డా.అంబేద్కర్ గారి ఆలోచనను, దేశభక్తిని, దూరదృష్టిని, వారు చూపించిన శాంతియుత విధానాన్ని మనమందరం పాటించాలి. వారు స్వాతంత్ర్య పోరాటంలో కర్ర పట్టలేదు, కత్తి పట్టలేదు. ఈ దేశంలో ఉన్న అసమానతల నుంచి సమానత్వాన్ని సాధించేందుకు పూనుకొన్న త్యాగధనుడు అంబేద్కర్ గారు.

...

అలాంటి అంబేద్కర్ గారు చెప్పిన మాట ' నేను కలలు గంటున్న ఆదర్శ సమాజం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల మీద ఆధారపడి ఉంది. ఈ మాటను గౌతమ బుద్ధుడి యొక్క పంచశీల నుంచి డాక్టర్ అంబేద్కర్ గారు అధ్యయనం చేసుకొని, దానిని అన్వయించుకొని మన భారత రాజ్యాంగాన్ని నిర్మించిన నేపథ్యం. బౌద్ధం ద్వారా, గౌతమ బుద్ధుడి ద్వారా సంక్రమించిన ఒక చారిత్రక సత్యాన్ని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేవి ఎల్లప్పుడూ వెల్లివిరియాలి. ఇవాళ ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అయిదు కోట్ల మంది ప్రజల యొక్క జీవన విధానంలో స్వేచ్ఛ ఉండాలి, సౌభ్రాతృ త్వం కావాలి, మరియు సార్వభౌమాధికారం కలిగిన వ్యక్తులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనందరం జీవించాలి, ఇలాంటి ఆదర్శం రావాలంటే Character is most important. ఆ శీలం మీదే మనందరి యొక్క భవిష్యత్తు నిర్మాణం కావాలనే ఒక గొప్ప మాననీయతతో కూడుకున్న మానవ విలువలను ప్రతిబింబించే ఆ మహనీయుడి మాటను మొట్టమొదటగా ఈ బడ్జెట్ ప్రజెంటేషన్‌లో చూపించిన విషయాన్ని నేను జ్ఞాపకం చేస్తున్నాను.

ఇవాళ అనేక పరిస్థితులు ఉన్నాయి. మనకు రాజధాని లేదు. రాజధాని నిర్మాణం కోసం మన నాయకులు భూసేకరణ చేస్తుంటే, ఈ రాష్ట్రంలో రాజధాని నిర్మాణాన్ని తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో నిర్మాణం కాకూడదు అనే ఒకే ఒక్క లక్ష్యంతో భూమిని కబ్జా చేసి, ఆ కబ్జా ద్వారా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాళ్ల జైలు శిక్షను అనుభవించడం అన్నది, యువజన శ్రామిక రైతు అనే పేరుతో నిర్మాణం కాబడిన ఈ కాంగ్రెస్

పార్టీ వాళ్లు, అడుగడుగునా ఈ ప్రభుత్వానికి ఆటంకాలను కలిగించడానికి ప్రయత్నాలు చేస్తున్న విషయాలు మనకు తెలియనివి కావు. ఈ బడ్జెట్ ప్రసంగం ద్వారా మన ముఖ్యమంత్రి గారు, రాజధాని నిర్మాణం కోసం ఏ ప్రాంతాలనైతే ఎంపిక చేశారో, తుళ్లూరు, ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలను ఎంపిక చేసుకొని, బహుశా భారతదేశంలో ఇంతకుముందెన్నడు జరగని విధంగా ప్రజాస్వామ్యయుతంగా, వారిని ఒప్పించి మెప్పించి వారు ఏదైతే ఒక రూపాయి విలువైన భూమిని ప్రభుత్వానికి ఇస్తున్నప్పుడు, వారికి తిరిగి మనం ఏమి ఇవ్వాలనే ఉద్దేశంతో, మీరే చెప్పండని, ఒక సహృద్భావ వాతావరణంలో ఆ భూమిని సేకరించి బహుశా భారతదేశంలో భవిష్యత్తులో మరలా ఎక్కడైనా రాష్ట్రాలు విడిపోతే, అలాంటి విడిపోయిన రాష్ట్రాల వారికి ఒక ఆదర్శంగా ఒక మార్గదర్శకుడిగా ఇవాళ చంద్రబాబునాయుడు గారు ఆ భూమిని సేకరించిన విధానం ఉదాహరణగా ఉంటుందన్న మాటను మనవి చేస్తున్నాను. అలాంటి త్యాగమూర్తులకు ఆదర్శ మూర్తులకు దాతృత్వానికి మారు పేరు మేము. మేము ఏ భూమి మీదనైతే ఆధారపడి జీవిస్తున్నామో ఆ భూమిని ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం, ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం, రాబోయే తరాలైన వేల కోట్ల లక్షల ప్రజానీకానికి ఇది ఒక సౌధంగా ఉండాలనే త్యాగంతో ఈ భూములను ఇచ్చిన ఆ రైతాంగానికి నేను శిరస్సు వంచి తమరి ద్వారా నమస్కరిస్తూ వారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

ఈ బడ్జెట్‌లో దళిత వర్గాల గురించి చక్కగా విపులీకరించారు. నేను కూడా చాలా సందర్భాల్లో దళితుల స్థితిగతుల గురించి, దళిత సామాజిక వర్గాల అంశాలు వచ్చినప్పుడు చాలా సందర్భాలలో నేను ఈ సభ ద్వారా కాకపోయినా, వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి గారితో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాను. వారి మనస్సులో దళితుల పట్ల ప్రత్యేకమైన అభిమానం ఉంది. వారిని ఏదో రకంగా తప్పకుండా ఆదుకోవాలి, ఆనాడు పెద్దాయన డా.ఎన్‌టి రామారావు గారు కూడా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాసన సభ్యులకు చాలా తక్కువ జీతాలు ఉండేవి. ఆనాడు ఉన్న శాసనసభ్యుల్లో ఒక పదిపదిహేను మందిమి కలిసి ఆయన దగ్గరకు వెళ్లాము. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు ఒక్కొక్కసారి అనే వారు మీరు కలెక్టర్ ఆఫీసులకు ఎందుకు వెళ్లుతున్నారు? ఎగ్జిక్యూటివ్ ఆఫీసులకు ఎందుకు వెళుతున్నారు? ఆఫీసుల చుట్టూ తిరగవలసిన పనేంటి మీకు? మీరు ఉండండి, ప్రతి ఆఫీసరు మీ దగ్గరకే వస్తాడు, మీరు నిబద్ధతతో పని చేయండి, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పని చేయండి అని వారు అంటున్నప్పుడు, ఆఫీసులకు వెళ్లకూడదేమో అనే ఒక చిన్న ఆలోచన 1983వ సంవత్సరంలో మాకు కలిగి, అయ్యా మేమందరం చిన్న చిన్న ఉద్యోగాలను చేసుకుంటూ మీ మాటకు మేము స్పందించి, మీ యొక్క గొప్ప సూక్తులకు మేము స్ఫూర్తిని తెచ్చుకొని తెలుగుదేశం పార్టీలోకి వచ్చాము. మీ యొక్క అడుగుజాడల్లో నడవాలని వచ్చాము. ఇది మా నేపథ్యం అన్నప్పుడు మా జీతాలు ఇంత అని చెప్పిన వెంటనే ఆనాడున్న ముఖ్యమంత్రి గారు ఆ తర్వాత నెల నుంచి రూ.7500లుగా మా జీతాలను పెంచడమే కాకుండా, ఆ రోజు మాకు అవసరమైన రైల్వే టికెట్లు గానీ, వారానికి ఒక రోజు తహసిల్దారుకు ఉన్న జీప్‌ను శాసనసభ్యుడికి

ఇచ్చి మీ నియోజకవర్గం మొత్తం తిరగండని, నెలలో నాలుగుసార్లు నాలుగు వారాలు, నాలుగు ఆది శనివారాలు జీప్‌ను మాకు అలాట్ చేసి, ఈ ప్రజాస్వామ్యంలో మాలాంటి వాళ్లు ఎలా నిలద్రొక్కుకోవాలి, ఎలా నడవాలి అన్న గొప్ప మార్గాన్ని చూపించి, ముఖ్యంగా ఆనాడు వెళ్లిన వాళ్లందరం కూడా దళిత సామాజిక వర్గానికి చెందిన వాళ్లం అంటే అప్పటి నుంచి వారికి మా మీద ఒక ప్రత్యేకమైన ప్రేమ ఉండేది, మరి ముఖ్యంగా మా సామాజిక వర్గాల్లో ఉన్న మా స్థితిగతులను గురించి వారు ఎప్పటికప్పుడు తెలుసుకొనేవారు.

అంతేకాకుండా షెడ్యూలు కులాల వాళ్లు మంచి విద్యను ఆశిస్తారు. ఆ రోజుల్లో దళిత పేటల్లో ఎక్కడో ఒకచోట బ్రిటీష్‌వారి కాలంలో కట్టించిన ఒక స్కూల్ ఉండేది, లేకపోతే ఆ పేటను ఆనుకొని అటు దళిత పేటలో ఆదిఆంధ్ర, మాల, మాదిగ, అన్న పేటలకు సరిహద్దులో ఒక స్కూలును బ్రిటీష్ వాళ్లు నిర్మించారు. అలాంటి నేపథ్యంలో మేము వారితో మనవి చేసిన వెంటనే మొట్టమొదట ఈ ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డు కులాల వారికి ప్రత్యేకమైన రెసిడెన్షియల్ స్కూల్స్‌ను పెట్టించారు. అంతేకాకుండా మేమేమో కోనల్లో సముద్ర, నదీ పరిసర ప్రాంతాల్లో ఉండే సామాజిక వర్గానికి చెందిన మాల మాదిగలు షెడ్యూల్డు కులాల వాళ్లం. షెడ్యూల్డ్ తెగల వారైతే అడవి ప్రాంతంలో కొండల్లో కోనల్లో నివసించే గిరిజనుల కోసం కూడా ఆరోజునే ప్రత్యేకమైన రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేశారు. నిజంగా వారు చేసిన పనులను మాటలతో చెప్పలేము. వారికి ఉన్న దూరదృష్టి వారి ఆలోచన ఆ త్యాగం గురించి నేను మాటలతో చెప్పలేను. గొప్ప అనుభూతులు కలిగిన ఆనాటి సంఘటనలు, దానిని దృష్టిలో పెట్టుకొని, ప్రతి సంవత్సరం కూడా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతిసారి షెడ్యూల్డు కులాల వారికి ఒక ప్రత్యేకమైన గౌరవాన్ని ఇచ్చి, ఏదో మాకున్న సామాజిక నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కాకుండా ఈ సామాజిక వర్గం ఒక స్టేటస్‌తో బ్రతకాలి, వాళ్లు కూడా ఈ సివిలైజేషన్‌లో ఒక గౌరవ ప్రదమైన వ్యక్తులుగా ఎదగాలి, అలాంటి ఎదుగుదల కావాలంటే ముందు వీళ్లకు విద్య కావాలని మొట్టమొదట మాకు విద్య కోసం ప్రాధాన్యతనిచ్చి అప్పటి నుంచి ఈరోజు వరకు తెలుగుదేశం ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రజెంట్ చేసినపుడల్లా షెడ్యూల్డు కులాల వారి స్థితిగతులను కాస్త మెరుగుపరిచే విధంగా, విద్యాభివృద్ధిని కాస్త ప్రోత్సహించే విధంగా అన్ని బడ్జెట్‌లలో కేటాయింపులను చూపించడం జరుగుతోంది. ఇది ఒక ఉదాహరణగా తమరికి మనవి చేస్తున్నాను.

సబ్‌ప్లాన్ గురించి గడచిన అనేక సంవత్సరాల నుండి మేము అడుగుతున్నాము. సబ్‌ప్లాన్ కావాలి, సబ్‌ప్లాన్ ద్వారా దళితులకు ఉన్న అన్ని సమస్యలను మేము పరిష్కరించుకుంటామని చెప్పడం జరిగింది. నేను కూడా గతంలో మంత్రిగా ఉన్నప్పుడు చాలా ప్రయత్నాలు చేశాను. నేను ఎంత ప్రయత్నం చేసినా ఆనాటి పాలకులకు, అప్పట్లో ఉన్న పెద్దలకు రుచించలేదు. నేను రెండు సార్లు రిజర్వ్‌బ్యాంకు గవర్నర్ దగ్గరకు కూడా వెళ్లాను. షెడ్యూల్డు కులాలకు సంబంధించిన ఆ సబ్‌ప్లాన్‌తో వచ్చే నిధులను ఈ షెడ్యూల్డు కులాలకు

మూలధనంగా పెట్టి, దానినే మేము తీసుకుంటున్న ఋణాలకు అన్వయించాలి. అది ఎవరైనా రిక్షా కార్మికుడిగా ఉండి ఒక రిక్షా కొనుక్కోవాలన్నా, వ్యవసాయదారుడు ఒక ట్రాక్టర్‌ను కొనుక్కోవాలన్నా, ఇంకా కాస్త పరిణతి చెంది నేను నాలుగు ట్యాక్సీలను కొనుక్కొని ఆ ట్యాక్సీల ద్వారా నా జీవనయాత్రను సాగిస్తానన్నా, లేక ఎవరైనా ఒక హోటల్‌ను పెట్టాలన్నా, రెస్టారెంట్లను పెట్టుకోవాలన్నా, ఏవైనా వాహనాలను కార్లు బస్సులను కొనుక్కోవాలన్నా, లేక మరేవైనా ఇతరత్రా ఇండస్ట్రీస్‌ను స్థాపించాలన్నా, లేక కాంట్రాక్ట్ పనుల కోసం ఉపయోగించే జేసీబీలను గానీ ఇతర యంత్ర సామగ్రిని కొనుక్కోవాలనుకున్నప్పుడు, బ్యాంకు వాళ్లు మా దగ్గర నుండి ష్యూరిటీలు కావాలంటున్నారు. ష్యూరిటీలకు సంబంధించిన డబ్బులు మా దగ్గర లేవు. ప్రభుత్వాలైతే ప్రకటిస్తున్నాయి. ప్రకటిస్తున్నారు తప్ప అక్కడ బ్యాంకుల దగ్గరకు వెళ్లితే మమ్మల్ని చాలా నిర్లక్ష్యంగా చూస్తు, కొన్ని సందర్భాల్లో మాకు సరైన ఆదరణ సరైన రెస్పెక్ట్ లేక వెనక్కు వచ్చిన పరిస్థితులు చాలా ఉన్నాయి.

అలాంటి సందర్భంలో ఏవైతే ఈ సబ్‌ప్లాన్ క్రింద వస్తున్న నిధులు ఉన్నాయో, ఆ నిధులను మా గ్యారంటీ క్రింద ప్రభుత్వమే చూపించి మీరు అలాంటి ఆర్థిక పరమైన ప్రోత్సాహాన్ని మాకందరికీ అందించండి అన్న మాటను మేము అడిగితే, ఆరోజు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు, మీ రాష్ట్ర ప్రభుత్వం ఆ మాదిరిగా ఒక జీఓను గానీ ఒక చట్టాన్ని గానీ చేసినట్లయితే, మేము తప్పకుండా దానిని అమలు చేస్తామనే మాటను చెప్పారు. కానీ ఇవాళ ప్రవేశపెట్టిన మా బడ్జెట్‌లో మా మంత్రి గారు సబ్‌ప్లాన్ ద్వారా వచ్చిన ప్రతి పైసాను వారి సంక్షేమం కోసం వారి సౌభాగ్యం కోసం వెచ్చిస్తామన్న మాటను ఏదైతే వారు చెప్పారో, నిజంగా ఇవాళ యావత్తు 13 జిల్లాలో ఉన్న దళిత వర్గాలు ప్రతి ఒక్కరూ కూడా హర్షించారు. అదే విధంగా దళితులు, గిరిజనవర్గాలే కాకుండా, బలహీనవర్గాలకు కూడా సబ్‌ప్లాన్ అనే మాటను ఈ బడ్జెట్‌లో ప్రస్తావించడం మూలాన ఇవాళ బీసీవర్గాలకు వాళ్ల జీవితానికి కూడా ఒక రకమైన భరోసా ఏర్పడింది. వాళ్లకు కూడా ఇవాళ అన్నిరకాలైన చేతివృత్తులు కనుమరుగైపోయాయి. ఎవరికి వాళ్లం పోటీతత్వంతో అనేక రకాలైన కార్పోరేట్ వ్యవస్థలు ఇతరవర్గాలు వచ్చి ప్రతి పనిని ఒక వ్యాపారాత్మకంగా లాభసాటిగా చూసుకొని చేతివృత్తి పనుల మీద ఆధారపడిన వారి జీవనవిధానానికి విఘాతం సృష్టిస్తున్న తరుణంలో, మా మంత్రిగారు బలహీనవర్గాలకు కూడా సబ్‌ప్లాన్‌ను మేము తీసుకొస్తాం, తద్వారా వాళ్ల యొక్క జీవన విధానంలో ఒక మార్పు, ఆర్థిక పరమైన పురోభివృద్ధి వారి వృత్తుల ద్వారా తీసుకురావడానికి వాళ్లకు కూడా సహకరిస్తామన్న మాట ఏదైతే చెప్పారో, అది మాకు ఎంతో ఊరటనిచ్చింది, అది మాకెంతో ఆనందాన్ని ఇచ్చిందనే మాటను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

...

మాకు కూడా ఒక ఆశ ఉండేది. నేను కూడా ఎప్పుడో చిన్నతనంలో బాగా చదువుకోవాలనే కాంక్ష ఉండేంది. కానీ, నా కుటుంబం బీదరికంతో మగ్గిన నేపథ్యంలో ఎక్కువగా చదువుకోలేకపోయాను. అయితే, మా పిల్లలైనా బాగా చదవుకోవాలనే ఆశ ఉండేది. ఈనాడు

చదువు ఉంటేనే మనుగడను సాధించగలమనే దృఢ సంకల్పంతో ప్రజానీకం ఉంది. ఉదాహరణకు చిన్న స్థాయి నుంచి ఐ.ఏ.ఎస్. స్థాయి వరకు ఎదిగిన బీదరికపు కుటుంబాలు కూడా మన దేశంలో చాలా ఉన్నాయి. ఆ ఐ.ఏ.ఎస్. అధికారుల నేపథ్యమేమిటో మాకు తెలుసు. వారినే ధ్యేయంగా పెట్టుకుని పయనించడం వల్ల ఎక్కువగా చదువుకోని నేను రెండు పర్యాయాలు రాష్ట్ర మంత్రిగా, మరో రెండు పర్యాయాలు జిల్లా స్థాయిలోనూ ప్రాతినిధ్యం వహించడం జరిగింది. అందుకు గల ప్రధాన కారణం కేవలం కొద్దిపాటి విద్యే.

అధ్యక్షా, అప్పటి నుంచి నాలో ఒకటే ధ్యేయం ఉండేది. తప్పకుండా కడు బీదవాడు కూడా ఇతర దేశాలకు వెళ్లి ఉన్నత విద్యనభ్యసించాలనే దృఢ సంకల్పం ఉండేది. ఆనాడు ఎవరైతే బరోడా మహారాజ్ గారు డా.బి.ఆర్.అంబేద్కర్ గారికి స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పించి ఇతర దేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే విధంగా దోహదపడ్డారో తద్వారా డా.బి.ఆర్.అంబేద్కర్ గారు ఉన్నత విద్యనభ్యసించి స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత తన సామాజిక వర్గమేదైతే ఉందో ఆ వర్గ అభివృద్ధికి గానీ, నిమ్న కులాలకు గానీ, అణగారిన వర్గాలకు గానీ, బీద, పేదరికంతో జీవితం కొనసాగిస్తున్న వారికి అండగా ఉండి, వారికి ప్రతినిధిగా ఉండడం మూలానే దేశం ఈనాడు సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండడానికి గల కారణం. అందరం ఇవాళ ఒకే చోట కూర్చొని సమానత్వంతో, సౌభ్రాతృత్వంతో ఉన్న మనుషులతో మనం ముందుకు సాగుతున్నామంటే డా.బి.ఆర్.అంబేద్కర్ గారికి తగినటువంటి విద్య లభించడంవల్లనే అన్న విషయాన్ని ఈ సందర్భంగా నేను తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, "అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి" అనే ఒక పథకాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ, మా దళిత వర్గాలకు సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామాల్లో చైతన్యంతో ఉండమని, ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకోమని, నిత్యం పేపర్లు చదవమని చెబుతున్నాను. అందుబాటులో దినపత్రికలు లేకుంటే, దగ్గర్లోని గ్రంథాలయాలకు వెళ్లండి. మండలాఫీసులకు వెళ్లండి. ప్రభుత్వం అణగారిన వర్గాలకు, దళిత, పేద, బలహీన వర్గాల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టే పథకాల గురించి తెలుసుకోమని చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ద్వారా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలు అందుకోవాల్సిన ఆగత్యం ఉంది. తద్వారా పేదింటి బిడ్డ కూడా విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యనభ్యసించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తోంది. దళితులకు, బీద,బడుగు,బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకునేందుకు అవసరమైన అన్ని కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. గత ప్రభుత్వాల కాలంలో దళిత వర్గానికి చెందిన ఐదుగురు విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనిచ్చి విదేశీ విద్యనభ్యసించే అవకాశం ఉండేది. కానీ, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతికాలంలోనే అంటే తొమ్మిది మాసాల్లోనే 18 మంది దళిత విద్యార్థులకు విదేశాలకు వెళ్లి విద్యనభ్యసించేందుకు అవకాశం కల్పించే ప్రక్రియ కొనసాగుతోంది. గత ప్రభుత్వ కాలంలో కేవలం ఐదుదేశాలకు మాత్రమే పేద విద్యార్థులు వెళ్లి

చదువుకునే అవకాశం ఉండేడిది. అది కూడా కేవలం ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యకు మాత్రమే పరిమితమై ఉండేది. కానీ, ఈ ప్రభుత్వంలో డిప్లొమో కోర్సు దగ్గర్నుంచి ఫార్మసీ, ఇంజనీరింగ్, మెడిసిన్, పి.జి. పి.హెచ్.డి.వంటి కోర్సుల్లో విద్యనభ్యసించేందుకుగాను ప్రపంచంలోని సుమారు 18 దేశాలకు వెళ్లేందుకు మార్గాన్ని సుగమం చేసింది. అంతటి ప్రోత్సాహాన్ని అందించిన గౌరవ ముఖ్యమంత్రి గారిని, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతి ఒకరు అభినందించక తప్పదు. ఈ సందర్భంగా నేను నా సామాజిక వర్గానికి, దళిత వర్గానికి, గిరిజన ప్రజానీకానికి సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం చేయూతనిస్తోంది కాబట్టి చైతన్యవంతులవ్వండి. ఉన్నత సమాజ స్థాపన కొరకు మీరంతా కృషి చేయండి. నవ సమాజ స్థాపనకు పూనుకొనండని ఈ సందర్భంగా సభ ద్వారా నేను దళిత సామాజిక వర్గానికి పిలుపునిస్తున్నాను.

అధ్యక్షా, గత ప్రభుత్వ కాలంలో కూడా సంక్షేమ పథకాలు ఉండేవి, ముఖ్యంగా విద్యకు సంబంధించి పరిమితంగా రెండు నుంచి నాలుగైదు లక్షల రూపాయలను పేద విద్యార్థికి ఉన్నత చదువుల నిమిత్తం ఇచ్చే సౌకర్యం ఉండేది. కానీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు పది లక్షల రూపాయలను బ్యాంకు రుణం ద్వారా మరో ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వమే అందించి అవసరమైతే పరిమితికి సంబంధించిన రూల్స్‌ను సడలించి పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు దోహదపడుతోంది. గత ప్రభుత్వ హయాంలో 60-70 శాతం మార్కులు వచ్చే విద్యార్థికే ఉన్నత విద్య చదువుకునే అవకాశం ఉండేది. ఆ శాతాన్ని కూడా తగ్గించి పేద విద్యార్థి ఉన్నత చదువుకు ప్రభుత్వం దోహదపడేందుకు సిద్ధంగా ఉంది. తద్వారా ప్రభుత్వానికి మరింత మంచి పేరు వచ్చేందుకు అవకాశం ఉందనే విషయాన్ని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. షెడ్యుల్డు కులాల సంక్షేమానికి గాను ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న పథకాలను, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సభ ద్వారా దళిత వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్డు కులాలకు చెందిన ప్రజానీకం సుమారు 84 లక్షల మంది ఉండగా, అందులో 17% మా దళితులున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1450 సంక్షేమ హాస్టల్స్ నందు 1 లక్ష 45 వేల మంది షెడ్యూల్డు కులాల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అదేవిధంగా 177 గురుకుల పాఠశాలలున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నందు పేర్కొనబడిన "నిర్బంధ విద్య" కు అనుగుణంగా సమాజంలో ప్రతి ఒకరికి విద్య అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి ఆ కార్యక్రమాన్ని అమలుచేయాలనే ఒక ఆలోచన మన రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నట్టుగా తెలుస్తోంది.

అధ్యక్షా, 1983-84వసంవత్సర కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు సంక్షేమం కొరకు రూ.370.00 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఆనాడే దళిత వర్గాల సంక్షేమానికి గాను ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితుడినయ్యేవాడిని. ఈనాడు సుమారు రూ.3,000.00 కోట్లను సంక్షేమం కొరకు ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించడం శుభపరిణామం. అందుకు గాను దోహదపడిన రాష్ట్ర

ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, ఆర్థికశాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారిని మా దళిత, బడుగు, బలహీన, గిరిజన ప్రజానీకం తరఫున సభాముఖంగా అభినందిస్తున్నాను. ఇటువంటి బృహత్తర కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ముందుకు నడుస్తున్న ఈ తరుణంలో ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలనే కృతనిశ్చయంతో ప్రతిపక్షపార్టీ సభ్యులున్నట్టుగా తెలుస్తోంది. ఎందుకంటే గత నాలుగు రోజులుగా సభలో జరుగుతోన్న పరిణామాల బట్టి ఎవరికైనా తెలుస్తోంది. మాలాంటి వారికెంతోమందికి సభలో ప్రభుత్వ పథకాల గురించి, ప్రభుత్వ కార్యక్రమాల గురించి మాట్లాడాలనే ఆసక్తి ఉంది. ఎందుకంటే బడ్జెట్ సమావేశాల అనంతరం ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను మారుమూల గ్రామాలకు తీసుకెళ్లాల్సింది మనమే. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదవాడికి, దళిత సామాజిక వర్గానికి, గిరిజన వర్గానికి అందేట్లుగా చూడాల్సిన బాధ్యత మనపైనే ఉంది. మాట్లాడే అవకాశం కల్గకూడదనేదే ప్రతిపక్షపార్టీ సభ్యులు ధ్యేయంగా పెట్టుకున్నారు. ఎందుకంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే భయం గుప్పిట్లో ప్రతిపక్షపార్టీ నాయకుడు ఉన్నట్టుగా స్పష్టంగా తెలుస్తోంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: సూర్యారావు గారు, దయచేసి ప్రసంగాన్ని త్వరగా ముగించండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): అధ్యక్షా, తమరి దయ, మా అదృష్టం. మరి కొంత సమయం ఇస్తే బాగుంటుంది. బడ్జెట్‌పైన జరుగుతున్న చర్చను అడ్డుకునే ప్రయత్నాన్ని ప్రతిపక్షపార్టీ సభ్యులు చేశారు. కానీ, నా ప్రసంగం ద్వారా ప్రతిపక్షపార్టీ సభ్యులకు ఒక సంకేతం పంపించాలని నేను భావించాను. అందుకే మరి కొంత సమయాన్ని ఇచ్చినట్లైతే, నా ప్రసంగాన్ని కొనసాగిస్తాను. ఎందుకంటే బడ్జెట్‌పైన మాట్లాడడమంటే చెరుకుగడ తిన్నంత తీపిగా ఉంటుంది. చెరుకుగడ తినే కొద్దీ తీపి పెరుగుతుంది. మీకు కూడా బాగా తెలుసు. కృష్ణా జిల్లా అవనిగడ్డ ప్రాంతంలో చెరుకుతోటల పెంపకం ఎక్కువగానే ఉంటుంది. చెరుకుగడ నమిలేకొద్దీ అందులోని తీపిదనం ఎక్కువగా వస్తుంటుంది. అదేవిధంగా బడ్జెట్‌పైన కూడా ఎంత చెప్పినా తరగనటువంటి సబ్జెక్ట్. ఈ బడ్జెట్ మాకొక ఇన్స్పిరేషన్‌నిస్తోంది. నాలాంటి కష్టజీవులకు, నాలాంటి చిన్న స్థాయినుంచి వచ్చిన సామాజిక వర్గానికి చెందిన కోట్లమందికి ఈ బడ్జెట్‌లో ఉన్న ఔనత్యాన్ని, గొప్పతనాన్ని వారందరికి తెలియజెప్పాల్సిన నైతిక బాధ్యత నాపైన ఉంది.

అందువల్ల మీరు అనుమతిస్తే నా ప్రసంగాన్ని కొనసాగిస్తాను. రైతాంగం గురించి ప్రస్తావించాల్సిన అంశాలు నా ముందున్నాయి. ఇందాక ప్రతిపక్షపార్టీ నాయకుడు ఒక గంట సమయం రైతాంగం పేరుతో ఎర్రచందనం దొంగల గురించి ప్రస్తావించారు. పేరుకేమో రైతులు, రైతులు అంటున్నాడు కానీ ప్రజానీకం జగన్మోహన్ రెడ్డి గారు రైతుల గురించి మాట్లాడుతుంటే అధికారపక్షం అడ్డుకుంటోందనే సంకేతాలు బయటకి వారు పంపే ప్రయత్నం

చేశారు. బయటి ప్రజానీకం కూడా అదే నిజమేనేమోననే భావనలో ఉంటుంది. కానీ, రైతు సంక్షేమం గురించి జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడింది కాదు. ఎర్రచందనం దొంగల గురించి వారు మాట్లాడారు. పోలీసులు తరమడం వల్ల దొంగలు విడిచిపెట్టిపోయిన ఎర్రచందనం దుంగల విలువ సుమారు వెయ్యి కోట్ల రూపాయలుంటుంది. అసలు వాళ్లు గత ఇరవై, ముప్పై సంవత్సరాలుగా సాగిస్తోన్న ఆ కార్యక్రమాల ద్వారా వేల, లక్షల కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టారు. దానికంతటికి జగన్మోహన్ రెడ్డి గారు వారసుడు. అలాంటి వారు, రైతుల సంక్షేమం గురించి మాట్లాడుతున్నారంటే ఎలా నమ్మమంటారు? ప్రభుత్వానికి ప్రతి విషయంలో అడ్డంకిగా మారుతున్నారు గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకులు. ఇది ఏ మాత్రం సమంజసంగా లేదు.

అధ్యక్షా, ప్రతి మాటకు ముందు, "మీకు ముందు, మీకు ముందు" అని జగన్మోహన్ రెడ్డి గారు పదే, పదే చెబుతున్నారు. అంటే మనకంటే ముందు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికంటే ముందుగా జగన్మోహన్ రెడ్డి గారేమైనా రాష్ట్రాన్ని పరిపాలించారా? శాసనసభకు సంబంధించి ఇంతకుముందు ఈయనేమి ఎలెక్టెడ్ రెప్రజెంటేటివ్ కాదు కదా? చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికంటే ముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలున్నాయి. ఆ ప్రభుత్వాల వైఫల్యాల గురించి మేం చెబుతుంటే, జగన్మోహన్ రెడ్డి గారు మరియు వారి టీమ్ సభ్యులు అడ్డు తగిలే ప్రయత్నం చేయడం ప్రతి నిత్యం సభలో జరుగుతోంది. ఇది ఏమాత్రం సమంజసం కాదు.

...

కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను మేము ప్రస్తావిస్తుంటే, విజ్ఞులైనటువంటి ఈ ఆంధ్రప్రదేశ్‌లోని పెద్ద పెద్ద మేధావుల్లారా, గొప్ప గొప్ప జర్నలిస్టుల్లారా మిమ్మలందరినీ ప్రార్థిస్తున్నాను అంటూ మాట్లాడుతున్నారు. మేము గత ప్రభుత్వాల పనితీరును ప్రశ్నిస్తుంటే, ప్రభుత్వాల లోపాలపై మేము ప్రస్తావిస్తుంటే, ఆ గత ప్రభుత్వాల వత్తాసు ఈ జగన్మోహన్‌రెడ్డి ఎందుకు తీసుకుంటున్నారు?

ఈ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజానీకం అందరికీ ఈసభ ద్వారా మనవి చేస్తున్నాను. వీరొక దోపిడీదారుడు. వారి తండ్రి చనిపోతే, తండ్రి శవంపై ఈ రాజ్యాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతో భయానకమైన, వికృత అనాలోచిత ప్రవర్తన కలిగిన వ్యక్తి ఈ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి. వీరి గురించి అవసరం అనుకుంటే మనందరం కూడా ప్రతి గ్రామ, మండల, జిల్లా స్థాయిలోకి ఇటువంటి వ్యక్తి విషయాన్ని తీసుకెళ్లాలి, వీరి తండ్రిగారు కూడా నాకు తెలుసు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సూర్యారావు గారూ.... చాలా సమయం అయ్యింది.

శ్రీ జి.సూర్యారావు(రాజోలు): ఒక్క పది నిమిషాల్లో ముగిస్తాను. వారి తండ్రిగారు 1978లో శాసనసభ్యులుగా ఎన్నికయ్యేసరికి నేను సమితి అధ్యక్షునిగా ఈ రాష్ట్ర రాజకీయాల్లో అడుగు పెట్టాను. చంద్రబాబునాయుడుగారు రాజశేఖరరెడ్డిగారు చాలా మంచి స్నేహితులు.

శాసనసభ వాయిదా పడగానే వారిద్దరూ కలసి వెళ్లేవారు. సభకు వచ్చేటప్పుడు కూడా వారిద్దరూ ఒకే కారులో వచ్చేవారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః రాజేంద్రప్రసాద్ గారూ,

( ఈదశలో మాట్లాడేందుకు సభ్యులు శ్రీ ఎ.రాజేంద్రప్రసాద్ గారు తమ స్థానం నుండి లేచారు.)

శ్రీ జి. సూర్యారావు (రాజోలు)ః ముగిస్తున్నాను సార్., నేను కూడా మా మత్యకార్మికుల గురించి మాట్లాడదామనుకున్నాను. మాకు సంబంధించిన పాడి, పశుసంపద పరిశ్రమల గురించి మాట్లాడుదామనుకున్నాను. ఎన్నోవిషయాలు మాట్లాడాలనుకున్నాను. ఏదేమైనా మాట్లాడేందుకు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సృష్టి నిర్మాణం చాలా గొప్పది. ఈ సృష్టిని ఎవరు నిర్మించారో ఎవరికీ తెలియదు. ఈ సృష్టిలో కొన్నిచోట్ల నదులు, కొన్నిచోట్ల సముద్రాలు, మరికొన్ని చోట్ల పర్వతాలు ఏర్పడ్డాయి. నేను కూడా మూడున్నర సంవత్సరాలపాటు రాయలసీమ ప్రాంతం అనంతపురం జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రిగా పనిచేశాను. నాజీవితంలో మొదటిసారిగా అనంతపురం జిల్లాను చూస్తున్నప్పుడు హృదయం దహించేసేది. అటువంటి కరువు ప్రాంతానికి.. నదుల్ని, పర్వతాల్ని మనం పుట్టించము. మా కోనసీమలో పర్వతం లేదు కావాలి అనుకుంటే నాకు ఎక్కడి నుంచి వస్తుంది రాదు. మా కోనసీమంతా సస్యశ్యామలమైన ప్రాంతం ఎటుచూసినా నదులు, నీరు సముద్రం సహజ సిద్ధమైన ప్రకృతి అందం ఉంటుంది. ఈ అందం మరొకచోటుకు రావాలంటే వీలుపడదు. ఆ దేవుడు అలా సృష్టించాడు. పూర్వకాలంలోనే ప్రపంచంలో ఐరావతం అనేటువంటి డెల్టా ప్రాంతం బర్మాదేశంలో ఉండగా, రెండవ డెల్టా కోనసీమ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః రాజేంద్రప్రసాద్ గారు... మాట్లాడండి.. మంత్రిగారు సమాధానం చెప్పాలి. మాట్లాడాలి...

శ్రీ జి. సూర్యారావు(రాజోలు)ః ఉండండి అధ్యక్షా, ముగిస్తున్నాను. నేను సబ్జెక్టులోకి వెళ్లడం లేదు. ప్రతిభూమినీ సస్యశ్యామలం చేయాలనీ సాగులోకి తీసుకురావాలనీ, అంధ్రప్రదేశ్ ఏర్పడిన వెంటనే ఏదో ఉబలాటంగానో, ఆర్భాటంకోసమో కాకుండా.. కేవలం ఒకే ఒక్క ప్రాజెక్ట్ .. అదే పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం. 2004వ సంవత్సరంలో వాళ్ల తండ్రి ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రంలోని నదులనులన్నింటినీ అనుసంధానం చేస్తామన్న సందర్భంలో సంపాదించిన డబ్బు తిరిగి మరలా కోర్టులకు కట్టే నేపథ్యం కలిగిన వ్యక్తి ఈ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారికి రైతుల గురించి మాట్లాడే హక్కు ఎక్కడిదండి ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః రాజేంద్రప్రసాద్ గారు..

శ్రీ జి.సూర్యారావు (రాజోలు)ః పట్టిసీమనేది రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు అత్యంత జీవనాడి. మనకున్న 13జిల్లాలైనా కొన్ని లక్షల సంవత్సరాలపాటు, ఎప్పటికీ కలిసి ఉండాలని నా అభిలాష తపన. మాప్రాంతం నుండి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు దాటి రాయలసీమకు వెళుతుంటే, ఎప్పటికైనా రాయలసీమ సోదరులు మేము అందరం కూడా కలిసి ఉన్నాం, అభివృద్ధిలోకి తీసుకెళ్లాం... తెలుగుదేశం 17సంవత్సరాల్లో ....

(ఈ దశలో సభ్యులు శ్రీ ఎ. రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడేందుకు తమ స్థానం నుండి లేచారు. )

శ్రీ జి.సూర్యారావు (రాజోలు)ః ఒక్కనిమిషం అధ్యక్షా, ఆనాడు బ్రిటీష్‌వారు.. నేను రాసుకున్న కాగితం కనబడటం లేదు.. చేయి బాగులేదు..

(సభలో నవ్వులు )

అటువంటి ప్రాంతానికి పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా చంద్రబాబునాయుడుగారు ఒక చక్కని దూరపుచూపుతో రాయలసీమ ప్రాంతానికి మిగులు జలాలను తీసుకెళతాను అంటుంటే, దానిని అడ్డుకోవడం అనేది వారికి సబబు కాదు. అందుచేత.... ( మైక్ కట్)

శ్రీ ఎ.రాజేంద్రప్రసాద్ (తెనాలి)ః అధ్యక్షా ఈరోజు..

శ్రీ జి.సూర్యారావు (రాజోలు)ః ఇలాంటి నేపథ్యంలో ఈ రాష్ట్రానికి బడ్జెట్ సమర్పించిన పెద్దలు రామకృష్ణుడు గారిని నేను హృదయపూర్వకంగా గౌరవిస్తున్నాను. అభినందిస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రయోజనాల్ని కాపాడాలి. అధికారాలు మనకు శాశ్వతం కాదు. మనకు ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు రాష్ట్రానికి కావల్సిన ప్రగతి కోసం పునాది వేయాలనే దూరదృష్టి కలిగిన మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిని నేను హృదయపూర్వకంగా గౌరవిస్తున్నాను. అదేవిధంగా సర్వేజనా సుఖినోభవంతు. ప్రతిఒక్కరు శాంతి, సంతోషాలతో సుఖజీవనం సాగిస్తూ పంతానికి పట్టింపులకు పోకూడదని కోరుకుంటున్నాం. మనం మొట్ట మొదటి చరిత్రను అ.. అనే అక్షర క్రమంతో మొదలుపెట్టి రాస్తున్నాం. ఈ ఆంధ్రప్రదేశ్‌కు చాలా రాయాల్సి ఉంటుంది. ఈ ఆంధ్రప్రదేశ్‌కు ఒక చరిత్రను సృష్టించాం, మన దురదృష్టం ఏమంటే మనం విడిపోయాం. ఆ విడిపోవడం కూడా అవమానంతో విడిపోయాం. అనేక రకాలైన పౌరుషాలు మనలో ఉండాలి. ఒక తపన ఉండాలి. కొత్త రాజ్యాన్ని నిర్మించుకోవాలనే ప్రభుత్వ ఆలోచనకు భిన్నంగా ప్రతిపక్షంవారి ఆలోచన ఉంది. ఆ ఆలోచనను విరమించుకోవాలని కోరుతున్నాను. వారు నూతన ఆలోచనలతో, నూతన శక్తితో తిరిగి సభకు రావాలని కోరుకుంటున్నాను. ఈ రాష్ట్ర

ప్రయోజనం, రాష్ట్ర ప్రగతికి దోహద పడే విధంగా వారి ప్రవర్తన ఉండాలని కోరుకుంటున్నాను. రాష్ట్రాన్ని నడిపించాలంటే శక్తి ఉండాలి. నూతన ఆలోచనా పద్ధతులు వారిలో కలగాలి. మనందరం కలిసి సభలో ఉండాలంటే వారి ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి. వారి మనసులో మార్పు రావాలి. అధికారంలో ఉన్నంతకాలం దోచుకోవాలి, దోచుకొని దాచుకోవాలి.....

(ఈ దశలో మైకు కట్ చేయబడింది. )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఆర్థిక మంత్రిగారు మాట్లాడాలి...

(తిరిగి మైకు ఇవ్వబడింది. )

శ్రీ జి.సూర్యారావు(రాజోలు): వాళ్ల నాన్న గారు 25 సంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి అయ్యారు. వారి తండ్రి ముఖ్యమంత్రిగా పనిచేసిన అయిదు సంవత్సరాలలో వారి తండ్రిని ఎంత ఇబ్బందులు పెట్టారో మానసికంగా వారి తండ్రిని హింసించారు, అవమానించారు. Humiliationలో పెట్టారు. పరోక్షంగా గానీ, ప్రత్యక్షంగా గానీ ఎన్నో ఇబ్బందులు పెట్టారు. వారి తండ్రిగారు ఇన్ని మాటలు పడడానికి జగన్మోహన్‌రెడ్డి కారణం. అటువంటి జగన్మోహన్ రెడ్డి మనసులో ఆ భగవంతుడు మార్పు తీసుకురావాలని ఈ రాష్ట్ర ప్రగతికి, ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలాగా, ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనం జరిగేలాగా, భగవంతుడు అటువంటి మనస్సు ఇవ్వాలని వారిలో మార్పు తీసుకురావాలని అటువంటి మనసును భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ తమ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. రాజేంద్రప్రసాద్ (తెనాలి): అధ్యక్షా ఈరోజు బడ్జెట్‌పై ప్రసంగించే అవకాశం కల్పించినందుకు తమకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రతిపక్షం వారు చర్చల్లో పాల్గొనకుండా సభను సభాధ్యక్షులను ధూషించి బయటకు వెళ్లిన పద్ధతి అప్రజాస్వామికం చాలా బాధాకరంగా ఉంది. రాష్ట్రాభివృద్ధి గురించి చర్చించాల్సిన ఈ అగస్ట్‌హౌస్‌లో రాష్ట్ర ప్రజలు సిగ్గు పడేవిధంగా మన ప్రతిపక్ష సోదరుల యెక్క ప్రవర్తన ఉంది. ఇది అతి ఘోరాతి ఘోరం. ఒక దుస్సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టినట్టుగా కనిపిస్తోంది. ఎందుకంటే, మేము గతంలో ఈ సభలో సభ్యులుగా ఉన్నాం. ఎవరన్నా సభలో మాట్లాడే సమయంలో ఆ మాటలు కష్టమైనా, నష్టమైనప్పటికీ ఓపిగ్గా వింటూ ఉండేవారం. ఒక్కొక్కసారి ఆ మాటలు బాధాకరంగా ఉన్నప్పటికీ విని ఆ తరువాత ఆ మాటలపై స్పందించే వారం. కానీ ఇప్పుడు వచ్చిన శాసనసభ్యులు ఏరకమైన సంప్రదాయంతో వచ్చారో నాకు తెలియదు.

…

ఒక రన్నింగ్ కామెంట్రీ అనేది సైమల్టేనియస్‌గా జరగటం చాలా బాధాకారం. ఏదైతేనేమి ఈ రాష్ట్రాభివృద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు, అదేవిధంగా మన ఆర్థికశాఖామంత్రిగారు అత్యంత సమర్థులు. ఈ రాష్ట్రాన్ని ఏరకంగా ముందుకు తీసుకెళ్లాలని, ఏయే అంశాలలో ప్రాధాన్యత ఇవ్వాలని, అవి ప్రజలకు ఉపయోగపడే విధంగా, ప్రజల అభివృద్ధిని కోరుకుంటూ చేసిన బడ్జెట్‌గా ఈ బడ్జెట్‌ను మనం చెప్పుకోవచ్చు. దీనిని ఒక రకంగా చెప్పాలంటే ethics of economics అని అనిపిస్తోంది. ప్రత్యేకంగా ఈ మాటను ఎందుకని అన్నానంటే, ఈ బడ్జెట్‌లో విజన్‌కు సంబంధించి పొందుపరచిన అంశాలను మనం గమనించినట్లయితే, దారిద్ర్యాన్ని నిర్మూలించడం, ఆర్థిక, సామాజిక అసమానతలను తగ్గించడం, ఆరోగ్యప్రదమైన సంతోషమయ సమాజానికి దారిచూపడం అనేవి మన ప్రధాన లక్ష్యాలని చెప్పకుంటూ, 2020 కల్లా ఈ రాష్ట్రాన్ని భారతదేశంలో మూడవ స్థానానికి తీసుకెళ్లాలనే ఒక తపన ఈ బడ్జెట్‌లో చాలా స్పష్టంగా కనపడుతుంది. కానీ ఇదే సందర్భంలో, ఇవాళ all over the World చూసినట్లయితే ప్రపంచంలో ఆర్థిక సరళీకృత విధానాలను, ఎప్పుడైతే మనం గ్లోబలైజేషన్ కాన్సెప్ట్‌ని ఈ భారతదేశంలో యాక్సెప్ట్ చేశామో, అప్పటినుంచీ ఈ స్పీడు యుగంలో రకరకాల మోడ్స్, మిషన్స్, గ్రోత్ ఇంజన్స్ ఇవాళ మనముందు కనపడే అంశాలు. ప్రతీ అంశాన్ని కూడా ప్రజల అభివృద్ధికి ఉపయోగపడుతుందా లేదా చూడాల్సిన ప్రధాన బాధ్యత పాలకుల మీద ఉంది. ఎందుకంటే పేదరికంలో పుట్టడం అనేది సహజం, కానీ పేదరికంతో మరణించడం అనేది చాలా బాధాకరం. ఎందుకంటే, This poverty is not created by God but, is created by human beings. It is the responsibility of any Government, whoever in the Government to eradicate poverty. ఈరోజున ఈ ప్రభుత్వం మీద ఆ లక్ష్యం మరియు బాధ్యత ఉంది అన్నట్టుగా ప్రతీ అంశంలో కూడా కనపడుతుంది.

ఈరోజున బడ్జెట్‌ని మనం ఒకసారి పరిగణనలోకి తీసుకుంటే, నేను ఎక్కువ సమయం తీసుకోను గాని, చాలా క్లుప్తంగా చెబుతాను. ఈరోజు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విధానాన్ని మనం ఒకసారి గమనిస్తే, ప్రస్తుత సంవత్సరం రూ.1,13,049 కోట్లు అయితే గత సంవత్సర బడ్జెట్ రూ.1,11,823 కోట్లు. కేవలం 1.1 శాతం తేడాతో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. But there is a specialty in this budget and it is very clear. Sir, in this budget there is financial discipline. క్రమశిక్షణతో కూడిన బడ్జెట్. Zero based budget. Zero based budget అంటే allocationsను బట్టో, increasesను బట్టో, లేక గత సంవత్సరంలో ఉన్న increasesను బట్టో, decreasesను బట్టో, లేకపోతే ప్లానింగ్‌ను బట్టో, లేకపోతే వాళ్ల పంపించినదాన్ని బట్టో ఎంతో కొంత పెంచడమో, తగ్గించడమో సహజంగా చేస్తుంటాం. కానీ, whenever you see the Zero Based Budget, it has a prime responsibility to scrutinize. అన్ని అంశాలను కూడా పరిశీలనలోకి తీసుకుని, ఎక్కడ నిజంగా అవసరముంది, ఎక్కడ ఖర్చు తగ్గించుకోవచ్చు, ఏరకంగా ఖర్చు తగ్గించుకోవచ్చు అనే నేపథ్యంలో ఈరోజు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్టు చాలా స్పష్టంగా కనపడుతుంది. ఎందుకంటే ఈరోజున ఉన్న తేడా చాలా తక్కువ. గత సంవత్సరంలో చూసుకుంటే రూ.1,11,823కోట్లు అయితే 2015-16వ

సంవత్సరానికి సంబంధించి రూ.1,13,049 కోట్లు. అయితే గత సంవత్సరంలో ప్లానింగ్‌కి వచ్చేటప్పటికి రూ.26,672 కోట్లు అయితే, ఈ సంవత్సరంలో ప్లానింగ్‌కు రూ.34,412 కోట్లు ప్రవేశపెట్టడం జరిగింది. This is the real growth and the aim of the Government and what they are going to do to the State.. అనేది చాలా క్లియర్‌గా చెప్పబడుతుంది. అంతేకాకుండా ఏ రకంగా వ్యయాన్ని తగ్గించుకున్నారంటే, ప్రణాళికేతర రెవెన్యూ వ్యయాన్ని రూ.78,637 కోట్లు నుంచి 73,323 కోట్లకు తగ్గించారు. అంతేగాకుండా గతంలో ప్రణాళికేతర వ్యయం రూ.85,151 కోట్లు ఉంటే దానిని రూ.78,625 కోట్లకు తగ్గించడం జరిగింది. ఇవాళ ఏ ప్రభుత్వం అయినా కూడా మనుగడ కొనసాగించాలంటే (1) Social responsibility, (2) Political Accountability, (3) Economical Growth and development ఉండాలి. ఇది ఎప్పుడు సాధ్యపడుతుందంటే ఏదైనా సాధ్యమయ్యేంత వరకూ అసాధ్యాన్ని సాధ్యం చేసేంతవరకూ అది మనకు తెలియదు. ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేయటానికే ఈనాడు ఈ ప్రభ్వుత్వం యొక్క ధోరణి మనకు చాలా స్పష్టంగా కనపడుతుంది.

ప్రభుత్వం తీసుకున్న 7మిషన్స్‌లలో మొదటిది ప్రైమరీ మిషన్. ఈ ప్రైమరీ మిషన్ వ్యవసాయానికి సంబంధించినది. మంచి భూమి ఉంటే మంచి పంట పండుతుందని మనందరకూ తెలుసు. మంచి పంట పండితే మంచి ఆహారం దొరుకుతుంది. మంచి ఆహారం తింటే దేశంలో ఉన్న మనందరం కూడా చక్కగా, ఆరోగ్యవంతంగా జీవించగలుగుతాం. ఇవాళ వ్యవసాయానికి ప్రత్యేకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడమే కాకుండా, వ్యవసాయాధారిత అనుబంధమైన agriculture allied sectors వీటిని కూడా ఎంతో బ్రహ్మాండంగా ఫోకస్ చేయాలనే ప్రయత్నం జరుగుతోందంటే, వాటికి కేటాయింపుల్లో గాని, వాటిని ఏవిధంగా అభివృద్ధి చేయాలని గాని, వాటిని ఏరకమైన బాధ్యతగా, గ్రామ సీమలను మరీ ముఖ్యంగా రైతుల గురించి ఎందుకంటే ఈరోజు 70 శాతం మంది రైతాంగం ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని, ఈ రాష్ట్ర స్థూల ఆదాయంలో భాగస్వాములుగా ఉన్నారు. వాళ్లయొక్క పరిధి 30 శాతమైనా కూడా ఇవాళ 70 శాతం మంది ప్రజలకు ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా చేయగలుగుతామో, వాళ్లందరి జీవన విధానం, జీవన ప్రమాణాలను మార్చగలుగుతామో, వాళ్లని ఎప్పుడైతే జన జీవన స్రవంతిలో నిజమైన అభివృద్ధి సాధకాలుగా మార్చగలుగుతామో ఖచ్చితంగా ఈ రాష్ట్ర స్థూల ఆదాయ నిష్పత్తి పెరగడానికి మార్గం ఏర్పడింది. అందుకనే ఈరోజున ప్రైమరీ మిషన్‌గా అగ్రికల్చర్‌ని తీసుకోవడం జరిగింది.

అలాగే Social responsibility గా ఈరోజున సమాజంలో సగం అయిన మహిళల్ని, వాళ్ల యొక్క అభివృద్ధి, వాళ్లయొక్క శక్తియుక్తులను ఈ సమాజానికి అందేలా, వాళ్లని ఈరోజున మొట్టమొదటిగా ఈ ప్రపంచంలో నాకు అనిపిస్తుంది ఏమంటే, అసలు ఆ ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి ఎలా కలిగిందో నాకు అర్థం కావడం లేదు. ఎందుకంటే ఎవరూ కూడా భారతదేశంలో దాదాపు 12 సంవత్సరాలకు పైగా ఒక మహిళ

ప్రధానమంత్రిగా పరిపాలిస్తే, ఆవిడకు కూడా మహిళల గురించి తట్టలేదు. But it is surprising and also a pride to us. మనందరం కూడా గర్వించదగ్గ విషయం. గతంలో 1994, 2004 వ సంవత్సరం మధ్యలో పరిపాలించిన ప్రభుత్వం, ఆనాటి నాయకుడు, ఈనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి మహిళలను సంఘటిత పరచి, సమాజం వైపుకు మరలించి

...

వారి యొక్క శక్తి, యుక్తుల్ని సమాజానికి అందించాలనే ఒక సత్ సంకల్పం కలగడం చాలా గొప్ప విషయం. అలాంటి సోషల్ రెస్పాన్సిబిలిటీ తీసుకోవడమే కాకుండా, ఇంత డ్రౌట్ కండిషన్స్‌లో గానీ, విభజన జరిగిన తరువాత ఇంత డెఫిసిట్ ఉండి కూడా మనం ఇన్ని బాధలు పడుతూ ఉంటే ఈరోజున హేతుబద్ధత లేకుండా, అశాస్త్రీయ విధానంలో ఈ రాష్ట్ర విభజన జరిగిన విధానాన్ని ఒకసారి పరిగణనలోనికి తీసుకుంటే ఎంతో బాధాకరం. జనాభా నిష్పత్తి ప్రకారం అప్పులు, భౌగోళిక పరిస్థితుల ప్రకారంగా ఆస్థుల పంపకం, వినియోగాన్ని బట్టి విద్యుచ్ఛక్తి ఇలాంటి పరిస్థితుల్లో కూడా మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలనీ మన ముఖ్యమంత్రి గారు ప్రయత్నిస్తున్నారంటే, నాకు అనిపిస్తోంది... Sir, there is a saying that only in the darkness we can see the stars.

ఆ రకంగా చీకట్లో ఉన్నప్పుడే వెలుగుల్ని చూడగలుగుతాం. దాన్ని మార్గంగా వేసుకున్నప్పుడే లక్ష్యాన్ని చేరగలుగుతాం. అందుకే ఆయన నిజంగా గర్వించదగిన మనిషిగా మనమంతా కూడా ఆయన గురించి మాట్లాడుకోవాలి. కొన్ని తరాల తరువాత ఒక మహాత్ముడిగా పిలువగలిగే తరుణం మాత్రం ఖచ్చితంగా వస్తుందని నేననుకుంటున్నాను. ఎందుకంటే, I am not talking from my lips. I am talking from my heart. వారు ప్రతిపక్ష నేతగా పది సంవత్సరాలుంటే he has served the nation, he has served the State, by promoting effective production, basic economic rights and economic growth. ఆ రకంగా ఈ రాష్ట్రం నాశనమైపోతోందనీ, ఈ రాష్ట్రం అవినీతిమయమైపోతుందనీ, ఈ రాష్ట్రమంతా కూడా భ్రష్టుపట్టిపోతోందనీ, అణగారిపోతోందనీ, పేదవాడు ఇంకా పేదవాడుగా మారిపోతున్నాడని ఒక ప్రతిపక్ష నేతగా తనవంతు బాధ్యతగా సేవచేసినటువంటి వ్యక్తి, మనకు స్వాతంత్ర్యం వచ్చిన ఈ 67 సంవత్సరాల కాలంలో నేను చూసిన ఏకైక వ్యక్తి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు.

ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు, ఏమిటి ఈయనకు అంత తొందర, అంత వెంటపడుతున్నారని నేనెప్పుడూ అనుకుంటూ ఉండేవాడిని. ఒక్కొక్కసారి బాధ కూడా వేసేది. ఎందుకండీ, కొన్ని రోజుల పాటు మనం శాంతంగా ఉందామండీ అని నేనంటే 'నీ మైండ్‌సెట్ మారలేదయ్యా, రాజేంద్రప్రసాద్' అని చెప్పిన పెద్ద మనిషి, ఈనాటి మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు. నిరంతరం ప్రజల్లో ఉండి, ప్రజా సమస్యలను పట్టించుకుంటూ, ప్రజల అభివృద్ధినే ధ్యేయంగా పెట్టుకుంటూ, ప్రతిపక్ష నేతగా ఉన్నా, అధికారపక్షంలో ఉన్నప్పటికీ, ఎప్పుడూ ప్రజల పక్షానే ఉన్న నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారు. ఆరకంగా ఈ

రాష్ట్రాన్ని కాపాడే విధానంలో ఇవాళ పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ ఎవరి ద్వారా ఏర్పడింది? ఈ రాష్ట్ర, దేశ ఖనిజ సంపద దోచుకొని ఈ రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ, వైట్ కాలర్స్‌గా పరిగణించే క్రిమినల్స్‌ని పట్టించిన ఘనత నారా చంద్రబాబునాయుడు గారికే దక్కింది. అంతకుముందు ఎప్పుడూ కూడా ఒక పొలిటీషియన్‌ను టచ్ చేసిన విధానం మన భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చూడలేదు. for the first time, since independence because of awareness of politicians particularly it was designed by Nara Chandrababu Naidu garu. ఆరకమైన పోకడతో ఈ సమాజాన్ని కాపాడాలనే ప్రయత్నంలో...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఎక్కువ సమయం తీసుకోకండి.

శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్(తెనాలి): ఖచ్చితంగా అధ్యక్షా, I will not take much time ఆరకమైన ప్రయత్నంలో ఆయన success అయ్యాడు. ఆరోజున సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని ఎన్టీరామారావుగారు చెప్తే ఈరోజున ఆ ఆశయంతో జీవించే వ్యక్తి చంద్రబాబునాయుడు గారు. అధ్యక్షా, వ్యవసాయానికి ఈరోజున రూ.15,000కోట్లు కేటాయించారు. రైతుకు ప్రాధాన్యతనివ్వాలని, రైతు అనుబంధ సంస్థలన్నీ కూడా పెరగాలనీ, దాని ద్వారా ఈ రాష్ట్రాన్ని వ్యవసాయరంగంలో అభివృద్ధి చేసి, ఒక మార్గదర్శకంగా, ఈ దేశం జి.ఎస్.డి.పి.లో మన రాష్ట్రానికి ఒక మేజర్ రోల్ ఉండేలా చేయాలన్న ఒక పట్టుదలతో, సంకల్పంతో ఉన్న బడ్జెట్టుగా ఈరోజు మన బడ్జెట్ కనబడుతోంది.

రెండవది ఇరిగేషన్. జాతీయ జల విధానం పెట్టాలని చాలా సందర్భాల్లో, చాలా పెద్ద, పెద్ద నాయకులు వివిధ రాష్ట్రాల్లో మాట్లాడిన సందర్భాలున్నాయి. కానీ ఆచరణలోకీ అమలులోకీ ఎక్కడా కూడా రాలేదు. For the first time in history, చరిత్ర సృష్టించే పనులు చేపడుతున్నారు. ఒక అపర భగీరథుడు మరలా పుట్టాడని చెప్పుకునే రోజులు మున్ముందు రాబోతున్నాయి పట్టిసీమ విషయంలో గానీ, ఉన్న ప్రాజెక్టులను ఏరకంగా పూర్తిచేయాలనే విషయంలో కాని నిధులు లేకపోయినా ఎక్కడి నుండి ఆ నిధులను సమకూర్చుకోవాలని ఆలోచన చేశారు. పబ్లిక్, ప్రైవేట్, పార్టిసిపేషన్‌ను మనం సృష్టించాము. మనం అధికారంలో ఉన్నప్పుడు we introduced the system. It is a pride to our State and to our leader అని చెప్పడానికి నేను వెనకాడడంలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్(తెనాలి): ఎంత రిఫార్మేషన్? Credit goes to our leader. Sir, when was it started? How was it created? ఆరోజున 2004వ సంవత్సరంలో మనం అధికారంలో నుండి దిగిపోయేప్పుడు డెఫిసిట్ 1.5శాతముంటే, ఈరోజున మనం

మరలా అధికారం చేపట్టే సమయంలో 17.6శాతముంది. ఈ రాష్ట్రానికి వెలుగునివ్వాలి. విద్యుచ్ఛక్తి కొరత కారణంగా ఈ రాష్ట్రం అంధకారమయం కాకుండా చూడాల్సిన బాధ్యత మనకుంది. రైతుకు 7 గంటల కరెంటుని ఇవ్వడమే కాకుండా, పరిశ్రమలు అభివృద్ధి జరగాలంటే electricity is the first priority ఆ ప్రయత్నానికి నాంది వేయడమే కాకుండా, ఈరోజున లోడ్ ఫ్యాక్టర్ విషయంలోగానీ, విద్యుత్‌ను అందించే విషయంలో గానీ, ఎన్నికలప్పుడు చెప్పినట్లుగా ఇచ్చిన ఘనత, అదేవిధంగా అలొకేషన్ కూడా చేసిన ఘనత చంద్రబాబునాయుడు గారిది.

అధ్యక్షా, ఈదేశ జనాభాలో సగం మంది బి.సి.లు ఉన్నారు. సమాజంలో వెనుకబడ్డ, ఎన్నో వర్గాలకీ, ఎన్నో కులాలకీ, వాళ్ళ అభివృద్ధికీ ఎన్నో కులాల కలయికతో ఉన్న బి.సి. వర్గాలను పైకి తీసుకురావాలనే ఒక సత్‌సంకల్పంతో for the first time, in the history, BC sub plan తీసుకొచ్చి బి.సి. సబ్ ప్లాన్ ద్వారా బి.సి.లందరికీ న్యాయం చేయాలనుకోవడం ఈ బడ్జెట్‌లో ఉన్నటువంటి ప్రత్యేకత అని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను. ఇది ఈరోజున జాతి గర్వించదగిన విషయం. కేటాయింపులు కూడా ఆరకంగానే ఉన్నాయి.

ఈరోజు విద్య గురించి చెప్పుకోవలసిన అవసరముంది. ఎందుకంటే ఏ దేశంలో చూసినా economic progress of any country is strongly linked to the quality of education with values. ఆనాడు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఇంజనీరింగ్ కళాశాలలు గానీ, మేనేజీరియల్ కోర్సెస్ గానీ, ప్రతీ డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌లో గానీ, నియోజకవర్గ వారీగా గానీ, జూనియర్ కాలేజీలను ఇవ్వడం కానీ, గ్రామంలో ప్రతీ రెండు కిలోమీటర్లకు ఒక ఎస్సీ కాలనీలో ప్రాథమిక పాఠశాలను గానీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ గానీ, 5 కి.మీ.లలో హైస్కూల్స్ గానీ.. విద్యా వ్యాప్తి కోసం, విద్య అందరికీ ఉండాలి, విద్య ఒక వర్గానికో, ఒక వర్ణానికో కాదు అని చెప్పి విద్య అందించే విధానంలో ఆయన తీసుకున్న నిర్ణయం, సాహసోపేతమైన సంస్కరణల నేపథ్యంలో చేపట్టిన విధానం, విద్య పట్ల, విద్యతో, ఎప్పుడైతే ఈ సమాజం ఉంటుందో, అప్పుడే అరమరికలు లేని సమాజం అందించగలను అని ఆ రకమైన అభివృద్ధిని సాధించాలనే తపన పడ్డ నాయకత్వమే మన చంద్రన్న నాయకత్వం అని నేను మనవి చేసుకుంటున్నాను. It is necessary for our technical education to undertake periodic review of the curriculum

...

ఆ రకంగా Technical Education, Information Technology, Bio-Technology లింక్‌అప్ అయి growth engines ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం బడ్జెట్‌లో బ్రహ్మాండంగా నిధులను కేటాయించారు. నీటిపారుదలకు రూ.5,000 కోట్లు, విద్యకు రూ14,000 కోట్లు. . .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : త్వరగా ముగించండి.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి): Social responsibility, political accountability, economic growth కోసం ఏడు మిషన్స్, ఐదు గ్రిడ్స్, ఐదు క్యాంపెయిన్స్, 40 గ్రోత్ ఇంజన్స్ ద్వారా రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని వెళ్లాలనే ప్రయత్నం ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు. ఒక అంశాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను అధ్యక్షా. the good society means the society which furthers the interest of the individuals on some independent, moral and technical ends దానిని దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ ఉండాలని, ఉందని భావిస్తున్నాను.

కొంతమంది సభ్యులు మాట్లాడుతూ హిడన్ ఎజెండా అని అంటున్నారు. Hidden Agenda అంటే నాకు అర్థం కావడం లేదు. మీకు తెలిస్తే చెప్పండి అధ్యక్షా. ఆర్థిక మంత్రి గారికి తెలిస్తే చెబుతారని భావిస్తున్నాను. ఆర్థికంగా hidden agenda ఉండి ఉంటుందని అనుకుంటున్నాను. ఏసీబీ, సీబిఐ కేసులు తొందరగా పూర్తి అయితే దాదాపు లక్ష కోట్లు వస్తే ప్రభుత్వం మిగులు బడ్జెట్‌లో వెళుతుందేమోనని ఆర్థికమంత్రి గారు చెప్పబోతున్నారేమోనని నేను భావించాను.

ఈ బడ్జెట్ గురించి మాట్లాడవలసి వస్తే, ఇది సూక్ష్మ బడ్జెట్, చాలా చక్కటి బడ్జెట్, వాస్తవానికి దగ్గరగానున్న బడ్జెట్, ప్రతి అంశాన్ని చాలా విపులంగా, ఒక సామాజిక బాధ్యతగా, అంకెల గారడి చేయకుండా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొవెళ్ళాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టబడింది.

గుంటూరు జిల్లా తుళ్లూరు ప్రాంతానికి రాజధాని వచ్చింది. ఈ రాష్ట్రంలో నేను రెండేరెండు ఉద్యమాలు చూశాను. రాష్ట్ర విభజన జరిగినపుడు ఐదు కోట్ల ప్రజలందరూ ఒకే మాటపై, ఒకే బాటపై ముక్తకంఠంతో, శాంతియుతంగా రాష్ట్రాన్ని విభజించవద్దని చేతులెత్తి మొక్కిన ఉద్యమం. ఎక్కడా అలజడులు లేకుండా, నీది, నాది అని కాకుండా, స్త్రీ పురుషుల వివక్షత లేకుండా, అన్ని వర్గాలు, వర్ణాలు ఈ రాష్ట్రాన్ని విభజించవద్దన్న అంశాన్ని నా కళ్లతో చూశాను.

ఈ దేశ సరిహద్దుని కాపాడడానికి సైనికుడు ప్రాణత్యాగం చేయడానికి సిద్ధపడినట్లు, రాష్ట్ర రాజధాని కోసం మన నాయకుడు చంద్రబాబునాయుడు పిలుపు మేరకు శాంతియుతంగా, స్వచ్ఛందంగా 33,000 ఎకరాల భూమిని ఇచ్చిన ఘనత ఎక్కడా జరగలేదన్న విషయం వాస్తవం. ఆ ఖ్యాతి, ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి దక్కింది. కొత్త రాష్ట్రాన్ని ముందుకు తీసుకోవెళ్లగల సమర్థుడు చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టిన ఆర్థికశాఖా మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారికి, వారి యొక్క అనుభవానికి, నిబద్ధతకు, క్రమశిక్షణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : గౌరవ ఆర్థికమంత్రి గారు.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక శాఖా మంత్రి) : అధ్యక్షా, బడ్జెట్‌పై రిప్లై చెప్పడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. బడ్జెట్‌పై ప్రతిపక్ష నాయకులు, అధికార సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారు, శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడారు. బడ్జెట్‌పై మరింత సుదీర్ఘంగా చర్చ జరిగి ఉంటే బాగుండేదని అనుకున్నాను. Detailed discussions జరగడానికి ప్రతిపక్షం అవకాశం కల్పించుకోలేదు. సభను స్థంభింపచేయాలని, గొడవలు చేయాలనే విధానంలో వెళుతున్నారు తప్ప, ప్రజలకు ఉపయోగపడే విధంగా సభను ఉపయోగించుకోవాలనే ఆలోచన ప్రతిపక్షం వారికి లేదు. దాదాపు నాలుగైదు రోజుల నుంచి గమనిస్తున్నాను. గతంలో నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, సభాపతిగా ఉన్నప్పుడూ సభను గమనించాను. ఇప్పుడున్న ప్రతిపక్షం సభలో చాలా ఇబ్బందికరంగా ప్రవర్తిస్తున్నారు. వారికి (ప్రతిపక్షంను ఉద్దేశించి) సభలో ఏది, ఎలా మాట్లాడాలో తెలియడం లేదు. ఈ రోజు జరిగిన సంఘటన ఇలా జరుగుతుందని ఊహించలేదు, తప్పనిసరి పరిస్థితులలో బాధపడుతూ చేయాల్సి వచ్చింది. వారు నేర్చుకోవల్సింది చాలా ఉంది. సభలో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి. ఏ విషయంపై అయినా ఎంతసేపయినా మాట్లాడవచ్చు, దానికి ప్రభుత్వం సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది గాని సమాధానం వినడానికి ప్రతిపక్షం సిద్ధంగా లేదు. ఏకపాత్రాభినయం మాదిరిగా వారు మాట్లాడాలనే ఆలోచన తప్ప, అధికారపక్షం వారు సభలో ఎలా మాట్లాడుతున్నారు, మనం ఏ విధంగా ప్రవర్తించాలనే ఆలోచన ప్రతిపక్ష నాయకుడికి, ప్రతిపక్ష సభ్యులకు లేనేలేదు.

(ఈ సందర్భంలో సభాపతి అధ్యక్షా స్థానంలో ఉన్నారు)

ఈ సమావేశాలలో ఇలా జరగడం చాలా దురదుష్టకరం. ఇటువంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ జరగరాదు. ప్రభుత్వం నుంచి సమాధానం ఎలా రాబట్టాలనే తాపత్రయం ఉండాలి తప్ప సభను ఎలా స్టాల్ చేయాలనే ఉద్దేశం ప్రతిపక్షం వారికి ఉండకూడదు. ఆనాడు నేను స్పీకర్‌గా ఉన్నప్పుడు ఎథిక్స్ కమిటీని ఏర్పాటు చేశాను. ఉపోద్ఘాతం మాత్రమే చెబుతున్నాను, ఇది అయిన తరువాత బడ్జెట్‌పై సమాధానం చెబుతాను. రూల్స్ కూడా మార్చేశాం. సభ్యులు సభలో, ప్రజలతో ఎలా ఉండాలో రూల్స్‌ను మన శాసనసభలోనే తయారుచేశాం. ఇందాక ప్రతిపక్ష నాయకుడు మైక్‌ను అటు, ఇటు త్రిప్పుతూ, మైక్ విరిగిపోయేటట్లు చేయసాగారు. దానికి గాను ప్రత్యేకంగా రూల్ పెట్టాం. ఈ సభలో రూల్ ప్రకారం ఏ వస్తువైనా, పరికరమైనా విరిచేస్తే దాని తాలూకు డబ్బులు ఆయా సభ్యులచే వసూలు చేయబడుతుందని, ఒక సందర్భంలో సభ్యుల నుంచి డబ్బులు కూడా వసూలు చేశాం. ఈ రూల్స్ తెలుసుకోకుండా, సభనంతా స్థంబింపజేసి, వారికి ఇష్టం వచ్చిన రీతిలో ప్రవర్తించడం మంచిది కాదు. ఒక ఎథిక్స్ కమిటీని

త్వరగా ఏర్పాటు చేయాలని గౌరవసభాపతి గారిని కోరుతున్నాను. ఇదివరకే ప్రారంభించి ఉంటే మంచిది. కొంతమంది సభ్యులు ఎంత అసహ్యంగా మాట్లాడుతున్నారంటే నా 32సంవత్సరాల అనుభవంలో ఇలాంటి అసభ్య పదజాలం, వెల్‌లోకి వచ్చి మాట్లాడడం ఎప్పుడూ చూడలేదు. మనం ఉచ్ఛరించలేనివి, వినలేని మాటలు మాట్లాడుతున్నప్పుడు such incidents involving Members should be referred to the Ethics Committee, నైతిక విలువల సమితి నిర్ణయం తీసుకుంటుంది. శాసనసభ అనేది గౌరవప్రదమైన ప్రదేశం, స్పీకర్ కూడా ఎంతో గౌరవప్రదమైన వ్యక్తి. ప్రతిరోజూ వెల్‌లోకి, పోడియంలోకి రావడం 'స్పీకర్ డౌన్, డౌన్' అని నినాదాలు చేయడం, వివిధ రకాలుగా స్పీకర్‌ను నిందిస్తూ మాట్లాడడం, ఇవన్నీ కూడా Contempt of the House క్రిందకు వస్తాయి. గతంలో ఆంధ్రప్రదేశ్ కలిసి ఉన్నప్పుడు ఇలాంటివి జరిగితే సభ్యులను శిక్షించడం జరిగింది. సభ్యుల ప్రవర్తన, బాష సరిగ్గా లేకపోయినపుడు, స్పీకర్‌ను అవమానపరిచినా ఎటువంటి చర్యలైనా తీసుకోవడానికి అన్ని రకాలైన రూల్స్ ఈ శాసనసభలో ఉన్నాయి.

…

వీటిపై సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వీటి కోసం విశేషాధికార సమితి, నైతిక విలువల సమితిలు ఉన్నాయి. సభను, స్పీకర్‌ను కించపరిచేవిధంగా ప్రవర్తిస్తే Contempt of the House క్రిందకు వస్తుంది. అది అధికారపక్షం, ప్రతిపక్షం సభ్యులైనా irrespective of party affiliations.. తప్పకుండా చర్యలు తీసుకోవాలి. చర్యలు తీసుకుంటేనే సభ్యులకు క్రమశిక్షణ వస్తుంది.

బడ్జెట్‌పై రిప్లై ఇచ్చేటప్పుడు ప్రతిపక్షం వారు సభలో ఉంటారని భావించాను. వాకౌట్ చేస్తున్నట్లు కూడా చెప్పకుండా హఠాత్తుగా సభ నుంచి దణ్ణం పెట్టుకుంటూ వెళ్ళిపోయారు. బయటకు వెళ్లిపోవడంలో ప్రతిపక్షం వారు కొత్త విధానాన్ని మొదలు పెట్టారు. ప్రతిపక్షం సభలో లేనపుడు వారి గురించి ఎక్కువగా మాట్లాడటం మంచి పద్ధతి కాదు. సభను నియమ, నిబంధనలతో నడుపుకోవాలని చెబుతున్నాను కాని మరొకటి కాదు.

బడ్జెట్ విషయానికి వస్తే, ప్రపంచంలో గాని, భారతదేశంలో గాని, చాలా మంది ఆర్థికవేత్తలు చెప్పిన విషయాలు చదివాను. ఏ ఆర్థికవేత్తలు చెప్పినప్పటికీ నాన్ ప్లాన్ ఖర్చులు తగ్గించమని చెబుతారు తప్ప  ఎందుకు తగ్గించారని ప్రశ్నించే వారిని ఎవరినీ చూడలేదు. ప్రభుత్వంలో గాని, మన ఇంట్లో గాని unproductive expenditure జరుగుతుందో అది తగ్గించినపుడు ప్రోత్సహిస్తారు. Plan expenditure పెరిగినట్లైతే తగ్గించుకోవాలని సలహాలు ఇస్తారు. ప్రతిపక్షం వారికి ఎవరు చెప్పారో నాకు అర్థం కాలేదు. Non-plan expenditure ఎందుకు తగ్గిందని ప్రశ్నిస్తే సమాధానం ఉండదు. ఇప్పటికే non-plan expenditure విపరీతంగా పెరుగుతూ ఉంది. జీతాల వల్ల, పరిపాలనా నిర్వహణ ఖర్చుల వల్ల గాని non-plan expenditure, revenue expenditure పెరుగుతాయి. Non-plan expenditure, revenue expenditure

తగ్గించడమనేది ఈ బడ్జెట్‌లో ప్రధానమైన భూమిక. ఈ బడ్జెట్ practical, realistic గా ఉండాలి. సభ్యులు చెప్పిన విధంగా fiscal discipline maintain చేయాలి. fiscal discipline maintain చేయాలంటే కొన్ని కంట్రోల్స్ పెట్టుకోవల్సిన అవసరం ఉంది. ఆ విధంగా కంట్రోల్ పెట్టుకోవడం వల్లే మనకు కొద్దిగా డబ్బు మిగిలింది. ఆ డబ్బు మిగలడం వల్ల vulnerable sections ఉన్నాయో వాటికి ఖర్చు పెట్టడానికి అవకాశముంది. నాన్‌ప్లాన్‌ను పెంచుకుంటూ పోతే, మనకు ఒకవైపు రెవెన్యూ పెరగడం లేదు. ప్రస్తుతం రెవెన్యూ పెరగడానికి అవకాశం లేదు. ట్యాక్స్‌లు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నప్పుడు ట్యాక్స్ జోలికిపోలేదు. Non-tax revenueని ఎక్కువగా పెంచుకోవాలన్నది ముఖ్యమంత్రి గారి, సభ్యులందరి, ప్రభుత్వ ఆలోచన. Non-tax revenue పెంచుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. అవి పెంచుకోడానికి మైన్స్‌లో, మినరల్స్‌లో, ఫారెస్ట్‌లో ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. Non-tax revenue పెరిగినట్లైతే మన రెవెన్యూ బాగా పెరగడానికి అవకాశాలున్నాయి. ట్యాక్స్ రెవిన్యూ పెంచకూడదు. ట్యాక్స్ ఫ్రీ బడ్జెట్ పెట్టాలనేటటువంటి ఆలోచనతో ఇది రెండవ సారి ట్యాక్స్ ఫ్రీ బడ్జెట్ ప్రవేశపెట్టడం. మన కున్నటువంటి కన్‌స్ట్రైంట్స్‌లో కూడా ట్యాక్సస్ పెంచకుండా, ట్యాక్స్‌ఫ్రీ బడ్జెట్ ప్రవేశపెట్టగలిగాం. అందుకనే ఖర్చులు తగ్గించుకోవాలనుకున్నాం. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను అందుకనే దాదాపు 7శాతం మేరకు తగ్గించాము. ఇంతకుమునుపు సభ్యులు చెప్పినట్లుగానే 1.01 శాతం మాత్రమే ఓవర్ ఆల్ ఎక్స్‌పెండిచర్ పెరిగింది. ఓవర్ ఆల్ రెవిన్యూస్ కూడా టోటల్ రిసీట్స్ రాజ్యాంగ బద్ధంగా భారత ప్రభుత్వం నుండి వచ్చేటువంటి రెవిన్యూస్ గానీ, రిసీట్స్ గానీ, అదేవిధంగా స్టేట్ గవర్నమెంట్‌లో వచ్చే రిసీట్స్ గానీ, మేము చేయగలిగినటువంటి అప్పు గానీ ఇవన్నీ చూస్తే 2 శాతం టోటల్ రిసీట్స్ పెరిగాయి. అదేవిధంగా 1 శాతం ఎక్స్‌పెండిచర్ పెరిగింది. ప్రాక్టికల్‌గా ఉండాలన్న ఉద్దేశంలో, దీనిలో వల్నరబుల్ సెక్షన్స్ ఏవైతే ఉన్నాయో... ఎస్సీ గానీ, ఎస్టీ గానీ, బీసీ గానీ, మైనారిటీస్ ఏవైతే ఉన్నాయో ఈనాడు ఇంకా పేదరికంతో ఉన్నారు. అంచేత, ఆ పేదరికం పోవడానికి ఏమి చేయాలని, ముఖ్యమంత్రిగారు ఆలోచన చేశారు. మనకుండేటువంటి సమ స్యలు మనకున్నప్పటికీ ఒకవైపు ఇండస్ట్రీస్ డెవలప్ చేయాలి. ఇండస్ట్రీస్ డెవలప్ చేస్తే, మనకు రెవిన్యూస్ పెరగడానికి అవకాశముంది. సర్వీస్ సెక్టార్ పెరగడానికి అవకాశముంది. మరొకవైపు అగ్రికల్చర్ పెరగాలి. అంచేత, ఎక్కడ ఏరకంగా పెరిగితే మనకు గ్రోత్ రేట్లు పెరుగుతాయో తెలు సుకోవడానికి, ముఖ్యమంత్రిగారి సమక్షంలో అనేక మీటింగ్‌లు జరుపుకొని, వారి సలహాలు తీసుకుని, ప్రాక్టికల్ ఉండే విధంగా బడ్జెట్‌ను రూపొందించాం.

బడ్జెట్‌లో ఇంకా డీటెయిల్డ్‌గా చూసినట్లైతే, మాకు రెవిన్యూస్ బాగా తగ్గిపోయాయి. అదే విధంగా ఎక్స్‌పెండిచర్‌ను కూడా వీలైనంతగా తగ్గించుకోగలిగాము. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్, రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ ఈ రెంటినీ కలిపి దాదాపుగా 7శాతం మేరకు తగ్గించగలిగాము. దాన్ని మేము ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లోకి తీసుకురావడం జరిగింది. బి.సి. సబ్‌ప్లాన్ అనేటువంటిది ఇండి యాలో, మన ఆంధ్రప్రదేశ్‌లో ఫస్ట్ టైమ్ చంద్రబాబునాయుడు గారి టైమ్‌లో ఏర్పాటు చేయబడింది.

(అధికార పక్షం వారు బల్లలు చరిచారు)

అందుకని బి.సి సబ్ ప్లాన్‌కి ప్రత్యేకంగా రూ.640 కోట్లు పెట్టడం జరిగింది. కాబట్టి ప్లాన్‌కింద బి.సి.లకు సంబంధించినంతవరకు ఇన్ని నిధులు పెట్టినటువంటి ఘనత ఏ ప్రభుత్వంలోనూ లేదు. That credit goes to our Chief Minister Chandra Babu Naidu గారు అనేది ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.(అధికార పక్షం వారు బల్లలు చరిచారు)అంత ప్రయారిటీ ఇచ్చాం. అదేవిధంగా ఎస్.సి సబ్‌ప్లాన్, ఎస్.టి సబ్‌ప్లాన్, మైనారిటీస్‌కు కావలసిన నిధులు. ఇవన్నీ కూడా ముఖ్యంగా ఈ ప్రభుత్వం యొక్క ప్రధానమైన ఉద్దేశం. ఒకటి రైతాంగం కష్టాల నుంచి బయటికి రావాలి. అందుచేత వ్యవసాయం లాభసాటిగా ఉండాలనేటువంటిది ఒక ప్రయారిటీ తీసుకున్నాను. దానికి ప్రైమరీ సెక్టార్ ఏదైతే ఉందో దానికి సంబంధించినంతవరకూ కూడా ప్రైమరీ మిషన్ ఒకటి ముఖ్యమంత్రిగారు కాన్సెప్ట్ చేశారు. ఆ కాన్సెప్ట్‌కి సంబంధించినంతవరకూ ఆ కాన్సెప్ట్ కిందకి వచ్చే సబ్ సెక్టార్స్ ఉన్నాయో వాటన్నింటికి కూడా highest allocation ఇవ్వడం జరిగింది. Allocation highest productionకే కాదు, ప్రొడక్షన్‌తోపాటు, high production వచ్చిన తరువాత మార్కెట్ కూడా ఉండాలి. అందుచేత మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కూడా చాలా స్పష్టంగా చెప్పాము. అందుచేత వ్యవసాయం రైతుకి లాభసాటిగా ఉండాలి అని దాంట్లో ఉన్నటువంటి హార్టికల్చర్ కానీ, పెస్టిసైడ్స్ కానీ, మిగతా సబ్‌సెక్టార్స్ అన్నీ కూడా ప్రయారిటీగా తీసుకోవడం జరిగింది. అందుచేత ప్రయారిటీ ప్రకారంగా కూడా మేము allocations ఇచ్చాం. ఆ Allocation ప్రకారంగా అగ్రికల్చర్ స్పెషల్ బడ్జెట్ కూడా ప్రవేశపెట్టబడింది. దాని గురించి కూడా మంత్రిగారు డిమాండ్ టైమ్‌లో చెప్తారు. అందుచేత ప్రైమరీ సెక్టార్‌కి సంబంధించి primary mission వుంటుంది. ఆ mission లో ఏ విధంగా డెవలప్ కావాలి అనే ఉద్దేశ్యంతో దాంట్లో సబ్‌సెక్టార్స్ ఏవైతే గ్రోత్ బాగున్నాయో ఆ గ్రోత్ రన్నింగ్ తీసుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు ఫిషరీస్‌లో 17 శాతం వరకూ ఎక్కువగా మనకి గ్రోత్ కనిపిస్తుంది. అందుచేత భవిష్యత్తులో దానిని ప్రొటెక్ట్ చేసుకోవాలి. అదేవిధంగా ఫిషరీస్ ప్రొటెక్ట్ చేసుకోవాలి. ప్యాడీని ప్రొటెక్ట్ చెయ్యాలి. మెయిజ్‌ని ప్రొటెక్ట్ చెయ్యాలి. ఈ సబ్‌సెక్టార్స్ అన్నీ కూడా బాగా ప్రొటెక్ట్ చేసి వ్యవసాయం కనుక బాగా అభివృద్ధి చెందినట్లయితే ప్రైమరీ సెక్టార్ గ్రోత్ విపరీతంగా పెరుగుతుంది. అందుకనే ఈ రోజు 5.9శాతం ప్రైమరీ సెక్టార్ గ్రోత్‌రేటు ఉందంటే అది గ్రోత్ రేటు బాగుంది కాబట్టే ప్రైమరీ సెక్టార్‌లో ఈరోజున ఓవరాల్ గ్రోత్‌రేటు జి.ఎస్.డి.పి పెరగడానికి అవకాశం వచ్చింది. అందుచేత ప్రైమరీ సెక్టార్ బాగుండాలనే ఉద్దేశ్యంతోటే గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రైమరీ మిషన్ ఒకటి ఏర్పాటు చేశారు. ఆ ప్రైమరీ మిషన్‌ను బేస్ చేసుకుని మేము allocation చెయ్యడం జరిగింది. రేపు భవిష్యత్తులో దానితోపాటు droughtprone areas నిన్ననే మనకి సమాధానం చెప్పారు పట్టిసీమ కానీ, పోలవరం కానీ అదేవిధంగా మిగతా ప్రాజెక్టులన్నీ కూడా. ఎక్కడైతే ఈ రాష్ట్రంలో 13 జిల్లాలో drought effected places ఉన్నాయో వాటిని సరైన విధానంలోకి తీసుకువచ్చినట్లైతే భవిష్యత్తులో drought లేకపోయినట్లైతే ప్రొడక్షన్ పెరుగుతుంది. ఆ ప్రొడక్షన్ పెరగడం వల్ల

కూడా మనకి ప్రైమరీ సెక్టార్‌లో విపరీతమైనటువంటి గ్రోత్ రేటు వస్తుందని overallగా comprehensiveగా ఆలోచించిన మేరకు ప్రైమరీ సెక్టార్‌కు దీంట్లో అతి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. అందుకనే ప్రైమరీ మిషన్ కూడా దీంట్లో ప్రత్యేకంగా తీసుకోవడం జరిగింది. ఎప్పుడైనా తప్పని పరిస్థితిలో ఎక్కడైనా drought ఏప్రాంతంలోనైనా వచ్చినట్లయితే దానికి సబ్‌స్టిట్యూట్ ఏదైతే ఉన్నాయో డెయిరీ కానీ, హార్టీకల్చర్ కానీ, ఫిషరీస్ కానీ ఇటువంటివి అన్నీ కూడా వన్ సబ్‌స్టూట్ ఎప్పుడైనా ప్యాడీ దెబ్బతిన్నప్పుడు దానికి ఉండేటటువంటి సపోర్టింగ్ సబ్‌సెక్టార్స్ అన్నింటికీ కూడా టాప్ ప్రయారిటీ ఇచ్చాం.

...

రైతు వ్యవసాయం చేసేటట్టు ఉండాలి. రైతు చేసే వ్యవసాయం లాభసాటిగా ఉండాలని తెలుగుదేశం ప్రభుత్వం యొక్క ఆలోచన అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రైమరీ మిషన్‌కి టాప్ ప్రైయారిటీని ఇస్తున్నామని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. గతంలో ఎప్పుడు కూడా అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌కి ఇంత హైలెవల్‌లో అలోకేషన్స్ జరగలేదు. ఇది మొదటిసారి చేశాము.

రెండవ aspect సోషల్ మిషన్. సోషల్ మిషన్‌లో చూస్తే ఎవరైతే vulnerable sections పేదవాళ్లు ఉన్నారో వాళ్లందరిని తీసుకొవలసిన అవసరం ఉంది. భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే మనం చూస్తే హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో దాదాపు 15వ స్థానంలో ఉన్నాము. ఒకప్పుడు 9వ స్థానంలో ఉండేవాళ్లం. ఇప్పుడు 10వ స్థానానికి bifurcation జరిగింది. ఇప్పుడు 15వ స్థానంకి వచ్చాము. ఈ bifurcation జరిగిన తరువాత మనకు కావలసిన విధానంలో అలోకేషన్స్ చేయలేకపోతే ఏది ప్రైయారిటీ అనేది తెలియాలి. సోషల్ మిషన్‌లో మనం సరైన నిర్ణయం తీసుకొకపోతే, ఎక్కువ అలోకేషన్స్ చేయలేకపోతే, రేపు ఈ పేదరికం కంటిన్యూస్‌గా పెరగడానికి అవకాశం ఉంటుంది. దిని వల్ల inequalities పెరుగుతాయి. Inclusion అనే మాటకి అర్థం ఉండదనే ఉద్దేశంతో ఈ మూడు criteria గా తీసుకోవడం జరిగింది. అందుచేత, పేదరిక నిర్మూలన జరగాలంటే సోషల్ సెక్టారుకి కావలసినటువంటి నిధులు ఖర్చు పెట్టాలి. సోషల్ సెక్టార్‌లో ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటి, ఇబిసి వీళ్లందరూ ఉన్నారు. ఏ ప్రభుత్వం చేయలేని పని కాపులకి రూ.100కోట్లు ఈ బడ్జెట్‌లో పెట్టడం జరిగిందని మీ ద్వారా ఆ యొక్క వర్గాలకు తెలియచేస్తున్నాను.

(ట్రెజరీ బెంచస్ వైపు వాళ్లు బల్లలు చరచడం ద్వారా, తమ హర్షాతిరేకాలు వ్యక్త పరిచారు)

గతంలో ఎప్పుడు Brahminsకి separate గా allocations పెట్టలేదు. (అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు) రూ.35కోట్లు ఏవరైతే పేదరికంతో ఉన్నారో వాళ్లందరికి సహాయం చేయాలనే ఉద్దేశంతో పెట్టడం జరిగింది. అదేకాకుండా పూజారులకు కూడా separate fund allocate చేసి ఏదైతే దేవస్థానం నుంచి ఫండ్ వస్తుందో ఆ ఫండ్ ద్వారా వాళ్లను దీపం

వెలిగించడానికి తగిన శాలరీ ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారని సంతోషంగా వాళ్లందరికి ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను. అప్పుడప్పుడు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతుంటారు. మీరు వాగ్ధానాలు ఏమి నేరవేర్చారని? రైతులకి రుణ మాఫీ ఏదైతే చేశామో అది మేము ఇచ్చినటువంటి వాగ్ధానం. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల రుణాలు మాఫీ చేయవద్దని లెటర్ రాసిన సందర్భాలు ఉన్నాయి. కానీ, జగన్మోహన రెడ్డిగారు రుణాలు మాఫీ చేయకూడదని దాని వలన లాభం ఉండదని ప్రచారం చేసి ఈ రోజున మళ్లీ రుణాలు మాఫీ ఎందుకు చేయడం లేదని ద్వంద్వవైఖరి రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఒకటే చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో మనం ఏదైతే manifestoని తయారు చేశామో ఆయన పాదయాత్ర చేసినప్పుడు వచ్చినటువంటి ప్రజల యొక్క కష్టాలు ఉన్నాయో, ఆ కష్టాలన్నీ తీర్చవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉందని దానికి అనుగుణంగానే allocations చేయాలంటే మేము manifesto లో ఇచ్చిన practical గా ఉన్నటువంటి ప్రతి వాగ్ధానానికి allocations జరిగిందనేది కూడా మరొకసారి ప్రజలందరకు తెలియచేస్తున్నాను. భవిష్యతులో ఇప్పుడు ఇచ్చిన allocationsకి ఈ ఒక సంవత్సరంలో కొన్ని కొన్ని అమలు జరగకపోవచ్చు. కొంత amount కేటాయించకపోవచ్చు. రాబోయే సంవత్సరాలలో అన్ని హామీలు నేరవేర్చేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా వుందనితెలియజేస్తూ అందుకు ఉదాహరణగా చెబుతున్నాను. రైతులకు ఏదైతే రుణమాఫీ ఉందో ఇప్పటికి రూ.5,000కోట్లు ఇచ్చామని ఇందాక చెప్పాను. మళ్లీ ఈ సంవత్సరంలో రూ.4వేల కోట్ల పైచిలుకు ఈ బడ్జెట్‌లో పెడుతున్నాము. ఈ సంవత్సరంలో రైతులకు ఇవ్వవలసిన రుణమాఫీ కూడా పూర్తిగా పూర్తి చేస్తామని ఈ సభ ద్వారా మరొకసారి హామీ ఇస్తున్నాను.

(ట్రెజరీ బెంచస్ నుండి సభ్యులు బల్లలు చరచడం ద్వారా, తమ హర్షాతిరేకాలు వ్యక్త పరిచారు)

రెండవది డ్వాక్రా గ్రూపులకు సంబంధించింది. ఈ డ్వాక్రా గ్రూపులకు కూడా మేం చేస్తామని హామీ ఇచ్చాం. దాంట్లో ఏవిధమైన అనుమానం లేదు. ఈ సంవత్సరంలో మళ్లీ తాత్కాలికంగా వాళ్లకోసం రూ. 1000 కోట్ల రుణాలను మాఫీ చేశాము. ఒకవేళ ఇంకా ఎక్కడైనా పూల్ చేసైనా కూడా ఈ సంవత్సరం డ్వాక్రాకు ఇవ్వాల్సిన రుణాలను మాఫీ చేసేందుకు దాంట్లో కొంతవరకు చేయగలమని, చేస్తామని మరొక్కసారి డ్వాక్రా మహిళలందరికీ కూడా ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అందుచేత ఈ Social Sector లో ఉన్న సెక్షన్స్ చాలా ముఖ్యమైనవి. మన జనాభాలో అధికశాతం social sector ఎస్సీలు గాని, ఎస్టీలు గాని, బిసీలు గాని, మైనార్టీలు గాని, అదేవిధంగా ఇబిసీలు కాని, వీళ్లందరికీ న్యాయం చేయకపోతే, వీళ్లందరినీ ఎకనామికల్‌గా పైకి

తీసుకురాకపోతే, భవిష్యత్తులో కూడా పేదరికంతోనే ఈ రాష్ట్రం ఉండే పరిస్థితి ఉంది. అందుచేత పేదరిక నిర్మూలన జరగాలి. తెలుగుదేశం పార్టీ యొక్క సిద్ధాంతం, ఫ్రీ పావర్టీ స్టేట్ అయి ఉండాలి, అదేవిధంగా పేదరికం లేని రాష్ట్రాన్ని స్థాపించాలనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన అని మరొక్కసారి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అందుకే ఈ పేదరిక నిర్మూలనకు టాప్ ప్రయార్టీ ఇవ్వడం జరిగింది. అందుకే బీసీలకు సెపరేట్‌గా సబ్‌ప్లాన్ పెట్టాం. అదేవిధంగా ఎస్సీలకు యాక్ట్ ప్రకారం in toto implement చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఎస్టీస్ కూడా గత పది సంవత్సరాల కాలంలో ఏదైతే ట్రైబల్ బెల్ట్‌లో ఉన్న ఐటిడిఎస్‌లున్నాయో, పూర్తిగా corrupt కావడమే కాకుండా, completeగా inactive అయిపోయి, defunct organizationsలాగ అయిపోయాయి. అందుకే ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. ఎస్టీ ఏరియాస్‌లో ఉన్న ఐటిడిఎస్‌లు, organizations అన్నీ కూడా reorient చేయాలని, ఎస్టీలందరినీ కూడా చైతన్యవంతులు చేయాలని, వాళ్ల పేదరికాన్ని, వాళ్ల అమాయకత్వాన్ని పోగొట్టాలనే ఉద్దేశంతోనే ఈ కేటాయింపులు చేయడం జరిగింది.

అదేవిధంగా మూడవదేమంటే పేదరిక నిర్మూలనే కాదు, inequalities సమాజంలో పెరుగుతూ ఉన్నాయి. Inequalities ఎప్పుడైతే పెరుగుతున్నాయో, పెద్ద, గొప్ప, ధనిక, పేద అనేవి ఇంకా పెరుగుతున్నాయి. రిచ్‌కు మాత్రం గ్రోత్ పెరుగుతున్నాయి, పేదలకు మాత్రం గ్రోత్ పెరగటం లేదు. మనకు పరిశ్రమలు రావాలి, పెట్టుబడులు రావాలి. వీటికోసం వేరే కార్యక్రమాలు చేస్తాం, కానీ, పేదవాడి గ్రోత్ రేటు కూడా పెరగవలసిన అవసరం ఉంది. దీనినే స్పెసిఫిక్‌గా మన ప్రభుత్వం ఏం చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు ఆలోచించారు. పేదవాడికి ఆదాయం పెరగాలి. పేదవాడికి సేవింగ్స్ కూడా పెరగాలి. పేదవాడికి సేవింగ్స్ పెరిగితే, పేదవాడు కూడా ఏ కిల్లీ కొట్టో, లేదా ఏదో ఇన్వెస్ట్‌మెంట్ చేయడానికి ఉంటుంది. అప్పుడు main stream of the growth rate లోకి పేదవాడు కూడా రావటానికి అవకాశం ఉంటుంది. That is what is called inclusive growth. అందుచేత ఈ సమాజంలో ఉన్న ప్రతీ ఒక్కరూ కూడా గ్రోత్‌కి కాంట్రిబ్యూట్ అయ్యే విధంగా వాళ్లని తయారు చేయాలనే ఉద్దేశంతో Cottage Industry, Expertising, Skill Development ఇటువంటివన్నీ పెట్టి పేదవారిని కూడా ఒక మంచి ఉన్నతస్థాయికి తీసుకురావాలనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన అని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇది ఒక్కటే కాకుండా inequalities అనేవి ఈ సొసైటీలో చాలా dangerous trend. కింద ఎవరైతే పేదవారున్నారో వాళ్లలో unrest create అవుతుంది. అందువలన అటువంటి పరిస్థితి రాకుండా చేయాలి.

ఇంకో విషయం ఏమంటే unemployment youth ఉన్నారు. దానికి కూడా promise చేశారు. మా మేనిఫెస్టోలో చాలా స్పెసిఫిక్‌గా ప్రామిస్ ఉంది. మేం ఇంటికొక ఉద్యోగం ఇస్తామని, అదేవిధంగా ఇంటికొక ఉద్యోగం ఇవ్వలేకపోయినట్లయితే తప్పకుండా వాళ్లకి unemployment allowance ఇస్తామని కూడా చెప్పాం. దాంట్లో రెండో ఆలోచన లేదు. ఈ సంవత్సరం నుంచే unemployment allowance గాని, ఉద్యోగాలు గాని, వీలైనంతవరకూ కూడా. అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు మేము ఇవ్వలేకపోవచ్చు. ప్రభుత్వం ఎంతవరకు వీలైతే అంతవరకు ఉద్యోగాలను క్రియేట్ చేయడానికి చూస్తుంది.

మనకుండే నేచురల్ రీసోర్సెస్ ఆధారంగా రాబోయే రోజుల్లో కొన్ని కోట్ల రూపాయలు విలువ చేసే పరిశ్రమలు రావడానికి అవకాశం ఉంది. ఆ పరిశ్రమలన్నీ వస్తే, ప్రతీ ఇంటికీ ఒక ఉద్యోగం, అదేవిధంగా ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం ఏమంటే, ఏ పరిశ్రమను పెట్టినా కూడా స్థానికంగా ఉండే వాళ్లకే ఎంప్లాయిమెంట్ అధికంగా ఇవ్వాలనేదే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యమని మీకీ సందర్భంగా తెలియజేస్తున్నాను.

Skill Development.. Un skilled persons ఉన్నప్పటికీ, మనకు సరైన వ్యక్తులు లేకపోయినప్పటికీ, ఎంత చదువుకున్నప్పటికీ, వాళ్లు తెలుగు మీడియంలో చదివినా, లేదా ఇంకో మీడియంలో చదివినా, ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి అవసరమయ్యే స్కిల్స్ అన్నిటినీ డెవలప్ చేయడానికి Skill Development Corporation పెట్టడం కూడా జరిగింది. Skill Development mission కూడా ఉంది. అందుచేత Skill Development Corporation కు ఇప్పటికే మేము దాదాపు రూ.360 కోట్ల రూపాయలు ప్రభుత్వపరంగా కేటాయించడం జరిగింది. కానీ ప్రభుత్వానికి బయట ఉన్నవారు కొన్ని వేల కోట్ల రూపాయలు దీంట్లో పెట్టుబడి పెట్టటానికి Siemens వంటి ఆర్గనైజేషన్స్ పెట్టుబడులు పెట్టటానికి వాళ్లంతా రెడీగా ఉన్నారు. వాళ్లు పెట్టే పెట్టుబడితోపాటు ప్రభుత్వం తరపున పెట్టే రూ.360కోట్లు కలిపి రాష్ట్రంలో ఉన్నటువంటి un-skilled labour, skilled (highly Educated ) ఆయా పరిశ్రమలకు కావలసిన విధంగా వారిని తయారు చేసేందుకు Skill Development Corporationని పెట్టడం జరిగింది. నూతన రాజధానిలో ఈ ఆర్గనైజేషన్ రాబోతుంది. విద్య అనేది చాలా ముఖ్యమైనది. పేదరికం పోవాలంటే బాగా చదువుకోవాలి. Human Development Index రావాలంటే 100శాతం చదువుకున్న వాళ్లు ఉండాలి. ఈ రోజు మన రాష్ట్రంలో అక్షరాస్యతా శాతం 64 నుండి 65 దాకా ఉంది. పేద కుటుంబాలలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉన్నది. వీరిలో ఈ అక్షరాస్యతా శాతం పెరగాలని, స్కూల్ ఎడ్యుకేషన్‌కి ఎక్కువగా కేటాయింపులు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది.

(ట్రెజరీ బెంచస్ నుండి సభ్యులు బల్లలు చరచడం ద్వారా, తమ హర్షాతిరేకాలు వ్యక్త పరిచారు)

...

ఎందుకంటే ఇప్పుడున్న ఈ స్కూల్ ఎడ్యుకేషన్‌లో మనకున్న ప్రధానమైన స్కూల్స్ కాని, హాస్టల్స్ కాని ఫంక్షనింగ్ అనేది ప్రశ్నార్థకంగా మారింది. అందువల్ల క్లస్టర్స్ స్కూల్స్, వాటితో పాటు వీలైనంతవరకు రెసిడెన్సియల్ స్కూల్స్ తీసుకురావాలని, అందుకు కావలసిన అమౌంట్స్ కావాలి కాబట్టి ఆ మేరకు మనం హయ్యర్ ఎడ్యుకేషన్ కంటే ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కంటే స్కూల్ ఎడ్యుకేషన్‌కు మన బడ్జెట్‌లో హయ్యర్ అలొకేషన్స్ చేయడం జరిగింది. దాని ప్రధానమైన ఉద్దేశమేమంటే పేద ప్రజలెవరైతే వున్నారో వాళ్లకు క్వాలిటీ ఎడ్యుకేషన్ కల్పించడం, ఎవరికైతే క్వాలిటీ ఎడ్యుకేషన్ అందడం కష్టసాధ్యమో అలాంటి వారికి కూడా క్వాలిటీ ఎడ్యుకేషన్ కల్పించడం, ఎవరికైతే స్కిల్స్ అందుబాటులో లేవో వాళ్లకు ఇలాంటి ఎడ్యుకేషన్ ద్వారా స్కిల్స్ అందించి డెవలప్ చేయడమేనని, ఎవరైతే విద్యకు నోచుకోని పేద వారున్నారో అలాంటి వారందరికీ విద్యనందించి నూరు శాతం లిటరసీని సాధించడమేనని కూడా నేను ఈ సందర్భంగా ఈ సభకు మనవి చేస్తున్నాను.

హెచ్‌డిలో ప్రధానమైన సెక్టార్లలో మొదటిది స్కూల్ ఎడ్యుకేషన్ కాగా రెండవది మెడికల్ అండ్ హెల్త్. మెడికల్ అండ్ హెల్త్‌కు ఎప్పుడు చూసినా గతంలో మూడు లేదా నాలుగు శాతం మేరకు బడ్జెట్ కేటాయింపులుంటాయి. గతంలో వున్న దానికంటే ఒక శాతం పెంచి ఈ సంవత్సరం మేం ఐదు శాతం కేటాయించడం జరిగింది. ఎందుకంటే ఈ రోజున మనకు చాలా చోట్ల సరియైన హెల్త్ కేర్ లేదు. ముఖ్యంగా రూరల్ ఏరియాస్‌లో హెల్త్ కేర్ పరిస్థితి మరింత బ్యాడ్‌గా వుందని ప్రభుత్వం వద్ద సమాచారముంది. అందువల్ల పిహెచ్‌సీలలో కాని గ్రామాలలో కాని వున్న హెల్త్ కేర్ గురించి కాని మనం ప్రత్యేకంగా చూడవలసిన అవసరముంది. సిటీలలో అయితే కార్పోరేట్ హాస్పిటల్స్ వచ్చాయి. కాని గ్రామాలలో సరియైన హెల్త్ కేర్ ప్రొవైడ్ చేయలేకపోతున్నాము. ఎందుకంటే పిహెచ్‌సీలలో పని చేసే డాక్టర్లలో కొంత మంది గ్రామాలకు వెళ్తున్నారు. కొంతమంది వెళ్లలేకపోతున్నారు. అందువలన దీనికి కూడా ప్రత్యేకమైన కేర్ తీసుకున్నాము. ఒకటి స్కూల్ ఎడ్యుకేషన్‌కు ప్రత్యేక కేర్ తీసుకున్నాము. అలాగే రెండవదిగా ప్రైమరీ హెల్త్ కేర్‌కు కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నాము. గతంలో ప్రైమరీ హెల్త్ కేర్‌కు టోటల్ బడ్జెట్‌లో 3.5 శాతం అలొకేషన్ వుంటే మేము దానిని పెంచి ఐదు శాతం కంటే ఎక్కువ అలొకేషన్ చేయడం జరిగింది. ఆ విధంగా ప్రైమరీ హెల్త్ కేర్‌కు కూడా మా ప్రభుత్వం టాప్ ప్రయారిటీ ఇవ్వడం జరిగింది. పేద కుటుంబాలేవైతే వున్నాయో వారికుపయోగపడే విధంగా మేం ప్రైమరీ ఎడ్యుకేషన్ సెక్టార్ అట్లాగే ప్రైమరీ హెల్త్ సెక్టార్ల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరిగింది.

అలాగే మనకు భవిష్యత్తులో రెవిన్యూ పెరగాలి. అలా పెరగాలంటే ప్రైమరీ సెక్టార్ వల్లో సోషల్ సెక్టార్ వల్లో పెద్దగా పెరిగే అవకాశముండదు. ఎందుకంటే వారికున్న సమస్యలను అడ్రెస్ చేయడానికే ఈ బడ్జెట్‌లో మేం అలొకేషన్స్ చేశాము. కాని రెవిన్యూ పెరగాలంటే మనకు ఇండస్ట్రీస్ పెరగాలి మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగాలి. ఇండస్ట్రీస్ పెరిగితే కాని మనకు కావలసిన

ట్యాక్స్ రావడం కాని, మనకు కావలసిన రెవిన్యూస్ పెరగడం కాని జరగకపోతే భవిష్యత్తులో మనకు ఎక్స్పెండిచర్‌కు కూడా కష్టమవుతుంది. ఎందుకంటే మనకు పాపులేషన్ ఒకవైపు పెరుగుతోంది. సమస్యలు ఒక వైపు పెరుగుతున్నాయి. మరో వైపు చూస్తే మనకు రిసీట్స్ తగ్గిపోతున్నాయి. అందువల్ల మనకు రెవిన్యూస్ పెరగాలంటే, అదేవిధంగా జాబ్స్ రావాలంటే మనకు ఎక్కువ ఇండస్ట్రీస్ రావాలి. ఆ ఇండస్ట్రీస్ కూడా మ్యాన్యుఫాక్చరింగ్ రావాలి. లేదా ఐటీ రావాలి. అలాంటివి వస్తేనే జాబ్ ఆపర్చునిటీస్ ఎక్కువగా వచ్చే అవకాశముంటుంది. అందువల్ల మన రాష్ట్రంలో జాబ్స్ తెచ్చుకునేటటువంటి అట్మాస్ఫియర్ ఒకటి క్రియేట్ చేస్తున్నాము. జాబ్స్ తెచ్చుకోవడానికి ఎలాంటి స్కిల్ అవసరమో అలాంటి స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలు కల్పించాలి. రెండూ మ్యాచ్ అయితేనే స్థానిక నిరుద్యోగులకు కాని, మన రాష్ట్రంలో చదువుకున్న చదువుకుంటున్న ఇతర రాష్ట్రాల యువకులకు కాని, జాబ్స్ లభిస్తాయి. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ ప్రభుత్వం వచ్చినప్పట్నుంచి కూడా విజన్ 2929 తీసుకురావాలని ఒక డాక్యుమెంట్ తయారు చేశాం. 2020లో మన స్టేట్ ఏ విధంగా వుండాలి, 2029లో ఏ విధంగా వుండాలి, 2050లో ఏ విధంగా వుండాలని తయారు చేస్తే ప్రతిపక్షనాయకులు ఏదో వెకిలిగా మాట్లాడుతున్నారు. ఎందుకంటే వాళ్లకు విజన్ లేదు. వాళ్లకుండే విజన్ ఒక్కటే. ఏమంటే రాష్ట్రంలో అవకాశమొస్తే ఏ విధంగా దోచుకుందామనే విజన్ ఒక్కటే తప్ప ప్రజలకు ఉపయోగపడేటటువంటి విజన్ వాళ్లకు లేదు. అందుచేత గౌరవ ముఖ్యమంత్రి గారికి వుండే విజన్ అంతా ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా డెవలప్ చేయాలి, ఈ రాష్ట్రంలోని సమస్యలను ఏ విధంగా పరిష్కారం చేయాలి, ఈ రాష్ట్రంలో వున్న పేదరికాన్ని ఏ విధంగా నిర్మూలించాలి, ఈ రాష్ట్రంలో వున్న ఇనీక్వాలిటీస్ ఏ విధంగా పోవాలి, ప్రజలందరూ ఆర్థికాభివృద్ధిలో ఏ విధంగా భాగస్వాములు కావాలి, ఏ విధంగా ఇన్‌క్లూజివ్ గ్రోత్ సంపాదించాలనే తాపత్రయం, విజన్‌తో వుంటే వాళ్లు ఈ ప్రభుత్వానికి విజనే లేదనే విధానంలో మాట్లాడటం పద్ధతి కానే కాదు. అందుచేతనే గౌరవ ముఖ్యమంత్రి గారు విజన్ డాక్యుమెంట్ తయారు చేయడం జరిగింది. దాని ప్రకారం భవిషత్తులో 2022కి ఏంచెయ్యాలనేది నిర్ణయించడం జరిగింది. ఆ విధమైన పద్ధతుల్లోనే బడ్జెట్ అలొకేషన్స్ కూడా చేయడం జరిగింది. అందుకనే ఇండస్ట్రీ సెక్టార్ ఏదైతే వుందో అది డెవలప్ కావాలి. అందుకే ఐటీ ఇండస్ట్రీస్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీస్ డెవలప్ కావాలి. వాటితో పాటు వేరే రకమైన ఇండ్రస్టీస్ కూడా వస్తాయి. దాని వల్ల అనెంప్లాయిడ్ యూత్ ఎవరైతే వున్నారో వాళ్లందరికీ ఎంప్లాయ్‌మెంట్ వస్తుంది. అందుచేత వీటి కోసం టోటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగుండాలి.

అందుకోసం మనం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తున్నాం. ఈరోజున మనకు ఎయిర్‌పోర్ట్స్ వున్నాయి. పోర్ట్స్ వున్నాయి. నేషనల్ హైవేసున్నాయి. స్టేట్ హైవేసున్నాయి. అవన్నీ కూడా మనం చేస్తున్నాం. అందుచేత వాటన్నింటికీ కావలసిన నిధులను మనం కేటాయించుకోగలిగాం. అన్నీ మనం గవర్నమెంటు తరఫున చేయలేం కాని ఎక్కడైతే క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వుందో అక్కడ ఓవరాల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అట్రాక్ట్ చేయడానికి, ఇన్వెస్ట్‌మెంట్ ఎక్కువ రావడానికి మరియు

ప్రాపర్‌గా రావడానికి ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ కూడా ఇవ్వడానికి ఈ బడ్జెట్‌లో ప్రయత్నాలు చేశాం. అందుచేత మనకు ఎంత ఎంప్లాయ్‌మెంట్ కావాలో దానికి తగినట్లుగానే మన ఆర్థిక వ్యవస్థ బాగుపడడానికి, ఎకనమిక్ గ్రోత్ పెరగడానికి ఇండస్ట్రీ సెక్టారు, ఇండస్ట్రీ సెక్టారుకి సంబంధించి ఇండస్ట్రీ మిషన్‌ను ఒకదానిని డెవలప్ చేశాం. అదేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌ను ఒకదానిని డెవలప్ చేశాం. అందుచేత ఈ రెండింటి వలన రాబోయే రోజుల్లో లక్షల కోట్ల మీద పరిశ్రమలు రావడానికి అవకాశం ఉంటుంది. ఆ పరిశ్రమలు వచ్చినప్పుడు అందరికీ కూడా ఉద్యోగాలు ఇవ్వటానికి అవకాశం ఉంటుంది. ఇంకా మిగిలిపోతే నిరుద్యోగ భృతి ఇవ్వటానికి కూడా ఈ బడ్జెట్‌లో రూ.1,000 కోట్లను పెట్టడం కూడా జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా పరిశ్రమలకు సంబంధించిన పాత బకాయిలన్నీ కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశించినట్లు రూ.1400కోట్ల రూపాయలను దాదాపు గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వాలు బకాయిలు చేసినవన్నీ కూడా పరిశ్రమలకు incentives ఇచ్చేసినట్లయితే ఆ కంపెనీల వాళ్లందరూ కూడా పాజిటివ్‌గా ముందుకు వస్తారనే ఉద్దేశంతో రూ.1400కోట్లను ఇన్సెంటివ్స్‌ను ఆల్‌రెడీ చెల్లించడం జరిగిందని గౌరవ సభ్యులందరికీ మీద్వారా మనవిజేస్తున్నాను.

ఈవిధంగా మేం ఉన్నదాంట్లోనే చక్కపెట్టాలి కాబట్టి, ఒకవైపు దుబారా ఖర్చులను తగ్గించుకున్నాం. ప్రతిపక్ష సభ్యులు ఎక్కడ తగ్గించారని మమ్మల్ని అడిగారు. Administrative Expenditure లో తగ్గించాం. అదేవిధంగా టాక్స్ కలెక్షన్ రేట్లు తగ్గించాం. ఎక్కడ వీలైతే అక్కడ తగ్గించుకున్నాం. సెక్రటరీస్ అందరితో గౌరవముఖ్యమంత్రిగారు మొదటిసారిగా మీటింగ్ పెట్టినప్పుడు అన్ని వివరాలనూ చెప్పారు. తర్వాత నేను శాఖాపరంగా రెవ్యూ చేసినప్పుడు కూడా వాళ్లకు ఒకటే చెప్పాను. ఎట్టి పరిస్థితిలోనూ మీరు Non Plan Expenditure ను తగ్గించుకోవలసిందేనని చెప్పాను. మీరు తగ్గించకపోయినా నేను కట్ చేస్తానని చెప్పాను. దాదాపు 7శాతం వరకు తగ్గించడం జరిగింది.

అదేవిధంగా Capital Expenditure ను పెంచాం. గతంలో Capital Expenditure రూ.7000 కోట్లు. ప్రస్తుతం దాదాపు రూ.10,000 కోట్లకు పెరిగింది. దాదాపుగా highest percentage పెంచడం జరిగింది. రూ.7,000 కోట్లు నుంచి దాదాపు రూ.10,000 కోట్లకు పెంచామంటే భవిష్యత్‌లో రెవెన్యూస్ గాని పెరిగినట్లయితే, ఇంకా Capital Expenditureకి ఎక్కువ ఖర్చు పెడతాం. అదేవిధంగా plan expenditureకి ఇంకా ఎక్కువ ఖర్చు పెడతాం..

అదేవిధంగా ఇరిగేషన్ గురించి చెప్పారు. ఇరిగేషన్‌కు ఏమీ కేటాయించలేదని చెబుతున్నారు. ఇరిగేషన్‌లో నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచరు తగ్గించడం జరిగింది. ప్లాన్

ఎక్స్‌పెండిచరును విపరీతంగా పెంచడం జరిగింది. దాదాపు ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో దాదాపు రూ.5000 కోట్లను కేటాయించడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన ప్రకారం ఈ సంవత్సరం పూర్తి చేసే ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో, ఎక్కువ ఎకరాలను సాగులోకి తీసుకురాగలమో వాటన్నిటినీ పూర్తి చేయమని ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు వాటికి ఎంత అవుతుందో, ప్లాన్ ప్రకారం ఎంత ఎక్స్‌పెండిచరు అవుతుందో చెప్పమంటే, వాళ్లు చెప్పిన ప్రకారం వాళ్లకి ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఇవ్వడం జరిగింది. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచరు మాత్రం ఇరిగేషన్‌లో తగ్గించడం జరిగింది. ఈవిధంగా చేసుకొచ్చాం. ఎందుకంటే మనకు ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచరు ఉండాలి. అంతేగాకుండా మనం ఖర్చు పెడుతున్న ప్రతీ పైసా కూడా cost effective గా ఉండాలనే ఉద్దేశంతోనే ఇవన్నీ కూడా చేయడం జరిగింది.

అయితే మరోవైపు మాకు కష్టాలున్నాయి. అపోజిషన్ లీడర్‌గారు ఇందాకంతా ఏం మాట్లాడారంటే, ఈ రాష్ట్రం బ్రహ్మాండంగా ఉంది, ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా బాగుంది, ఆదాయం చాలా బాగుంది, మీరు తగ్గించి చెబుతున్నారు. లేదా మీరు పెంచి చెబుతున్నారనే రీతిలో మాట్లాడుతున్నారు. ఈ వారం రోజులూ ప్రతిపక్ష నాయకుని శ్రమ చూస్తుంటే, ఈ రాష్ట్రంలో ఏ ప్రాజెక్టూ రాకూడదు, ఈ రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు రాకూడదనే భావనతో వున్నట్లుంది.

...

అదే విధంగా అభివృద్ధి చేయకూడదనే రీతిలో మాట్లాడుతున్నారు. 14వ ఆర్థిక సంఘం గురించి ఇందాక ఆయన చెప్పారు. మేం రూ.15వేల కోట్లు నాన్‌ప్లాన్ రెవెన్యూ గ్యాప్‌ను చూపించామని చెప్పారు. ఆ విధంగా మేం చూపించలేదు. గవర్నర్‌గారి పరిపాలనలో ఆ సంఖ్యను 14వ ఆర్థికసంఘం చూపించింది. అప్పటికి మేం అధికారంలోకి రాలేదు. అపుడు రాష్ట్రంలో గవర్నర్‌గారి పాలన ఉంది. కాబట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఫిగర్‌ను మేం చూపించామని వారు మమ్మల్ని విమర్శిస్తున్నారు. ప్రతిపక్ష నాయకులకు అవకాశం ఉంటే బడ్జెట్‌లో అన్నీ కోతలే పెట్టేవారని వారి మాటల ద్వారా తెలుస్తున్నది. ఈయనకు ప్రజలు అవకాశమివ్వలేదు, భవిష్యత్తులో కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ ఈయనకు అవకాశం ఇవ్వరు. ఈయన రాష్ట్రాభివృద్ధిని కోరుకొనే ప్రతిపక్షనాయకులు కాదు. నాన్‌ప్లాన్ రెవిన్యూ గ్యాప్‌గా రూ.16వేల కోట్లు చూపించినది గవర్నర్‌గారి పరిపాలనా కాలంలో. దానినే మేం అధికారంలోకి వచ్చిన తరవాత రిపీట్ చేశాం.

రాష్ట్ర విభజన సరిగా జరగనందున కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని మేం ఆశపడుతున్నాం. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన సమస్యలను పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు. విభజన ద్వారా మన రాష్ట్రానికి ఎక్కువ జనాభా, తక్కువ ట్యాక్సేషన్ వచ్చింది. అయినా ట్యాక్సేషన్

పెంచుకొనే అవకాశం మనకు లేదు. ఇంకా మనకు అనేక సమస్యలున్నాయి. రాష్ట్ర విభజనలో మనకు రాజధాని రాలేదు. కొత్త రాజధానిని నిర్మించుకోవాలంటే ఎంతో ఖర్చు ఉంటుంది. విభజన చట్టంలో పొందుపరచినట్లుగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఇంకా రాలేదు. చట్టంలో పొందుపరచినట్లుగా ఇపుడు అమలు కావడం లేదు కాబట్టి వాటిని అమలుచేయాలని, అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజ్, ప్రత్యేక రాష్ట్ర హోదా, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించడంతోబాటు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం, రాష్ట్ర రాజధాని నిర్మాణం లాంటి 15 పెద్ద పెద్ద అంశాలున్నాయి. వాటిని కేంద్రం నుంచి సాధించుకోవడానికి ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రితో, ఆర్థికశాఖమంత్రితో, హోంమంత్రితో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నారు. ఆలస్యమవుతున్నా పట్టువదలకుండా మేం నిరంతరం పర్యా చేస్తున్నాం. మార్చి 31వరకు సమయం ఉంది కాబట్టి ఎప్పటికైనా వస్తుందని ఆశపడుతున్నాం. కానీ మన రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏదీ రాకూడదని ప్రతిపక్ష నాయకుడు ఆరాటపడుతున్నారు. బహుశా ఆయన కేంద్రంలోని కొంతమందితో ముఖాముఖి మాట్లాడినపుడు రాష్ట్ర ప్రభుత్వానికి ఏమీ సహాయం అందించవద్దని, నిధులేమీ ఇవ్వవద్దని, అంతా బాగుందని ఆయన చెప్పినట్లుగా నాకు అనుమానం వస్తున్నది.

రాష్ట్ర విభజనవల్ల మన రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగింది, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఆ ఖాళీని పూడ్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉన్నదని తెలియజేస్తూ కేంద్రాన్ని కంటిన్యుయస్, కన్సిస్టెంట్, కాన్స్టంట్ అప్రోచ్తో ముఖ్యమంత్రి గారున్నారు, మనకు న్యాయం జరుగుతుందనే ఆశతో ముఖ్యమంత్రిగారున్నారు.

2015-20వరకు 14వ ఆర్థికసంఘం పీరియడ్ ఉంటుంది. అందుచేత 14వ ఆర్థికసంఘం రాష్ట్ర విభజనకు ముందు ఒకసారి, తరవాత ఒకసారి మన రాష్ట్రానికి వచ్చింది. ముఖ్యమంత్రిగారి సమక్షంలో మేం తిరుపతిలో సమావేశమై మనకున్న రెవెన్యూ గ్యాప్ను, ఆర్థిక సమస్యలను తెలియజేశాం. వారు చాలా సుముఖంగా, సానుకూలంగా పరిశీలిస్తామని చెప్పారు తప్ప చివరికి రిపోర్టు సమర్పించేసరికి 42శాతం డెవల్యూషన్ పెంచారు గానీ మనకు రాష్ట్ర విభజనవల్ల జరిగిన నష్టాన్ని భర్తీ చేయలేదు. కేంద్రం నుంచి వచ్చే పన్నుల్లో వాటాను, గ్రాంట్లను కలపడంవల్ల 13వ ఆర్థికసంఘానికి 14వ ఆర్థికసంఘానికి తేడా ఏమీ లేదు. ఒక విధంగా చూస్తే 13వ ఆర్థికసంఘం ద్వారా 14వ ఆర్థికసంఘం కన్నా ఒకటి, రెండు శాతం ఎక్కువ వచ్చింది. రాష్ట్ర విభజనవల్ల మనం తీవ్రంగా నష్టపోయాం. 14వ ఆర్థికసంఘం ద్వారా మనం అనుకొన్న రీతిలో మనకు న్యాయం జరగలేదు. స్థూలంగా చూస్తే దేశవ్యాప్తంగా వచ్చిన 42శాతం గురించి ఆలోచిస్తున్నారు గానీ రాష్ట్ర విభజన చట్టంవలన మనకు ఇంతవరకూ ఏమీ ప్రయోజనం కలగలేదు. మన రాష్ట్రానికి ప్రత్యేక అవార్డు ఇవ్వవలసిన అవసరమున్నా 14వ ఆర్థికసంఘం పట్టించుకోలేదు. అందుకోసమే ముఖ్యమంత్రిగారు పదేపదే చెబుతున్నారు. మనకు ఎవరి మీదా కోపం లేదు. రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగింది, రాష్ట్రానికి రెవెన్యూ లోటు ఏర్పడింది కాబట్టి పూడ్చమని, కేంద్రం నుంచి రావలసిన నిధులు ఇవ్వండని, రాష్ట్రాన్ని అభివృద్ధి

చేసుకుంటామని చెప్పడం జరిగింది. మా కిట్టీ ఖాళీగా ఉంది, సహాయం చేయండని మేం అంటుంటే, ప్రతిపక్ష నాయకులేమో మీ కిట్టీలో చాలా ఉందని చెబుతున్నారు. ఆ మాటలు వింటుంటే బడ్జెట్ నేను తయారుచేశానా, లేక ఆయన తయారుచేశారా అనే అనుమానం వస్తున్నది. ఆయనకు ఎవరు ట్యూటరింగ్ చేస్తున్నారో కానీ సరిగ్గా చేయడంలేదు. ఆయనేమి మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితిలో ఉన్నారు. ఆయన మమ్మల్ని కడిగేస్తామని అంటున్నారు. ఆయన సభలో ఉంటారనుకున్నాను గానీ ఆయన లేరు. ఉంటే మేమే ఆయన్ను యాసిడ్‌తో కడిగేస్తాం.

14వ ఆర్థికసంఘం వలన మనకు నష్టం జరిగింది కానీ లాభం జరగలేదు. కేంద్ర బడ్జెట్‌లో అయినా రాష్ట్రానికి ఆర్థిక సహాయం చేస్తారని అనుకొన్నాం గానీ పరిశీలించి చూస్తే ఆంధ్రప్రదేశ్ మీద పెద్దగా ప్రభావం ఏమీ లేదు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రోత్సాహకాలు అందిస్తారని చాలా ఆశించాం. కానీ కేంద్ర బడ్జెట్‌లో కేవలం రూ.850కోట్లు మాత్రమే ఇస్తున్నామనే వార్త వచ్చింది తప్ప ఎటువంటి వార్త కేంద్రం నుంచి రాలేదు. 31 మార్చి వరకు చూస్తే ఏమైనా ఇస్తారేమో చూడాలి. రాష్ట్ర విభజనవల్ల కలిగిన నష్టాలను పూడ్చే విషయంలో 14వ ఆర్థికసంఘం మా వాదనను సరిగా తీసుకోలేదనుకుంటున్నాం. మనకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో మేం అనుకొన్న అంశాలను వారు పట్టించుకోలేదు. ఆ విధంగా మూడు విధాలుగా మనకు లాభం జరుగలేదు. అందువలన అందుబాటులో ఉన్న నిధులతో సర్దుబాటు చేసుకుంటూ ప్రయోగాలు కూడా చేయాలి. మా పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచిన ప్రతి అంశాన్ని మేం నెరవేర్చాల్సిన అవసరముంది. రెండో సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం కాబట్టి మేం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రిగారు తాపత్రయపడుతున్నారు. అందుకు అనుగుణంగా కేటాయింపులు చేయాలి. రాష్ట్రంలో ప్రస్తుతమున్న సమస్యలే కాదు కొన్ని సమస్యలు అప్పటికప్పుడు రైతులకు వస్తుంటాయి.

వరిధాన్యం సేకరణలో 75:25 నిష్పత్తి అంటే వారికి తెలియదు. గత సంవత్సరంవరకు 25:75 ఉండేది. ఈ సంవత్సరం భారత ప్రభుత్వం ఆ విధానాన్ని మార్చివేసింది. దానిని తిరిగి మార్చమని అడిగే హక్కు మనకు లేదు. కానీ ముఖ్యమంత్రిగారు అనేక పర్యాయాలు ఆ విషయంలో ప్రయత్నించారు కానీ కుదరలేదు. 25శాతం వరకు సేకరణ జరగాలి కానీ మన రాష్ట్రంలో అంతకంటే ఎక్కువ చేశామని ఇందాక వ్యవసాయశాఖ మంత్రిగారు మాట్లాడుతూ ఇప్పటికే 22 లక్షల మెట్రిక్ టన్నులు చేశామని చెప్పారు. ఆర్థికసర్వే కనీసం వారం రోజుల ముందే తయారవుతుంది, ముద్రణకు వెళుతుంది కాబట్టి పాత ఫిగర్స్ 17, 18 లక్షల మెట్రిక్‌టన్నుల కంటే ఇప్పటి ఫిగర్స్ ప్రకారం 22 లక్షల మెట్రిక్‌టన్నులు సేకరించామని వ్యవసాయ శాఖ మంత్రిగారు చెబుతున్నారు. పర్సంటేజ్ చూస్తే ఇంచుమించు 27శాతం వస్తుంది. నూతన విధానం కింద కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తులో నూరు శాతం తీసివేస్తున్నారు.

అప్పుడు కేవలం రాష్ట్ర ప్రభుత్వమే సేకరించాల్సి వస్తుంది. 25శాతం అవకాశం కూడా లేకుండా చేస్తున్నారనే విషయం తెలుసుకోవాల్సిన అవసరముంది.

అదే విధంగా మనకు అప్పటికప్పుడు తలెత్తే సమస్యలను కూడా పరిష్కరించాల్సి ఉంటుంది. మేం అధికారంలోకి వచ్చిన తరవాత రూ.1400కోట్లు ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ విడుదల చేయాల్సి వచ్చింది. అది మా కమిట్‌మెంట్ కాదు. ప్రధాన ప్రతిపక్ష నాయకుల తండ్రి హామీ ఇచ్చి విడుదల చేయకపోతే ఆ భారం మా నెత్తిమీద పడగా ముఖ్యమంత్రిగారికి చెప్పగానే వెంటనే విడుదల చేయడం జరిగింది. ఇవాళో, రేపో ఓవర్‌డ్రాఫ్ట్‌కు వెళ్లేలా పరిస్థితి ఉంది. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందువలన వేస్ అండ్ మీన్స్‌కు వెళుతున్నాం. ఈ సభ ద్వారా మరొకసారి కేంద్ర ప్రభుత్వాన్ని మన రాష్ట్రానికి ఉన్న ఆర్థిక కష్టాలను తీర్చమని, న్యాయపరంగా మనకు సహాయం చేయవలసిందిగా కోరుతున్నాం. మనకున్న ఇబ్బందులో బడ్జెట్ ప్రాక్టికల్‌గా పెట్టాలి. మనం కూడా కొంతమంది చెబుతున్నట్లుగా రాష్ట్రంలో ఉన్న భూములు అమ్మితే రూ.20వేల కోట్లు వస్తాయని పెట్టుకోవచ్చు, అందులో తప్పేమీ లేదు. కానీ వాస్తవంగా ఉండదు. నాన్‌ట్యాక్స్ రెవెన్యూ తగ్గించి పెట్టడం జరిగింది. ఫారెస్ట్‌లో గానీ, మినరల్ అండ్ మైన్స్‌లో సంపాదించడానికి అవకాశముంది కాబట్టి వాటిని ఉపయోగించుకొంటే ప్రభుత్వానికి చాలా రాబడి వస్తుంది. 2015-16లో అదనపు రాబడి వస్తే ఆ మొత్తాన్ని రైతాంగానికి, పేదవారికి, డ్వాక్రా గ్రూపులకు పంచిపెడతామని మరొకసారి మనవిచేస్తూ, ఈ అవకాశమిచ్చిన సభాధ్యక్షులకు నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now the House stands adjourned to meet again at 9-00 a.m. tomorrow.

(The House then adjourned at 2.09 p.m. to meet again at 9.00 a.m. on Friday, the 20th March, 2015)